తవ్వేస్తున్నారు.. కాల్చేస్తున్నారు.. 3

శాలసిద్ధిలో వెనుకంజ 16

ఈనాడు
మెదక్
బుధవారం 3 జనవరి 2018 16 పేజీలు

భారతి బదిలీ..

సంగారెడ్డి పాలనాధికారికి అదనపు బాధ్యతలు



భారతి హోళికెరి



మాణిక్కరాజ్

ఈనాడు డిజిటల్, మెదక్ -న్యూస్‌టుడే, మెదక్

మెదక్ జిల్లా పాలనాధికారి భారతి హోళికెరి బదిలీ అయ్యారు. ఇకపై ఆమె హైదరాబాద్ నగర పాలక సంస్థ (జీహెచ్‌ఎంసీ) అదనపు కమిషనర్‌గా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఈ మేరకు మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర స్థాయిలో ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా జిల్లా పాలనాధికారికి స్థానచలనంతో హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. 2016, అక్టోబరు 11న కొత్త జిల్లాగా ఏర్పాటైన మెదక్ జిల్లాకు పాలనాధికారిగా భారతి నియమితులయ్యారు. హైదరాబాద్ జిల్లా సంయుక్త పాలనాధికారిగా విధులు నిర్వర్తిస్తున్న ఆమె పదోన్నతిపై మెదక్‌కు వచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకాక ముందు కొంతకాలం మెదక్ కేంద్రంగా సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. కొత్త జిల్లాలో సుమారు 14 నెలలపాటు పనిచేసిన ఆమె ప్రభుత్వ మిగతా 7లో

పత్తాలేని పరీక్షలు



తాగునీటి నాణ్యత ఉత్తిదే..

పంచాయతీల్లో వృథాగా ఎఫ్‌టీ కిట్లు

ఏడాదిగా ఇదే పరిస్థితి

న్యూస్‌టుడే, నర్సాపూర్

పైపులైన్లకు రంధ్రాలు, వాల్వ్‌ల లీకేజీ, ట్యాంకులను సకాలంలో శుభ్రపర్చకపోవడం... తదితర కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు కలుషితం అవుతోంది. తద్వారా ఏదో ఒకచోట ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఈ నేపథ్యంలో నీటి నాణ్యతను పరీక్షించే ఫీల్డ్ టెస్టింగ్ కిట్ (ఎఫ్‌టీకే)లను ప్రభుత్వం పంచాయతీలకు అందించింది. గ్రామాల్లో అన్ని తాగునీటి వనరుల నమూనాలను సేకరించి.. పరీక్షించాల్సి ఉంటున్నది. జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో సుమారు ఎనిమిది వేలకు పైగా నీటి పథకాలు ఉన్నాయి. వాటితో పాటు సింగిల్ ఫేజ్ బోర్ల ద్వారా తాగునీరందుతుంది. క్షేత్రస్థాయిలో పరీక్షలు నిర్వహించడానికి పరికరాలతో కూడిన కిట్లను ఏడాది క్రితం పంచాయతీలకు పంపిణీ చేశారు. జిల్లాలో 320 పంచాయతీలు ఉండగా పరీక్షలు చేయాల్సిన తీరుపై స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, ఏఎన్ఎంలకు తర్ఫీదు ఇచ్చారు. కొన్ని మండలాల్లో స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పిస్తున్నాయి.

తాగునీటికి సంబంధించి తొమ్మిది రకాల పరీక్షలను నిర్వహించాల్సి ఉంటుందని అధికారులు శిక్షణ సందర్భంగా అవగాహన కల్పించారు. ఫ్లోరైడ్, నైట్రేట్, టీడీఎస్, పీహెచ్, నీటి సాంద్రత, సల్ఫేట్, ఐరన్, క్లోరైడ్ వంటి పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నా కిట్లు మూలకు చేరాయి. మెదక్, నర్సాపూర్, పెద్దశంకరంపేట, రామాయంపేట, వెల్దుర్తి, చిన్నశంకరంపేట, తూప్రాన్, టేక్మాలు, పెద్దశంకరంపేట తదితర మండలాల్లో వినియోగాన్ని మరిచారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల నుంచి నీటి నాణ్యత, పర్యవేక్షణ ప్రయోగశాల అధికారులు, సిబ్బంది ఆరు నెలలకోసారి పరిశీలన చేయడానికి పంచాయతీలకు వస్తున్నారు. తూతూమంత్రంగా పరిశీలనలు చేపట్టి చేతులు దులుపేసుకుంటున్నట్లు గ్రామస్థుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఎఫ్‌టీ కిట్

ఎవరికి వారే...

మంచినీటి పరీక్షలు నిర్వహించి వచ్చిన ఫలితాలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉంచాలి. ఫలితాలకు అనుగుణంగా ట్యాంకులకు సరఫరా చేసి పంపిణీ చేయాలి. గ్రామాల్లో ఆరు నెలలకోసారి ఈ ప్రక్రియ మిగతా 7లో

నీళ్లు నిండుకున్నాయ్.. నారుమళ్లు ఎండుతున్నాయ్..!


వెలవెలబోతున్న ఘనపూర్ ఆనకట్ట

'సింగూరు' రాకకు ఎదురుచూపులు



జలకళ తప్పిన ఘనపూర్ ఆనకట్ట

న్యూస్‌టుడే, మెదక్, కొల్చారం



కిష్టాపూర్ వద్ద ఎండుతున్న నారుమడి

ఘనపూర్ ఆనకట్టలో నీరు లేక వెలవెలబోతోంది. ప్రవాహం లేక మహబూబ్, ఫతేనహర్ కాల్వలు నిస్తేజంగా మారాయి. తడులు అందక నారుమడులు ఎండిపోతున్నాయి. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. సింగూరు ప్రాజెక్ట్ నుంచి నీటిని ఎప్పుడు విడుదల చేస్తారా అని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుత యాసంగిలో ఘనపూర్ ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా పరిధిలోని సింగూరు ప్రాజెక్ట్ నుంచి నాలుగు టీఎంసీల విడుదల కోసం నీటిపారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు పంపారు. ఈ క్రమంలో గత నెలలో జిల్లా పాలనాధికారి భారతి హోళికెరి అధ్యక్షతన జరిగిన నీటి పారుదల సలహా కమిటీ సమావేశంలో స్థిరీకరించిన 21,625 ఎకరాలకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. డిసెంబరు 25 తరువాత నీటి విడుదల చేయడం జరుగుతుందని పాలనాధికారి వెల్లడించారు. దీంతో రైతులు నారుమళ్లు పోసుకున్నారు. పొలాలను నాట్లకు సిద్ధం చేసుకునే పనులు ముమ్మరంగా చేపట్టారు.

14.5 టీఎంసీలు..

గత నవంబరులో సింగూరు నుంచి దిగువకు నీరు వదలడం ప్రారంభించి పలు విడుతల్లో మొత్తం 15 టీఎంసీలు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌కు విడుదల చేశారు. మొత్తం 29.5 టీఎంసీల్లో 15 టీఎంసీలు శ్రీరాంసాగర్‌కు వదలడం వల్ల సింగూరులో 14.5 టీఎంసీలు మాత్రమే నిల్వ ఉంది. దీంతో ఘనపూర్ కింద రెండో పంట సాగుకు నీరు విడుదలపై ఆయకట్టు రైతుల్లో సందేహాలు తలెత్తాయి. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు యాసంగి సాగుకు కచ్చితంగా నీరు విడుదల అవుతుందని ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి ప్రకటించడంతో ఊరట చెందారు. దీంతో అధికారులు సింగూరు నుంచి నీటి విడుదల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.

ఎండ తీవ్రతతో..

జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో నారుమళ్లు ఎండిపోతున్నాయి. పక్షం రోజులుగా జిల్లాలో 32-34 సెల్సియస్ డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదవుతోంది. దీనికితోడు తడులు అందకపోవడంతో నారు మడులు బీటలు వారుతున్నాయి. వెంటనే మహబూబ్‌నహర్, ఫతేనహర్ కాల్వల మిగతా 7లో

మరో కీలక పదవి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా శ్రీనివాస్

ఈనాడు డిజిటల్, సిద్దిపేట, న్యూస్‌టుడే, చిన్నకోడూరు



సిద్దిపేట జిల్లాకు చెందిన మరో నాయకుడికి నామినేటెడ్ పదవి వరించింది. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన దస్త్రంపై ముఖ్యమంత్రి కేసీఆర్ సంతకం చేశారు. ఇప్పటికే జిల్లాకు చెందిన దేవి ప్రసాద్(ఫుడ్ బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్), గ్యాదరి బాలమల్లు(టీఎస్ఐఐసీ ఛైర్మన్), వివిధ కార్పొరేషన్ ఛైర్మన్‌లుగా గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన నర్సారెడ్డి, భూంరెడ్డి, ఎలక్షన్‌రెడ్డిలకు పదవులు దక్కాయి. ఇక శ్రీనివాస్ స్వగ్రామం చిన్నకోడూరు మండలం గంగాపూర్. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన దిశగా విద్యార్థి నాయకుడిగా వ్యవహరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి నాయకుడిగా తనదైన పాత్ర పోషించారు. 2003 నుంచి తెరాస విద్యార్థి విభాగం ఓయూ అధ్యక్షుడిగా, అనంతరం హైదరాబాద్ - సికింద్రాబాద్ జంటనగరాల ప్రధాన కార్యదర్శిగా తెరాసవి అభ్యున్నతిలో కీలకంగా వ్యవహరించారు. 2007లో విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన ఈయన 2010వ సంవత్సరం నుంచి పార్టీ యువ నాయకుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా చేస్తున్నారు. తాజాగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పదవి చేపట్టబోతున్నారు. జిల్లాకు మరో పదవి రావడం పట్ల తెరాస శ్రేణుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తనపై విశ్వాసం ఉంచి కీలక బాధ్యతల్ని అప్పగించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు మంత్రి హరీశ్‌రావుల సూచనలు, సలహాలతో పదవికి వన్నె తెస్తానని ఎర్రోళ్ల శ్రీనివాస్ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో మోతీమాత జాతర

జహీరాబాద్ అర్బన్, న్యూస్‌టుడే: మోతీమాత సల్లంగ జూడమ్మ అంటూ బంజారా భక్తులు కుల దైవాన్ని వేడుకున్నారు. సంగారెడ్డి జిల్లా మొగడంపల్లి మండలం ఉప్పర్‌పల్లితండాలో మంగళవారం నిర్వహించిన మోతీమాత జాతర మంగళవారం జనసంద్రాన్ని తలపించింది. ఆలయంలో కొలువైన దేవతా మూర్తులను కొలుస్తూ, కోరిన కోర్కెలు తీర్చే అమ్మ వారికి భక్తులు సంప్రదాయ వంటకాలతో నైవేద్యం సమర్పించారు. జాతరలో రెండో రోజు ఉమ్మడి మెదక్, రంగారెడ్డి జిల్లాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారుగా లక్షకు పైగా భక్తులు తరలివచ్చినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆలయ పరిసరాల్లో చుట్టూ కిలో మీటరు మేర గుడారాలు ఏర్పాటు చేసుకుని సంబరాలు చేసుకున్నారు.

పోటెత్తిన భక్తజనం



మోతీమాతకు హారతినిస్తున్న ఎమ్మెల్యే గీతారెడ్డి



జాతరకు తరలిస్తున్న భక్తులు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్

వెల్లివిరిసిన సంప్రదాయం...

జాతరలో బంజారా సంప్రదాయం వెల్లి విరిసింది. అమ్మవారి హారతి కార్యక్రమంలో మహిళలు ఆలపించిన సంప్రదాయ గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించేందుకు భక్తులు కాషాయ జెండాలతో తరలివచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

జాతరలో ప్రముఖులు...

జాతరలో ఎమ్మెల్యే గీతారెడ్డి, ఎమ్మెల్సీలు మహమ్మద్ ఫరీదుద్దీన్, రాములునాయక్, కర్ణాటక రాష్ట్రంలోని చించోళి ఎమ్మెల్యే ఉమేష్‌లాల్ జాదవ్ హాజరయ్యారు. మోతీమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా, పూలమాలతో సన్మానించి అమ్మవారి జ్ఞాపికలను అందజేశారు. ఎమ్మెల్సీ రాములునాయక్, ఫరీదుద్దీన్ మాట్లాడుతూ.. జాతరకు మంత్రి హరీశ్‌రావు చొరవతో దేవాదాయ శాఖ తరఫున రూ.5 లక్షలు మంజూరైనట్లు వివరించారు. ఆలయ పరిసరాల్లో రూ.1.10 కోట్లతో బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

త్వరలోనే ఈ-కార్యాలయంగా పోలీసు కమిషనరేట్

సిద్దిపేట టౌన్: పోలీసు కమిషనరేట్ కార్యాలయాన్ని త్వరలోనే ఈ-కార్యాలయంగా తీర్చిదిద్దుతామని పోలీసు కమిషనర్ శివకుమార్ తెలిపారు. నూతన సంవత్సరం పురస్కరించుకొని సీపీ కార్యాలయంలో ఏవో, సూపరింటెండెంట్, సిబ్బంది కమిషనర్‌ను మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కోసిన అనంతరం ఆయన మాట్లాడారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి కమిషనరేట్ గొప్పతనాన్ని చాటాలన్నారు.



శుభాకాంక్షలు చెబుతున్న టీఎన్జీవో ప్రతినిధులు

● టీఎన్జీవో ప్రతినిధులు పోలీసు కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్, కార్యదర్శి రాజేశం, ప్రతినిధులు విక్రంరెడ్డి, అధిఖ్‌అహ్మద్, సురేందర్, తదితరులు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పలువురు జిల్లా అధికారులు కమిషనర్‌ను కలిశారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు డీసీపీలు ప్రభాకర్, నర్సింహారెడ్డి, ఏవో ఈశ్వర్, సూపరింటెండెంట్ రామారావు, వెంకటేశం, మోహనప్ప తదితరులు ఉన్నారు.

అమలులో పోలీసు చట్టం

పోలీసు కమిషనరేట్ పరిధిలో పోలీసు చట్టం 30, 30(ఎ) అమలు కొనసాగుతుందని పోలీసు కమిషనర్ శివకుమార్ వెల్లడించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ వరకు చట్టం అమలులో ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదన్నారు. ముందస్తుగా ఏసీపీ ద్వారా అనుమతి తీసుకొని కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రేమ పేరిట బాలికకు వేధింపులు

సిద్దిపేట టౌన్: ప్రేమ పేరిట బాలికను వేధింపులకు గురిచేసిన బాలుడిపై సిద్దిపేట టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఆంజనేయులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని వివేకానంద కాలనీకి చెందిన బాలిక స్థానికంగా ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. అదే తరగతికి చెందిన ఓ బాలుడు రెండు నెలలుగా ఆమె వెంటపడుతూ ప్రేమ పేరిట వేధింపులకు గురిచేస్తున్నాడు. బాలిక ఇంటికి ఫోన్ చేస్తూ ఇబ్బంది పెట్టాడు. విషయాన్ని బాలిక తండ్రికి తెలిపింది. మంగళవారం ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

రాజధానిలో రోడ్డు ప్రమాదం

మెదక్ యువకుడి దుర్మరణం



మృతి చెందిన సయ్యద్ రియాజ్ (పాతచిత్రం)

మెదక్, న్యూస్‌టుడే: హైదరాబాద్ నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మెదక్ పట్టణానికి చెందిన యువకుడు దుర్మరణం పాలయ్యాడు. స్థానిక పిట్లం బేస్ వీధికి చెందిన సయ్యద్ అహ్మద్ కుమారుడు సయ్యద్ రియాజ్ (21) ఉపాధి నిమిత్తం మూడునెలల క్రితం హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ లకడికాపూల్‌లో ఓ పిజ్జా కేంద్రంలో కొద్దిరోజుల క్రితం డెలివరీ బాయ్‌గా ఉద్యోగంలో చేరాడు. విధి నిర్వహణలో భాగంగా సోమవారం సాయంత్రం వినియోగదారులకు పిజ్జా చేరవేసేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అక్కడికి సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం స్థానిక ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతిచెందాడు. పోస్టుమార్టం అనంతరం మంగళవారం సాయంత్రం రియాజ్ మృతదేహాన్ని మెదక్‌కు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఉపాధి నిమిత్తం హైదరాబాద్ వెళ్లిన రియాజ్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

నిప్పంటించుకున్న వ్యక్తి మృతి

దుబ్బాక, న్యూస్‌టుడే: నిప్పంటించుకుని ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... దుబ్బాకకు చెందిన ఆస నర్సింలు(35) కారు డ్రైవర్‌గా చేస్తున్నారు. డిసెంబరు 31న ఇంట్లో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్ర గాయాలపాలైన నర్సింలును చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం మృతిచెందాడు.

ఉపాధ్యాయుడు లేడని పాఠశాలకు తాళం

చిలప్‌చెడ్: ఉపాధ్యాయుడు పాఠశాలలో లేడన్న నెపంతో పాఠశాలకు తాళం వేసిన ఘటన చిలప్‌చెడ్ మండలం చండూర్ గ్రామ పంచాయతీ గుజ్రి తండాలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. చండూర్ గ్రామ పంచాయతీ గుజ్రి తండాలో శాశ్వత ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యా వలంటీర్ పాఠాలను బోధిస్తున్నాడు. వలంటీర్ పోటీ పరీక్షల నిమిత్తం సెలవు పెట్టడంతో తాత్కాలికంగా చండూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిని ఇక్కడకు పంపించారు. మంగళవారం పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడికి చండూర్ పాఠశాలకు రావాలని కోరడంతో సదరు ఉపాధ్యాయుడు ఎంఈవో అనుమతి మేరకు చండూర్ పాఠశాలకు వెళ్లాడు. ఎంఈవో మరో వలంటీర్‌ను పాఠశాలకు పంపించారు. ఈ క్రమంలో పాఠశాలకు వచ్చిన గ్రామ సర్పంచి లక్ష్మి భర్త రాజు పరిస్థితిని గమనించి ఆగ్రహిస్తూ పాఠశాలలో ఎవరూ ఉండొద్దని అంటు విద్యార్థులను బయటకు పంపించి గదికి తాళం వేశారు. దీంతో విద్యార్థులు ఇళ్లకు వెళ్లిపోయారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎంఈవో చంద్రశేఖర్ తండాకు చేరుకొని రాజుకు నచ్చజెప్పారు. అయినా వినకపోవడంతో చండూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన మరో ఉపాధ్యాయుడిని నియమిస్తూ తాళాన్ని తీయించారు. అనంతరం ఎంఈవో మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విధులకు సరిగ్గా హాజరుకానప్పుడు అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప పాఠశాలకు తాళం వేయడం సరికాదన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని, ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని నివేదిస్తామని వివరించారు.



తాళం వేయడంతో ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు

అద్దె చెల్లించలేదని కార్యాలయం మూత

నర్సాపూర్: నర్సాపూర్‌లోని ఎస్టీవో కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతోంది. సదరు భవన యజమాని ఎక్బాల్‌అలీజాఫర్ ఏడాదిగా అద్దె చెల్లించనందుకు మంగళవారం కార్యాలయానికి తాళం వేశారు. దీంతో విధులకు వచ్చిన ఎస్టీవో నర్సింహచారి, సిబ్బంది బయటే ఉండాల్సి వచ్చింది. అరగంట పాటు బయటే వేచి ఉన్నారు. యజమాని, ఎస్టీవో చర్చలు జరిపారు. కార్యాలయం అద్దె చెల్లింపులో ఎస్ఎఫ్‌టీకి రూ.3 చొప్పున కాకుండా, రూ.6 చెల్లించాలని భవనం యజమాని కోరారు. ఏడాదిగా అద్దె చెల్లించకపోవడంపై నిరసన తెలిపారు. ముందుగా విధించిన గడువు ప్రకారమే తాను తాళం వేశానని స్పష్టంచేశారు. ఈ విషయమై ఎస్టీవో మాట్లాడుతూ డైరెక్టర్ వద్దకు యజమానిని తీసుకువెళ్లి మాట్లాడిస్తానని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో అతను శాంతించి తాళం తీశాడని చెప్పారు.



ఎస్టీవో కార్యాలయానికి తాళం వేస్తున్న యజమాని

మహిళలపై దాడులు శోచనీయం: టీ-మాస్

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నా, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని టీ-మాస్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపతి వెంకటేశ్వర్లు అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని టీ-మాస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయడానికి నిరంతరం పోరాటం చేశారన్నారు. వితంతువులకు వివాహాలు చేసి కొత్త జీవితాన్ని అందించిందన్నారు. దళితవాడల్లో చదువు నేర్పడానికి వెళితే అగ్రకులాల వారు అవమానపర్చినా, లక్ష్యసాధనకు కృషి చేశారన్నారు. ప్రతి మహిళ ఆమెను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నజియా, టీ-మాస్ ఫోరం బాధ్యులు నాగరాజు, బస్వరాజ్, నీలం బాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు

విద్యుత్తు సంస్థలపై కేసుల నమోదుకు వినతి

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎలాంటి అనుమతులు లేకుండా, పరిహారం ఇవ్వకుండా పొలాల్లో టవర్లు నిర్మిస్తున్న విద్యుత్తు సంస్థలపై కేసులు నమోదు చేయాలని సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అందోల్ కృష్ణ, ఐకాస జిల్లా సయన్వయకర్త దూడ యాదేశ్వర్, హై టెన్షన్ టవర్ల బాధితుల సంఘం జిల్లా అధ్యక్షులు అంజయ్య తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగరాజును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైటెన్షన్ విద్యుత్ టవర్ల ఏర్పాటుకు రైతుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా నిర్మిస్తున్నారని, పంటలు, భూములను నాశనం చేస్తూ పరిహారం ఇవ్వకుండా మోసం చేస్తున్నాయన్నారు.

అదుపుతప్పి చెట్టును ఢీకొట్టిన కారు

హత్నూర: మద్యం మత్తులో అతివేగంగా కారును నడపడంతో అదుపు తప్పి చెట్టుకు ఢీకొంది. వాహనంలో ఉన్న ఇద్దరికి ప్రాణాప్రాయం తప్పింది. ఈ ఘటన మంగళవారం సాయంత్రం హత్నూర మండలం మంగాపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా.. మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందిన సమంత్ (32) హైదరాబాద్‌లో ఉంటూ బాలానగర్‌లోని వరుణ్ మోటార్స్‌లో సర్వీస్ అడ్వైజర్‌గా పని చేస్తున్నారు. అతడి స్నేహితుడికి చెందిన కారులో తనతో పాటు ఉంటున్న మిత్రులు గణేష్, రాజులతో కలిసి మెదక్ జిల్లా చిలప్‌చెడ్‌లో ఉంటున్న మహబూబ్ అనే అతడు దగ్గరకు మంగళవారం వచ్చారు. వీరిలో సమంత్, రాజులు మద్యం తాగారు. సమంత్ మత్తులో వాహనాన్ని నడుపుతూ హత్నూర మండలం మీదుగా బాలానగర్‌కు బయలుదేరారు. మార్గమధ్యలో దౌల్తాబాద్‌కు వచ్చిన తర్వాత వాహనం నడిపిస్తానని గణేష్ కోరగా సమంత్ నిరాకరించాడు. దీంతో గణేష్ కారు దిగి ఆటోలో వెళ్లాడు. దౌల్తాబాద్ దాటిన తర్వాత మంగాపూర్ గ్రామ శివారులోకి రాగానే కారు అదుపుతప్పి రోడ్డు కిందికి దూసుకెళ్లి చెట్టును ఢీకొట్టాడు. ఈ ఘటనలో కారు ముందుభాగం ధ్వంసమైంది. వాహనంలో ఎయిర్‌బెలూనులు తెరుచుకోవడంతో సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.



ధ్వంసమైన కారు

తవ్వేస్తున్నారు.. కాల్చేస్తున్నారు..



- ఇటుక బట్టీల పేరిట ఇష్టారాజ్యం
- లోతట్టుగా మారుతున్న భూములు
- అక్రమంగా కలప వినియోగం

న్యూస్‌టుడే, నర్సాపూర్

చూడగానే ఎర్రగా ఇట్టుకలు కనిపిస్తాయి.. అరె బాగున్నాయి కదా అని కొనేస్తాం.. మన పనులకు వినియోగించేస్తాం.. ఇదంతా ఓ కోణమనుకోండి.. తయారు చేసే దగ్గరే అసలు విషయం ఉంది. నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీలు ఏర్పాటవుతున్నాయి. వీటిల్లో పెద్ద ఎత్తున అక్రమంగా కలపను వినియోగిస్తుండటం గమనార్హం. వ్యవసాయ భూములను ఇష్టానుసారంగా తవ్వేస్తూ లోతట్టు ప్రాంతాలుగా మారుస్తున్నారు. సమీప చెరువుల్లో, కుంటల్లో నల్లమట్టి తవ్వకాలు జరుపుతున్నారు. ఎలాంటి అనుమతులు పొందకుండానే దర్జాగా కొంతమంది దందా నిర్వహిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్న తీరుపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం.

న్యూస్‌టుడే ప్రత్యేక పరిశీలన

ఇటుకల తయారీ కేంద్రం నెలకొల్పేందుకు స్థానిక పంచాయతీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ నుంచి ధ్రువపత్రం పొందాల్సి ఉంటుంది. ముఖ్యంగా భూగర్భగనుల శాఖ నుంచి అనుమతి అవసరం. పర్యావరణ, అనుమతులకు సంబంధించి రెవెన్యూ అధికారులు అనుమతులు ఇచ్చిన తర్వాతే కార్యకలాపాలు ప్రారంభించాలి. భూగర్భగనుల శాఖ అధికారులు ఇచ్చిన అనుమతుల ప్రకారం వేసిన మార్కింగ్‌లోనే సంబంధిత రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో తవ్వకాలు చేపట్టాలి. అలాంటిదేమీ లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నారు. ఇన్ని శాఖల అనుమతులు తీసుకోవాల్సి ఉండగా కుండానే దర్జాగా బట్టీలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కరెంట్ సైతం దీనికి ఊతమిస్తోంది. అనుమతులు ఇవ్వాల్సిన అధికారులే వీటిని పర్యవేక్షించాల్సి ఉంటుంది. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయలోపంతో అక్రమాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి.



రెడ్డిపల్లి సమీపంలో ఇటుకల తయారీ

వివిధ ప్రాంతాల్లో ఇలా..

☛ **నర్సాపూర్:** మండలంలోని చిప్పల్‌తుర్తి, రెడ్డిపల్లి, పెద్ద చింతకుంట, ఆవంచ, చిన్నచింతకుంట, కాగజ్‌మద్దూర్, రాంచంద్రాపూర్ తదితర గ్రామాల్లో పెద్దఎత్తున బట్టీలు ఏర్పాటయ్యాయి. కొన్ని అసైన్డ్ భూముల్లో నిర్వహిస్తున్నారు. సాగుకు యోగ్యమైన పొలాల్లో వీటిని నెలకొల్పుతుండటంతో ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. పొలాల్లో లోతైన గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయి.

☛ మండల కేంద్రం కొల్చారంతో పాటు రంగంపేట, వెల్దుర్తి మండలంలో బస్వాపూర్, కొప్పులపల్లి, మాసాయిపేట గ్రామాల్లో బట్టీలు వెలిశాయి. వరిపొట్టు ఉపయోగిస్తూ ఇటుకలను కాలుస్తున్నారు. మాసాయిపేట, కొప్పులపల్లిలలో నిర్వహిస్తున్న వాటికే అనుమతులున్నాయి.

☛ **కౌడిపల్లి:** మండలంలోని మహ్మద్‌నగర్ ముత్రాజ్‌పల్లి, తునికి, ధర్మసాగర్ తదితర గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా బట్టీలు వెలిశాయని అధికారులే చెబుతున్నారు. నిరుపయోగంగా ఉన్న భూములను రైతుల నుంచి లీజుకు తీసుకొని వీటిని ఏర్పాటుచేశారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన కార్మికులు వీటిల్లో పని చేస్తున్నారు. ఫైజాబాద్ గ్రామ శివారులో దందా సాగుతోంది.

☛ **శివ్వంపేట:** మండలంలోని కొత్తపేట కేంద్రంగా పెద్దఎత్తున ఇటుక బట్టీలు వెలిశాయి. కొత్తపేట తండాలో ఇంటికో బట్టీ పెట్టడం గమనార్హం. రెవెన్యూ అధికారులు ఇటు వైపు చూసిన దాఖలాలే లేవు. స్థానిక గిరిజనులు, అనుభవజ్ఞులైన ఒడిశా కార్మికులు ఇక్కడ పని చేస్తున్నారు.

☛ **టేక్మాల్:** టేక్మాల్‌తో పాటు ఎల్లంపల్లి, గొల్లగూడెం, సాలోజిపల్లి, ఎల్లుపేట తదితర గ్రామాల్లో బట్టీలు ఉన్నాయి. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి చెట్లను నరికివేసి బట్టీలను కాల్చేందుకు వినియోగిస్తున్నారు. రెవెన్యూ అధికారులు ఇప్పటివరకు అటు వైపు చూసిన దాఖలాలు కనిపించడం లేదు.



టేక్మాల్ మండలంలో ఇటుక బట్టి

☛ **పెద్దశంకరంపేట:** మండలంలోని కమలాపురం గ్రామశివారులో బట్టీని అనుమతి లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నారు. పక్కనే మట్టి తవ్వుకుంటూ వినియోగించుకుంటున్నారు. వ్యవసాయ బోరు నుంచి అక్రమంగా నీటిని వినియోగించడమే కాకుండా కలపను, మట్టిని వినియోగిస్తూ పర్యావరణానికి నష్టం కలిగిస్తున్నారు.

☛ **రామాయంపేట:** రామాయంపేట, నిజాంపేట మండలాల్లో సుమారు 20 వరకు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఇటుక వ్యాపారులు గ్రామాల్లోని కొంత మంది రైతుల పొలాలను అద్దెకు తీసుకుని వాటిల్లో ఏర్పాటు చేస్తున్నారు. వీటి తయారీకి మట్టిని ఆ పొలాల్లోనే తవ్వుతుండగా కొందరు ఇతర ప్రాంతాల నుంచి తీసుకొస్తున్నారు.

☛ **చిన్నశంకరంపేట:** మండల కేంద్రమైన చిన్నశంకరంపేటతో పాటు ఉమ్మడి మండలంలోని జప్తిశివునూర్, శాలిపేట, ఖాజాపూర్, సంకాపూర్, తదితర గ్రామాల్లో బట్టీల జోరు కొనసాగుతోంది. ఇప్పటికే మండలంలో పరిశ్రమల విస్తరణతో గ్రామాలు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. వీటికి తోడు ఇటుక బట్టీలు మరింత విఘాతాన్ని కలిగిస్తున్నాయి. ఇతర ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి నిష్ణాతులైన కూలీలను ఇక్కడికి తీసుకొచ్చి పనుల్లో పెట్టుకుంటున్నారు.

వ్యాపారులు వారి సొంత లాభం కోసం ఇష్టానుసారంగా వ్యవసాయ భూములను తవ్వేస్తుండటం గమనార్హం.

వ్యవసాయ క్షేత్రాల్లోనే..

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలనే వీటి ఏర్పాటుకు వేదికలుగా ఎంచుకుంటున్నారు అక్రమార్కులు. పొలాల్లో అనుమతులు లేకుండా నెలకొల్పి ఇష్టానుసారంగా తవ్వకాలు జరుపుతూ మట్టిని కొల్లగొడుతున్నారు.

విద్యుత్తును సైతం..

బట్టీలకు విద్యుత్తు వినియోగం సైతం అక్రమమే. వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత కరెంటును వాడుతున్నారు. ప్రత్యేకంగా పలు రకాల ఛార్జీలు చెల్లించి అనుమతులు పొందాల్సి ఉన్నా అలాంటి ఏవీ లేకుండానే అక్రమంగా వినియోగించేస్తున్నారు. ప్రభుత్వానికి నయాపైసా చెల్లించ

అనుమతులు ఇస్తున్నాం:

జయరాజ్, మైనింగ్ జిల్లా అధికారి

జిల్లాలో ఇటుక బట్టీలను ఏర్పాటు చేస్తున్న వారు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే ఇస్తున్నాం. రూ. 6,500 చెల్లిస్తే ఏడాదిపాటు బట్టీ నిర్వహించుకునే అవకాశం ఉంటుంది. అక్రమంగా కొనసాగుతున్న వాటిపై దృష్టిసారిస్తాం. జిల్లాలో బట్టీల నిర్వహణ తక్కువగా ఉంది.

పెద్దఎత్తున కలప వినియోగం..


జిల్లాలో అక్రమంగా వెలిసిన ఇటుక బట్టీలలో పెద్దఎత్తున కలపను వినియోగిస్తున్నారు. అడవుల నుంచే కాకుండా పట్టా భూముల నుంచి చెట్లను అక్రమంగా నరికివేస్తూ చేరవేస్తున్నారు. కలప వ్యాపారులతో కలిసి అక్రమ దందా కొనసాగిస్తున్నారు. పెద్దఎత్తున కలపను కాల్చివేస్తున్నా అటవీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదు. గుట్టుచప్పుడు కాకుండా అడవుల నుంచి సైతం కలప తరలివస్తోంది.



కాల్చేందుకు సిద్ధంగా కట్టెలు

గతంలో అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నెలకొల్పిన నీలగిరి ప్లాంటేషన్‌లలో సైతం అక్రమాలు పెరిగిపోయాయి. బట్టీల్లో ఇటుకలను కాల్చడానికి బొగ్గును వాడాల్సి ఉన్నా తక్కువ ధరకు లభిస్తున్న కలప వైపే వ్యాపారులు మొగ్గు చూపుతున్నారు. తద్వారా పర్యావరణాన్ని దెబ్బతినడంతో పాటు పల్లెల్లో పచ్చని చెట్లు కనుమరుగవుతున్నాయి.

ఆర్టీసీ డీవీఎం బాధ్యతల స్వీకరణ



రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది

సంగారెడ్డి టౌన్: ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ రాజశేఖర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాలోని డిపోలను ఆయన పర్యవేక్షించనున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ కేడర్‌కు ఆయనను కేటాయించారు. సంగారెడ్డి డివిజనల్ మేనేజర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. ఇక్కడ డీవీఎంగా పనిచేస్తున్న రామును ఆయన విజ్ఞప్తిమేరకు ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేశారు. బాధ్యతలు చేపట్టిన డీవీఎం రాజశేఖర్ మొదట ప్రాంతీయ మేనేజర్ రఘునాథరావును కలిశారు. ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, కార్మిక సంఘాల నాయకులు రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు.

పర్వతారోహణకు విద్యార్థులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు నవీన్‌కుమార్, నర్సాగౌడ్, ఫానవాజ్ మతిన్‌లు అఖిల భారత స్థాయి సాహసోపేత పర్వతారోహణం శిబిరానికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డా.పీవీ.నరసింహం తెలిపారు. నేటినుంచి 14వ తేదీ వరకు అసోం రాష్ట్రంలో డిబ్రూగర్ పట్టణంలో జరిగే పర్వతారోహణ శిబిరంలో వారు పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ మనోజ్‌కుమార్, అధ్యాపకులు గణపతి తదితరులు అభినందించారు.



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

సత్కార్యాలతోనే సత్ఫలితాలు

నర్సాపూర్ రూరల్: దేవుడిని పూజించడంతో పాటు సత్కార్యాలు చేస్తేనే మనకు మంచి జరుగుతుందని, సత్ఫలితాలు వస్తాయని తొగుట-రాంపూర్ ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి ప్రబోధించారు. మంగళవారం నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో కేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో ఉత్సవాలు జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న స్వామిజీ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి సంబంధించిన కాలమానిని ఆవిష్కరించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సైతం ఆలయాన్ని దర్శించుకున్నారు. మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షురాలు సునీతారెడ్డి, పటాన్‌చెరు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌లు సైతం దైవదర్శనం చేసుకున్నారు. అంతకుముందు ఆలయంలో సత్యనారాయణ వ్రత పూజలు జరిగాయి. పాచిబండ్ల ప్రదర్శన కార్యక్రమం సాగింది. హరిప్రసాద్‌శర్మ, హరిచరణ్‌శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగాయి. ఆలయ నిర్వాహకులు వాల్దాస రాధామల్లేష్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ చంద్రాగౌడ్, తెరాస నాయకులు అశోక్‌గౌడ్, చంద్రశేఖర్, మల్లేష్‌యాదవ్, హబీబ్‌ఖాన్, రాకేష్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు, నర్సాపూర్ సర్పంచి రమణారావు, ఆంజనేయులుగౌడ్, నర్సింలు, శ్రీనివాస్ గుప్త, మల్లేష్, రాజేష్ తదితరులు ఉన్నారు.



కాలమానిని ఆవిష్కరిస్తున్న మాధవానంద సరస్వతి స్వామి

మెదక్

సామాజిక భవన నిర్మాణానికి తీర్మానం

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: మండలంలోని రాజ్‌పేట్ గ్రామంలో నాయీ బ్రాహ్మణులకు సామాజిక భవనాన్ని నిర్మించాలని సంఘం సభ్యులు తీర్మానించారు. జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అడవయ్య, మండల అధ్యక్షులు శంకర్, గ్రామ అధ్యక్షుడు బిక్షపతి అధ్యక్షతన గ్రామ నాయీ బ్రాహ్మణ సంఘం సమావేశం మంగళవారం జరిగింది. సంఘం అభివృద్ధికి విరాళాలు సేకరించాలని నిర్ణయించారు.

పురాతన బావిని పూడ్చివేయరూ..



నివాసాల మధ్య పురాతన వ్యవసాయ బావి

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: మండలంలోని మడూర్ దళితవాడలో నివాస గృహాల మధ్య పురాతన వ్యవసాయ బావితో ప్రమాదం పొంచి ఉందని అక్కడి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది కురిసిన వర్షాలకు బావిలో నిండుగా నీరు చేరి ప్రమాదకరంగా మారిందని వాపోయారు. అది చిన్నపిల్లలకు ప్రాణ సంకటంగా తయారైందని అన్నారు. పెద్దలు సైతం ప్రమాదవశాత్తు బావిలో పడి తీవ్రగాయాల పాలైన ఘటనలున్నాయని తెలిపారు. మేకలు, గొర్రెలు బావిలో పడి చనిపోతుండటంతో రైతులు నష్టపోతున్నారని చెప్పారు. పురాతన బావిని ఉపాధి హామీ పథకం లేదా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా పూడ్చివేసి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సమస్యలపై స్పందించండి

మీ ఊరిలో తాగునీటి కాలుష్యమా...! రోడ్డుపై గుంతలా...! మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదా..! అభివృద్ధి పనులు పూర్తి కాలేదా..! మీ ప్రాంతంలోని సమస్యలను 'ఈనాడు' కు వాట్సాప్ ద్వారా తెలియజేయండి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం. సమస్యలను తెలియజేసే స్పష్టమైన ఫోటోతో పాటు మీ పేరు, ప్రాంతం వివరాలతో ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి.

వాట్సాప్ నంబర్లు

మెదక్ అర్బన్	: 9553026695
హవేలిఘనపూర్	: 9030691506
పాపన్నపేట	: 8008764002
చిన్నశంకరంపేట	: 8008573215
రామాయంపేట	: 9440231031

- న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

పొంచి ఉన్న ప్రమాదం



సమస్య: పాఠశాల ఆవరణలో రక్షిత తాగునీటి పథకం ట్యాంకు శిథిలావస్థకు చేరింది. పిల్లర్లు, ట్యాంకు నుంచి సిమెంటు పెచ్చులు ఊడి ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. మరమ్మతులు చేయించాలని పలుమార్లు కోరినా పట్టించుకునే వారు లేరు. విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. సమస్య పరిష్కరించండి. **- రామలక్ష్మి, బాగీర్తిపల్లి**

సమాధానం: ప్రమాదకరంగా మారిన రక్షిత తాగునీటి పథకం ట్యాంకుకు మరమ్మతులకు సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు పంపిస్తాం.

- మోహన్‌రాజ్, ఇన్‌ఛార్జి ఎంఈవో, చిన్నశంకరంపేట

నిలువ నీడలేక అవస్థలు



సమస్య: మండల కేంద్రం చిన్నశంకరంపేటలో ప్రధాన రహదారుల్లో నిలువ నీడలేదు. పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రాకపోకలతో అవస్థలు పడుతున్నారు. మెదక్-చేగుంట రహదారిలో పడిగాపులు కాయాల్సి వస్తోంది. అసంపూర్తి ప్రయాణ ప్రాంగణాన్ని పూర్తి చేసి సమస్య పరిష్కరించండి.

- భవాని, చిన్నశంకరంపేట

సమాధానం: చిన్నశంకరంపేటలో ప్రయాణ ప్రాంగణం అసంపూర్తిగా ఉన్న విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియపరుస్తా.

- లక్ష్మణాచారి, ఈవో, చిన్నశంకరంపేట

అలంకార ప్రాయంగా శిలాఫలకం




సమస్య: గవలపల్లి కూడలి వద్ద ఆరేళ్ల క్రితం నాలుగు గ్రామాలకు చెందిన గూడులేని పేదలకు ఇళ్ల పట్టాలు అందించారు. ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేయగా నేటికీ శిలాఫలకానికే పరిమితమైంది. ఇప్పటికైనా రెండు పడక గదుల ఇళ్లు నిర్మించి సమస్య పరిష్కరించండి.

- శ్రీలక్ష్మి, కొర్విపల్లి, చిన్నశంకరంపేట

సమాధానం: సమస్యను ఉప సభాపతి పద్మా దేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- కృపావతి, ఎంపీపీ, చిన్నశంకరంపేట

తాగునీటి సౌకర్యం కల్పించరూ..



సమస్య: శాలిపేటలో రెండేళ్ల క్రితం నిర్మించిన రక్షిత తాగునీటి పథకం ట్యాంకులోకి నీటి సరఫరా లేక గ్రామంలో నీటి సమస్య నెలకొంది. ట్యాంకుకు నీటిని సరఫరా చేసేందుకు పైప్‌లైన్లు వేయలేదు. పైపులైన్ వేసి సమస్య పరిష్కరించండి.

- నర్సమ్మ, శాలిపేట, చిన్నశంకరంపేట

సమాధానం: ట్యాంకుకు పైప్‌లైన్ ఏర్పాటు, కొత్తగా బోరు బావి తవ్వేందుకు నిధులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.

- నిఖిల, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, చిన్నశంకరంపేట

నాచుతో ఉన్న తొట్టి



న్యూస్‌టుడే, మెదక్ అర్బన్

సమస్య; గుట్టకిందిపల్లిలో ఉన్న పశువుల తాగునీటి తొట్టి అధ్వానంగా మారింది. నాచు పేరుకుపోవడంతో అందులో నింపిన నీరు కలుషితమవుతోంది. శుభ్రం చేయించాలి **- రాజు, గుట్టకిందిపల్లి, మెదక్**

సమాధానం: సిబ్బందికి సూచించి తొట్టిని శుభ్రం చేయించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

- ఇంతియాజ్ అలీ, సర్పంచి, వెంకటాపూర్, మెదక్

స్పందనకు వందనం



న్యూస్‌టుడే, హవేలి ఘనపూర్

లోపించిన చి(చె)త్తశుద్ధి శీర్షికన డిసెంబర్ 23న ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల పరిధి కూచన్‌పల్లి గ్రామానికి చెందిన వికాస్ గ్రామంలో పేరుకుపోయిన చెత్తపై చిత్ర సహితంగా 'ఈనాడు'కు నివేదించారు. ఈ మేరకు కథనం ప్రచురించగా పంచాయతీ కార్యదర్శి యాదగిరి స్పందించి వీధులు, చెత్తకుండీలను శుభ్రం చేయించారు.

కోళ్ల మాంసం వ్యర్థాలతో అవస్థలు



సూరారం మార్గంలో కుక్కల విహారం

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: కోళ్ల మాంసం వ్యర్థాలను నిర్వాహకులు విచ్చలవిడిగా రోడ్లపక్కన పడవేస్తుండటంతో ఆయా ప్రాంతాల్లో గ్రామసింహాలు చేరి జనంపై దాడులకు దిగుతున్నాయి. దీంతో మండల కేంద్రం చిన్నశంకరంపేట నుంచి గ్రామాలకు వెళ్లే ప్రజలు, రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నశంకరంపేటలో కోళ్ల మాంసం విక్రయిస్తున్న వ్యాపారులు మాంసం వ్యర్థాలను సూరారం, చందాపూర్ మార్గాల్లో పడవేస్తున్నారు. వాటి కోసం కోసం వస్తున్న గ్రామ సింహాలు ఆ మార్గాల్లో ప్రయాణించే పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులను వెంబడిస్తున్నాయి. దీంతో పొలాలకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దారిని వెళ్లే వారిపై కుక్కలు దాడికి దిగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల మాంసం వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా గొయ్యి తవ్వి పాతిపెట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, పాదచారులు, రైతులు కోరుతున్నారు.

విద్యుదాఘాతంతో గుడిసెలు దగ్ధం

ఆవాసాలు కోల్పోయిన ఐదు కుటుంబాలు



సరకులు ఇస్తున్న మ్యాడం బాలకృష్ణ

హవేలి ఘనపూర్, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో ఐదు గుడిసెలు కాలిపోయిన ఘటన మండల పరిధి రాజ్‌పేట్ దళితవాడలో చోటు చేసుకుంది. సోమవారం రాత్రి విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో పిరాని దాసు గుడిసెకు నిప్పు అంటుకుంది. చుట్టుపక్కల వారు నిద్ర లేచి చూస్తుండగానే గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో మంటలు ఎగసిపడి పక్కనే ఉన్న రాములు, ఏసు, స్వామి, సాయిలు గుడిసెలు అంటుకున్నాయి. అంతా చేరి మంటలు ఆర్పే క్రమంలో జోగు వెంకటికి గాయాలయ్యాయి. ఐదు గుడిసెల్లో నిత్యావసర సరుకులు, రేషన్ కార్డులు, కొంత నగదు, ఆభరణాలు కాలిపోయాయి. పిరాని సాయిలు ఇంట్లో ఉంచిన రూ.25 వేల నగదు పూర్తిగా కాలి బూడిదైంది. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలు ఆర్పారు. మంగళవారం ఉదయం ఘటన స్థలాన్ని తహసీల్దార్ సత్యనారాయణ, ఎస్ఐ శ్రీకాంత్ సందర్శించారు. మొత్తం రూ.6.28 లక్షల విలువైన ఆస్తి నష్టం జరిగినట్లు తహసీల్దారు తెలిపారు.

బాధితులకు సాయం

సర్వం కోల్పోయిన బాధితులను మంగళవారం సాయంత్రం ద్వారక ట్రస్టు వ్యవస్థాపకులు మ్యాడం బాలకృష్ణ పరామర్శించారు. వారికి రూ.15 వేల విలువైన నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో తెరాస నాయకులు నాగేశ్వరావు తదితరులు ఉన్నారు.

పాత పింఛన్ అమలుకు డిమాండ్

చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: పాత పింఛన్ అమలు చేయాలని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు చాలాకాలంగా చేస్తున్న ఉద్యమాన్ని పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రణీద్ డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయ ఆవరణలో 2018 సంవత్సరం కాలమానిని మండల సంఘం నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి రాష్ట్ర విధానాలు అమలు చేయడం సరికాదన్నారు. కస్తూర్బా విద్యాలయాల్లో సీఆర్‌టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జిల్లా కౌన్సిలర్లు శివప్రసాద్, మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ జాబితాలో చేర్చాలి..

రామాయంపేట, న్యూస్‌టుడే: వంజరి సామాజిక వర్గాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేశం కోరారు. మంగళవారం ఆయన రామాయంపేటలో మాట్లాడారు. బీసీ ఉప ప్రణాళికలో తమ సామాజిక వర్గానికి న్యాయం జరగాలన్నారు. రెండు పడక గదుల ఇళ్లను కేటాయించాలన్నారు. నేడు రామాయంపేటలో కాలమానిని ఆవిష్కరణకు ఉమ్మడి జిల్లాలోని సంఘం సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

సమస్య పరిష్కారానికి వినతి



పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

రామాయంపేట, న్యూస్‌టుడే: ఉప సభాపతి, మెదక్ శాసన సభ్యురాలు పద్మా దేవేందర్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో రామాయంపేట మండల పరిధి పర్వతాపూర్, దంతేపల్లి, కాట్రియాల, లక్ష్మాపూర్ గ్రామాల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన పనుల గురించి వివరించగా ఉప సభాపతి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఆత్మ కమిటీ ఛైర్మన్ రమేష్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ సాయిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ సుభాష్ నాయక్, రైతు సంఘం నాయకులు శ్రీశైలంరెడ్డి, తదితరులు ఉన్నారు.

మెదక్

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరాకు సంబంధించిన పనుల నిమిత్తం హవేలి ఘనపూర్ మండలవ్యాప్తంగా, మెదక్ మండలం పాతూర్, మక్తభూపతిపూర్, చిన్నశంకరంపేట శాలిపేట ఉప కేంద్రం పరిధిలో బుధవారం విద్యుత్తు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ సత్యనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నెలకు 48 వేల యూనిట్లు.. ఏడాదికి 5,76,000

- యూనిట్‌కు రూ.3 వసూలు చేస్తున్న ట్రాన్స్‌కో
- పగటి వెలుగుల 'వృథా' ఫలితం ఏడాదికి రూ.17.28 లక్షలు
- పట్టని అధికారులు.. పంచాయతీలపై అదనపు భారం

న్యూస్‌టుడే, మెదక్ అర్బన్

ఫోకస్

ప్రభుత్వం వేల కోట్లు రూ. వెచ్చించి విద్యుత్తును సరఫరా చేస్తుండగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారుల మధ్య సమన్వయ లోపంతో నిరంతరం వృథా అవుతోంది. శనివారం అర్ధరాత్రి నుంచి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరాను ప్రారంభించడంతో గ్రామాల్లో విద్యుత్తు వృథా మరింత పెరిగింది. నిరంతర విద్యుత్తు సరఫరాతో వీధి దీపాలు కూడా నిరంతరం వెలుగుతూనే ఉంటున్నాయి. గతంలో పగటి పూట విద్యుత్తు సరఫరా పూర్తిస్థాయిలో ఉండక పోవడంతో వృథా తక్కువగా ఉండేది. ఇటీవల 24 గంటలూ సరఫరాతో వృథా అధికమైంది. మండలంలో 17 పంచాయతీలు ఉండగా దాదాపు అన్ని గ్రామాల్లో పగటి పూట వీధి దీపాలు వెలుగుతూనే ఉన్నాయి. మండల వ్యాప్తంగా 1600 వరకు వీధి దీపాలు ఉండగా ఒక్కో వీధి దీపానికి రోజుకు 2 యూనిట్ల వరకు విద్యుత్తు ఖర్చవుతోంది. అందుకు యూనిట్‌కు రూ. 3 చొప్పున సరఫరా సంస్థ వసూలు చేస్తోంది. పగటిపూటను పరిగణనలోకి తీసుకుంటే రోజుకు 1600 యూనిట్లు, నెలకు 48 వేలు, ఏడాదికి 5,76,000 యూనిట్ల విద్యుత్తు గాలిలో కలిసిపోతోంది. మండలంలో ప్రధానంగా గుట్టకిందిపల్లిలో 60, వెంకటాపూర్‌లో 50, వెంకటాపూర్ తండాలో 20, కోంటూర్‌లో 40, ఖాజిపల్లిలో 90, అవుసులపల్లిలో 170, పాషాపూర్‌లో 15, మగ్దుంపూర్‌లో 110, కుర్మపల్లిలో 35 వరకు వీధి దీపాలు నిరంతరాయంగా వెలుగుతూనే ఉన్నాయి. వీధి దీపాల నిర్వహణ కొరవడటంతో గత సంవత్సరం మండలంలో మచ్చుకు ఖాజిపల్లి పంచాయతీకి రూ. 2. 30 లక్షలు, వెంకటాపూర్‌నకు రూ. 1. 88 లక్షలు, మగ్దుంపూర్‌నకు రూ. 1. 20 లక్షల మేర విద్యుత్తు బిల్లులు వచ్చాయి. ఈ నేపథ్యంలో వీధి దీపాల నిర్వహణకు మండలంలోని పాతూరు, మాచవరం, ర్యాలమడుగు గ్రామాల్లో మూడో తీగను ఏర్పాటు చేశారు. అయినా ఆ గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. ఇందుకు కారణం సిబ్బంది బాధ్యతా రాహిత్యం అని తెలుస్తోంది. 24 గంటల విద్యుత్తు సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో మెదక్ మండలంలోని అన్ని గ్రామాల్లో మూడో తీగ ఏర్పాటు చేసి మీటలు అమర్చితే నెలకు 48 వేల యూనిట్లు, ఏడాదికి 5. 76 లక్షల యూనిట్లు తద్వారా రూ. 17. 28 లక్షల ప్రజా ధనాన్ని పొదుపు చేయడానికి అవకాశం ఉంది. ఈ దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు భావిస్తున్నారు.


అవుసులపల్లిలో వెలుగుతున్న వీధి దీపం


వెంకటాపూర్‌లో..


ఖాజిపల్లిలో..


మాచవరంలో..

డంప్ యార్డు సందర్శన

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జల్‌పల్లి, బోడుప్పల్ మున్సిపాలిటీలను మెదక్ మున్సిపల్ అధికారులు మంగళవారం సందర్శించారు. కమిషనర్ ప్రసాద్‌రావు, మెప్మా పీఆర్పీ సునీత, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ సాజిత్, జవాన్లు ఆయా మున్సిపాలిటీల్లోని డంప్ యార్డుల్లో సేంద్రీయ ఎరువు తయారీని పరిశీలించారు. అక్కడి వైకుంఠధామాలను సందర్శించారు.


సేంద్రీయ ఎరువు తయారీని పరిశీలిస్తున్న కమిషనర్

గ్రామసభతో పలు సమస్యలకు పరిష్కారం

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: గ్రామ సభతో పలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అవుసులపల్లి సర్పంచి భాషవ్వ అన్నారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆమె మాట్లాడుతూ.. గ్రామంలో నిర్మించిన శౌచాలయాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. నాలుగో వార్డులో వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరగా సత్వరం నిర్మించాలని గ్రామ కార్యదర్శి నవీన్ కుమార్‌కు సర్పంచి సూచించారు. వార్డు సభ్యులు ఏశయ్య, లక్ష్మి, సిద్ధిరాములు, గ్రామస్థులు పాల్గొన్నారు.


గ్రామ సభలో మాట్లాడుతున్న సర్పంచి

న్యాయం చేయాలని గిరిజనుల వినతి..

కాట్రియాల (రామాయంపేట), న్యూస్‌టుడే: మండలంలోని కాట్రియాల తండాలో గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములను మంగళవారం అటవీ శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. బాధిత రైతుల కథనం మేరకు.. తండాకు చెందిన లంబాడీ ఛత్రియా, అమ్రియా, కమ్లియా, జీమ్లాలు ఎన్నో ఏళ్లుగా సమీపంలోని భూములు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. అవి అటవీ శాఖకు చెందినవంటూ ఆ శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ భూముల సంరక్షణకు అవసరమైన చర్యలకు మంగళవారం యంత్రంతో కాలువ తవ్వించారు. దీంతో దాదాపు ఐదు ఎకరాల్లో పంట దెబ్బతింది. ఎంతో కష్టపడి పంటలు సాగు చేసుకున్నామని ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు. ఈ విషయమై అటవీ శాఖ సెక్షన్ అధికారి సిద్దిరాం సింగ్‌ను వివరణ కోరగా తాము స్వాధీనం చేసుకున్నవి అటవీ భూములేనని, వాటి సంరక్షణ నిమిత్తం కాలువ తవ్వుతున్నట్లు స్పష్టం చేశారు.


జేసీబీతో కందకం తవ్వకం

సీఎం సహాయ నిధి ఆర్థిక సాయం అందజేత

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి ఆర్థిక సహాయ నిధి నుంచి నియోజకవర్గంలోని 26 మందికి తెరాస రాష్ట్ర నాయకులు దేవేందర్‌రెడ్డి ఆర్థిక సాయం చెక్కులు అందజేశారు. మంగళవారం స్థానిక ఉప సభాపతి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన రూ. 5. 39 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పురపాలిక ఉపాధ్యక్షులు అశోక్, జడ్పీటీసీ సభ్యురాలు లావణ్యరెడ్డి, సర్పంచి సాంబశివరావు, తెరాస నాయకులు లింగారెడ్డి, జయరాంరెడ్డి, చింతల నర్సింలు, సాయిలు పాల్గొన్నారు.


చెక్కు ఇస్తున్న దేవేందర్‌రెడ్డి

రక్షణ కంచె వేయరూ...

రామాయంపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని పాండవుల చెరువు కట్టపై రామాలయం సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు నియంత్రిక చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. కాలనీ చిన్నారులు సాయంత్రం వేళ, సెలవు దినాల్లో నియంత్రిక సమీపంలో ఆటలు ఆడుకుంటారన్నారు. చేతికందే ఎత్తులో ఉండి, నియంత్రిక చుట్టూ కంచె లేకపోవడంతో వారు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఆటోల్లో ఇసుక రవాణా

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: అనుమతి లేకుండా ఆటోల్లో ఇసుక తరలిస్తున్న వైనం పోలీసుల దాడుల్లో వెలుగు చూసింది. మంగళవారం మండలంలోని బొల్లారం గ్రామం నుంచి ఇసుకను సంచుల్లో నింపి రవాణా చేస్తున్న మూడు ఆటోలను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. గ్రామీణ ఠాణా ఎస్‌ఐ లింబాద్రి తెలిపిన వివరాలు.. అనుమతులు లేకుండా మండలంలోని రాజ్‌పల్లి పరిధి బొల్లారం తండాకు చెందిన మెగావత్ శ్రీను, విఠల్, రమేష్‌లు పసులేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారు. మంగళవారం పోలీసులు దాడి చేసి ఆటోలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వివరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.


స్వాధీనం చేసుకున్న ఆటోలు

పాలనాధికారికి శుభాకాంక్షలు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారులు మంగళవారం పాలనాధికారి భారతి హొళికెరిని కలిశారు. జిల్లా నోడల్ అధికారి మధుమోహన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డీఈవో కార్యాలయ ఇన్‌ఛార్జి ఏడీ శోభ పాలనాధికారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మంబోజిపల్లిలో యజ్ఞం

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే; మండల పరిధి మంబోజిపల్లి గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా పూజారి మల్లన్న స్వామి ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు.



జాతీయస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



ఉపాధ్యాయులతో విద్యార్థి అరుణ్

నర్సాపూర్ రూరల్: గ్రామీణ ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థి తన ప్రతిభతో జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం. వివరాలు ఇలా.. నర్సాపూర్ మండలం బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన అరుణ్ జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఎంపిక పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపడంతో ఈ అవకాశం దక్కిందని ప్రధానోపాధ్యాయుడు సత్తుగొండ తెలిపారు. జనవరి 12 నుంచి 16 వరకు హైదరాబాద్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాడని చెప్పారు. ఈ మేరకు అతడిని అభినందించారు.

పచ్చదనం.. ఆహ్లాదం.. ఆరోగ్యం..

- 10 రకాల కూరగాయలు.. ఐదు ఆకుకూరలు
- తాజా వాటితో వసతి గృహం విద్యార్థులకు భోజనం

న్యూస్‌టుడే, మిరుదొడ్డి

సాధారణంగా వసతి గృహాల్లో అడుగు పెడితే అరకొర పారిశుద్ధ్యం.. అంతంతమాత్రం వసతులు కనిపిస్తాయి. మిరుదొడ్డిలోని ఎస్సీ వసతి గృహంలో అడుగుపెడితే మాత్రం పచ్చటి పూలతోటలో అడుగు పెట్టామన్న భావన కలగడం ఖాయం. వసతి గృహ సంరక్షణాధికారి రాములు తనకున్న వ్యవసాయ అనుభవంతో ఎకరా విస్తీర్ణంలో 10 రకాల కూరగాయలు, ఐదు రకాల ఆకుకూరలు పండిస్తున్నారు. పచ్చదనంతో వసతి గృహం ఆవరణ కళకళలాడుతూ ఉంటుంది. ఇక్కడ చదువుకుంటున్న 70 మంది విద్యార్థులకు నిత్యం తోటలో పండించిన తాజా ఆకు కూరలు, కూరగాయలతో భోజనం వండి వడ్డిస్తున్నారు. అటు వైపు వెళుతున్న ఎవరైనా పక్కనే ఉన్న వసతి గృహం వైపు చూస్తే లోనికి వచ్చి కూరగాయలు సాగు చేస్తున్న తీరు చూడకుండా వెళ్లరు.

మిరుదొడ్డి ఎస్సీ బాలుర వసతి గృహం సంరక్షణాధికారిగా రాములు బాధ్యతలు నిర్వరిస్తున్నారు. ఇదివరకు వసతి గృహం ఆవరణలో కొద్దిపాటి మొక్కలు మాత్రమే ఉండేవి. పంటల సాగులో అనుభవం ఉన్న రాములు సిబ్బంది సహకారంతో తన సొంత గ్రామం నుంచి కూరగాయలు, ఆకుకూరల విత్తనాలు తెచ్చి వసతి గృహం ఆవరణలో పాదులు కట్టి సాగు చేపట్టారు. తక్కువ విస్తీర్ణంలో పలు రకాల కూరగాయలు, ఆకుకూరలు సాగు చేశారు. వసతి గృహంలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన వాటిని పండిస్తున్నారు. ఇక్కడ బెండ, బీర, టమాట, చిక్కుడు, ఆనపకాయ, చుక్కకూర, గోంగూర, కొత్తిమీర, పాలకూర తదితర ఆకుకూరలు పండిస్తున్నారు. సాయంత్రం వసతి



మిరుదొడ్డిలోని ఎస్సీ వసతి గృహం

గృహం సిబ్బందితో పాటు పాఠశాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆటలు ఆడుకునే సమయంలో 15 నిమిషాల పాటు హరితహారంలో నాటిన మొక్కలతో పాటు కూరగాయ తోటకు పైపులతో నీటిని అందిస్తున్నారు.

వాడిపోయిన కూరగాయలు వండితే బాధనిపించేది

– కమాటి, మిరుదొడ్డి

గతంలో వసతిగృహంలో విద్యార్థులకు వండి పెట్టేందుకు మార్కెట్లో తాజా కూరగాయల కోసం నానా అవస్థలు పడేవారం. వెతికి వెతికి కొనుగోలు చేసినా రెండు



కూరగాయ తోటలో కలుపు తీస్తున్న వసతి గృహం సిబ్బంది

రోజులకే వాడిపోయేవి. ఆరు నెలలుగా ఆ పరిస్థితి లేదు. సంరక్షణాధికారి సూచనలతో పలు రకాల కూరగాయలు, ఆకు కూరలు చెంతనే పండించడంతో ఏ రోజుకారోజే తోటలో కోసి వండి వడ్డిస్తున్నాం.

ఎంతో సంతృప్తి

– రాములు, ఎస్సీ బాలుర వసతి గృహం, సంరక్షణాధికారి, మిరుదొడ్డి.



ఎక్కడ పని చేసినా అక్కడి వసతి గృహం ఆవరణ అందంగా తీర్చిదిద్దడం, తాజా కూరగాయలు, ఆకుకూరలు పండించి విద్యార్థులకు వండి పెట్టడమంటే నాకెంతో సంతృప్తి. నేను చేస్తున్న ఉద్యోగం కన్నా వసతి గృహం శుభ్రత, పంటల సాగుతో చెంతనే తాజా కూరగాయాలు పండించి విద్యార్థులకు పౌష్టికాహారం పెట్టడంలో ఎంతో సంతృప్తి చెందుతా.

క్రీడా స్ఫూర్తి చాటాలి



బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి, న్యూస్‌టుడే: యువత క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని, క్రీడా స్ఫూర్తిని చాటాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలోని లఘు క్రీడా మైదానంలో మంగళవారం బెజ్జంకి క్రికెట్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్, సిద్దిపేట జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. అంతకుముందు బ్యాటింగ్, బౌలింగ్ చేసి సందడి చేశారు. అనంతరం మాట్లాడుతూ క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. క్రీడాకారుల్లో దాగున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు పోటీలు దోహదపడతాయని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో పోటీలను విజయవంతంగా నిర్వహించాలని, గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని అన్నారు. కల్లెపల్లిలో క్రికెట్ జట్టుకు ఉపసర్పంచి సంతోష్ రూ.5వేలు విరాళాన్ని అందించగా ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి నర్సయ్య, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మణ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సంపత్ రెడ్డి, మధు, వేణు, శ్రీపతి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మైలు సుదూరంగానే..




వెళ్లాల్సిన గమ్యం ఎంత దూరం అని చూపేందుకు ఏర్పాటుచేసినవే మైలు రాళ్లు. అవి శిథిలమై చెట్ల మధ్యకు చేరితే ప్రయాణికులకు అంత కష్టం. రంగులు వెలిసిపోయి కూలిన స్థితిలో అవి దూరంగా పడిపోయాయి. వెల్దుర్తి పరిధిలో ఇలాంటి పరిస్థితి కనిపిస్తోంది. అధికారులు చొరవ చూపి దూరం తెలిసి ప్రయాణికులకు మార్గం సుగమం అవుతుంది.

– న్యూస్‌టుడే, వెల్దుర్తి



రైతులు తాము పండించిన పంటను పొలం నుంచి ఇంటి వద్దకు చేర్చడం ఓ ఎత్తయితే నిల్వ చేసిన సమయంలో వానరాలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. శివ్వంపేటలో రాములు, కుమార్‌లు తాము పండించిన కంది పంటకు దాని చుట్టూ వల చుట్టి ఇలా ఉంచారు.

వరి నారునూ వదలం..



అడవులు తగ్గిపోతుండటంతో వానరాలు పంటపొలాలపైకి దాడి చేస్తున్నాయి. జనారణ్యంలోకి వచ్చేసి రైతులు, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. కూరగాయలు, మొక్కజొన్న, కంది, ఇతర పంటలను నాశనం చేస్తున్నాయి. అంతేకాక వరి నారు మడిలను సైతం కోతులు వదలడం లేదు.

– న్యూస్‌టుడే, శివ్వంపేట



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల



నారాయణ ఐఏఎస్ అకాడమీ

ఎదురులేని సర్దార్ పటేల్

☛ డిఫెండింగ్ ఛాంపియన్ విజయం

☛ స్ప్రైట్ ఈసీసీ కప్-2017

ఈనాడు, హైదరాబాద్: స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్- 2017లో డిఫెండింగ్ ఛాంపియన్ సర్దార్ పటేల్ కళాశాలకు ఎదురులేకుండా పోయింది. నారాయణ విద్యాసంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో ఎస్.పి.కళాశాల ముందంజ వేసింది. మంగళవారం ప్రసాద్ మైదానంలో జరిగిన సీనియర్స్ మ్యాచ్‌లో ఎస్.పి.కళాశాల 15 పరుగుల ఆధిక్యంతో హిందీ మహావిద్యాలయపై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఎస్.పి.కళాశాల 10 ఓవర్లలో 3 వికెట్లకు 107 పరుగులు చేసింది. వినీత్‌రెడ్డి (38; 24 బంతుల్లో 4x4, 2x6) రాణించాడు. బదులుగా హిందీ మహావిద్యాలయ 10 ఓవర్లలో 3 వికెట్లకు 92 పరుగులు చేసింది.

రాణించిన ప్రేమ్, భీమ్: డానియెల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో లాల్ బహదూర్ డిగ్రీ కళాశాల 13 పరుగుల ఆధిక్యంతో ప్రభుత్వ డెంటల్ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన లాల్ బహదూర్ కళాశాల 10 ఓవర్లలో ఒక వికెట్‌కు 78 పరుగులు సాధించింది. ప్రేమ్ (38 నాటౌట్; 32 బంతుల్లో 2x4, 2x6) మెరిశాడు. అనంతరం ప్రభుత్వ కళాశాల 10 ఓవర్లలో 6 వికెట్లకు 65 పరుగులకే చేయగలిగింది. లాల్ బహదూర్ బౌలర్ భీమ్ (3/6) మూడు వికెట్లతో రాణించాడు.

చెలరేగిన గురు, అయూబ్: గురు (55; 27 బంతుల్లో 6x4, 3x6), అయూబ్ (46; 18 బంతుల్లో 4x4, 3x6) చెలరేగడంతో విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ (వీజేఐఏఎస్) 71 పరుగుల ఆధిక్యంతో విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (వీఐటీఎస్)పై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వీజేఐఏఎస్ 10 ఓవర్లలో 5 వికెట్లకు 116 పరుగులు చేసింది. గురు, అయూబ్ సత్తాచాటారు. బదులుగా వీఐటీఎస్ 10 ఓవర్లలో 5 వికెట్లకు 45 పరుగులు చేసింది. వీజేఐఏఎస్ బౌలర్ అవినాష్ (3/2) మెరిశాడు.



గురు (55)

★ **సీనియర్స్:** ★ **అనురాగ్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ (సీవీఎస్ఆర్):** 84/1 (భరత్ 28 నాటౌట్, వినీత్ 23), **మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 71/4 (రాకేశ్ 26, అఖిల్ 2/14, మణిదీప్ 1/6), ★ **విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్:** 116/5 (గురు 55, అయూబ్ 46, రాంచందర్ 2/10), **విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్:** 45/5 (రాము 11 నాటౌట్, అవినాష్ 3/2), ★ **లాల్ బహదూర్ డిగ్రీ కళాశాల:** 78/1 (ప్రేమ్ 38 నాటౌట్, మల్లేష్ 21, భువన్ 1/13), **ప్రభుత్వ డెంటల్ కళాశాల:** 65/6 (శ్రీమంత్ 19, పవన్ 13, భీమ్ 3/6), ★ **నారాయణ ఐఏఎస్ అకాడమీ:** 110/5 (మోహన్ 27, తరుణ్ 27 నాటౌట్, సాయికుమార్ 15, రాహుల్ సాగర్ 2/13, తరుణ్ 1/14), **కేశవ్ మెమోరియల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ:** 56/7 (రాహుల్ సాగర్ 10, కృష్ణ 10 నాటౌట్, ప్రదీప్ 2/6, హర్ష 2/7), ★ **సీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల:** 65/6 (నిరంజన్ 16, అనికేత్ 21, ప్రవీణ్ 1/7, వివేక్ 1/11, సతీశ్ 1/11), **హైదరాబాద్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్:** 66/4 (సతీశ్ 22, వినయ్ 2/21, అనికేత్ 1/6), ★ **మల్లారెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్:** 72/5 (లోహిత్ 22, ఆకాశ్ తివారి 17, ప్రసన్న 2/8, సాయి భాస్కర్ 1/9), **డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళాశాల:** 73/4 (విజయ్ 23, దినేశ్ 14, అరవింద్ 11, రాకేశ్ 2/12, ప్రశాంత్ 1/8, కుమార్ 1/11), ★ **సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 83/9 (విష్ణు నాయక్ 38, అక్షయ్ 13, సాయికుమార్ 2/9, అక్షయ్ 2/15, మధు 2/17), **నిజాం కళాశాల:** 86/3 (సాయి కుమార్ 23 నాటౌట్, అక్షయ్ 23, ప్రణయ్ 1/14, సుమన్ 1/18), ★ **అవంతి కళాశాల:** 77/8 (హరీశ్ 16, నజీం 12, హేమంత్ 3/17, హర్షిత్ 2/11, శ్రీరాజ్ 2/14), **శ్రీచైతన్య డిగ్రీ కళాశాల:** 79/6 (తరుణ్ 11, విజయ్ 10 నాటౌట్, పురుషోత్తం 10, అభిషేక్ 3/19, గౌతమ్ 2/4), ★ **శ్రీఇందు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ:** 74/5 (అఖిల్ 19 నాటౌట్, కల్యాణ్ 13, మణిదీప్ 12, అర్షద్ 2/11, అంకిత్ 2/15, వివేక్ 1/19), **అరోరా కళాశాల:** 76/4 (అర్షద్ 32, మహేశ్ 24 నాటౌట్, నాగార్జున 2/14, సాయికిరణ్ 1/13, శివ సాయి 1/21), ★ **సర్దార్ పటేల్ కళాశాల:** 107/3 (వినీత్‌రెడ్డి 38, చందన్ సహాని 15 నాటౌట్, భగత్‌వర్మ 15, విశాల్ 2/9, ఫజల్ 1/27), **హిందీ మహావిద్యాలయ:** 92/3 (మహ్మద్ తాహా 34, వరుణ్‌గౌడ్ 28, కృపాచరణ్ 19, భగత్ 2/19, భరత్‌రాజ్ 1/7)

ఇక అర్హులైన మత్స్యకారులకే లబ్ధి!

వాస్తవ సమాచార సేకరణలో మత్స్యశాఖ

న్యూస్‌టుడే, మెదక్

ప్రభుత్వం వివిధ వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా పథకాల ఫలాలు నిర్దేశిత వర్గాల్లో అర్హులైన లబ్ధిదారులకు అందాలంటే పక్కా సమాచారం అందుబాటులో ఉండాలి. ఇలా అర్హులైన వారికి సంబంధించి సరైన సమాచారం అందుబాటులో లేని కారణంగా పలు చోట్ల అనర్హులు ఆయా పథకాల ప్రయోజనాలను పొందుతున్నారు. ఫలితంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. మత్స్య పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



మత్స్యకారుల సంక్షేమానికి 'సమీకృత మత్స్య అభివృద్ధి పథకం' అమలు చేయాలని నిర్ణయించింది. 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాల్లో ఈ పథకాన్ని అమలు చేయనుండగా, వృత్తిపరమైన జీవనం సాగించే మత్స్యకారులకు వలలు, తెప్పలు, చేపల వ్యాపార నిర్వహణకు అవసరమైన ద్విచక్ర వాహనాలు, టాటాఏస్ వాహనాలు ఈ పథకం ద్వారా సమకూర్చనున్నారు. ఈ నేపథ్యంలో మత్స్య పరిశ్రమ అభివృద్ధికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో వసతుల పెంపుదల, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం కలిగించేందుకు క్షేత్రస్థాయి వాస్తవ సమాచార సేకరణకు మత్స్యశాఖ పూనుకుంది. మత్స్య పరిశ్రమ స్థితిగతులు, ప్రాథమిక మత్స్యసహకార సంఘాల సభ్యుల ఆధార్, బ్యాంకు ఖాతా సంఖ్యలు సేకరించి ప్రత్యేకంగా రూపొందించిన మత్స్యశాఖ పోర్టల్ 'ఈ-ల్యాబ్'లో పొందుపరచాలని నిర్ణయించారు. జిల్లాలోని 20 మండలాల పరిధిలో 210 మత్స్య సహకార సంఘాలు ఉండగా, వాటిల్లో 11,300 మంది సభ్యులు ఉన్నారు. ఈ మేరకు జిల్లాలో మత్స్య పరిశ్రమ స్థితిగతులు, సంఘాల సభ్యుల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరచేందుకు మత్స్య శాఖ సిబ్బందితో పాటు, అదనంగా కొందరు ఒప్పంద ఉద్యోగులతో మొత్తం నాలుగు బృందాలు ఏర్పాటు చేశారు. ఒక్కో బృందానికి ఐదు మండలాల బాధ్యతలు అప్పగించారు. ఆయా బృందాలు తమకు కేటాయించిన మండలాల పరిధిలోని ప్రతి మత్స్య సహకార సంఘాన్ని సందర్శించి నిర్ణీత ప్రొఫార్మా ప్రకారం, ఆ సంఘం పరిధిలోని చేపల చెరువులు, కుంటల వివరాలతో పాటు, సభ్యుల వివరాలు సేకరించి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. జిల్లాలో ఈనెల 26వ తేదీ వరకు ఈప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నట్టు జిల్లా మత్స్యశాఖాధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. సంఘంలో సభ్యత్వం కలిగి ఉండి సరైన ఆధార్, బ్యాంకు ఖాతా సంఖ్యలు నమోదు చేసుకున్న వారికే సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. అందువల్ల అన్ని మత్స్య సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు చొరవ తీసుకుని మత్స్య సంఘాల్లో సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకునేలా చూడాలని కోరారు.

పత్తాలేని పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి) నిర్వహించాలి. గ్రామంలో పంపింగ్‌మెన్, ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు.. ఎవరైనా పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. కాగా ఎవరి వారే యమునా తీరే అన్నచందంగా మారింది. జిల్లాలోని చాలా పంచాయతీల్లో కిట్లు ఉన్న సంగతి... ఎక్కడ ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. నర్సాపూర్ మండలం నారాయణపూర్, లింగాపూర్, బ్రాహ్మణపల్లిల్లో కిట్ ఎక్కడుందో చెప్పలేని దుస్థితి. చిలప్‌చెడ్ మండలంలోని పలు పంచాయతీలలోనూ ఇదే పరిస్థితి. కొన్ని గ్రామాల్లో పరీక్షలు చేస్తున్నప్పటికీ అవి తూతూమంత్రంగానే జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీంతో అనారోగ్యానికి గురవుతున్నామని ఆవేదన చెందుతున్నారు.

అవగాహన లోపంతోనే...

- లలిత, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్, మెదక్

మళ్లీ శిక్షణ తరగతులు నిర్వహిస్తాం. గతంలో తర్ఫీదు ఇచ్చాం. అవగాహన లోపంతో పూర్తి స్థాయిలో పరీక్షలు జరుగకపోవచ్చు. ప్రయోగశాల సిబ్బంది వెళ్లి పరీక్షిస్తున్నారు. ఎక్కడైనా కలుషితమైనట్లు తెలిస్తే సిబ్బంది స్పందిస్తూ స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

నీళ్లు నిండుకున్నాయ్.. నారుమళ్లు ఎండుతున్నాయ్..!

(మొదటిపేజీ తరువాయి) ద్వారా తడులు అందించే ఏర్పాటు చేయకుంటే నారుమళ్లు ఎండిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజుల తర్వాత కాల్వల ద్వారా నీరందినా నాట్లు వేసేందుకు నారు దొరక్క ఇబ్బంది పడాల్సి వస్తుందంటున్నారు. వెంటనే సింగూరు నుంచి ఘనపూర్‌కు నీరు విడుదల చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు. ఈ విషయంగా నీటిపారుదల శాఖ డీఈఈ శివనాగరాజు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీన సింగూరు నుంచి నీరు విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. అక్కడి నుంచి వదిలిన నీరు 9వ తేదీన ఘనపూర్‌కు చేరుతుందని ఆ వెంటనే కాల్వలకు విడుదల చేస్తామన్నారు.

భారతి బదిలీ..

(మొదటిపేజీ తరువాయి) పథకాల అమలులో తనదైన ముద్ర చూపించారు. ముఖ్యంగా స్వచ్ఛత విషయంలో జిల్లాను ఆదర్శంగా నిలిపినందుకు జాతీయస్థాయి స్వచ్ఛ పురస్కారాన్ని అందుకున్నారు. ఇటీవలే బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా మార్చడంలో అధికార యంత్రాంగంతో కలిసి తనదైన కృషి చేశారు. రాష్ట్రస్థాయిలో ఎక్కడా లేని విధంగా విద్య, ఆరోగ్యం, వ్యవసాయంలో వినూత్న విధానాలను రూపొందించి అమలు చేశారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అంకుర బోధన, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్యనేస్త, సేంద్రియ సాగులో మార్పుల దిశగా అమృతఫలం లాంటి కార్యక్రమాలతో మన్ననలు పొందారు. గడిచిన కొన్నాళ్లుగా పాలనాధికారి బదిలీపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తాజాగా బదిలీ ఆదేశాలు రావడంతో జిల్లా పాలనాధికారిగా పూర్తిస్థాయి అదనపు బాధ్యతల్ని సంగారెడ్డి జిల్లా పాలనాధికారి మాణిక్యరాజ్ నిర్వర్తించనున్నారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	96-00	96-00
రిటైల్	118-00	116-00
డ్రెస్డ్	171-00	168-00
స్కిన్‌లెస్	195-00	197-00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

బండారం బాలలు.. బంగారు పతకాలు

భిన్న క్రీడల్లో మెరికలు

న్యూస్‌టుడే, కొండపాక


క్రీడాకారులతో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

చదువుల్లో రాణిస్తూనే వివిధ క్రీడల్లో దూసుకొస్తున్నారు కొండపాక మండలం బండారం జడ్పీ పాఠశాల విద్యార్థులు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్తూ పతకాలతో తిరిగొస్తున్నారు. ఇప్పటివరకు ఈ పాఠశాల నుంచి 60 మందికి పైగా విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో, ఆరుగురు జాతీయస్థాయిలో రాణించారు. 2017- 2018 విద్యాసంవత్సరంలోనే ఇప్పటివరకు 13 మంది క్రీడాకారులు కొత్తగా రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగారంటే ఇక్కడి శిక్షకుల కృషి ఎంత పటిష్ఠంగా ఉందో అర్థమవుతోంది.

టెన్నిస్‌వాలీబాల్ చిరుత అనూషారెడ్డి



ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లాల పోటీల్లో టెన్నిస్‌వాలీబాల్ పోటీల్లో అండర్ 14 విభాగంలో పాలడుగు అనూషరెడ్డి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచింది. హైదరాబాద్ జింఖానా మైదానంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లోనూ బంగారు పతకం సాధించి పాఠశాలకు వన్నె తెచ్చింది. ఇదేవిధంగా నీల అఖిల, ర్యాగల్ల అర్చన, బట్ట సమీర తదితరులు జిల్లా, రాష్ట్రస్థాయి టెన్నిస్‌వాలీబాల్ పోటీల్లో బంగారు పతకాలు సాధించారు. బాలుర విభాగంలో దండుగుల సుదర్శన్‌తో పాటు మరో ఐదుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని విజేతలయ్యారు.

త్రోబాల్‌లో..

సిద్దిపేటలో గత అక్టోబర్ నెలలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో అండర్ 17 విభాగంలో బట్ట పుష్ప, బాలుర విభాగంలో దండుగుల సుదర్శన్‌లు విజేతలుగా నిలిచారు. అదే నెలలో రంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజేతలై పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. వీరితో పాటు మరో నలుగురు విద్యార్థులు కూడా ఆ పోటీల్లో పాల్గొన్నారు.

టెన్నికాయిట్..

నీల చైతన్య.. అక్టోబర్ నెలలో సిద్దిపేటలో నిర్వహించిన ఉన్నడి మెదక్ జిల్లాలో పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్‌లో జరిగిన పోటీల్లో పాల్గొని ఐదో స్థానంలో నిలిచింది.


రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో విజేత కె.పూజిత


ప్రశంసాపత్రాలతో జి.మౌనిక

వాలీబాల్..

నీల అఖిల, కంతుల పూజిత, నీల పావని జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానం సాధించి ఉమ్మడి జిల్లా పోటీల్లో మొదటిస్థానం సాధించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. భద్రాచలంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ వీరు విజేతలయ్యారు.

క్రీడలకూ సమప్రాధాన్యత

- ప్రధానోపాధ్యాయుడు, పెద్ది విఠల్

చదువు విషయంలో ఎలాంటి శ్రద్ధ తీసుకుంటున్నామో విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా వారికి అనువైన క్రీడల్లో శిక్షణ ఇస్తున్నాం. ఇంత మంది రాణిస్తున్నారంటే వ్యాయామోపాధ్యాయుడు రాజ్‌కుమార్ కృషి ఎంతో ఉంది. ఆయన ఇస్తున్న శిక్షణలో విద్యార్థులకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తున్నాం.

దేశానికి గర్వంగా నిలుపుతా..

- క్యాతం రాజ్‌కుమార్, వ్యాయామోపాధ్యాయుడు



ఏ శిక్షకునికైనా క్రీడల్లో నేర్పరితనం ఉంటే సరిపోదు. విద్యార్థులను తీర్చిదిద్దడంలోనే వారి ప్రతిభ ఇనుమడిస్తుంది. విద్యార్థులు తాము నేర్చుకున్న అంశంలో రాణించి దేశానికి గర్వకారణంగా నిలుస్తారు. ఇప్పటివరకు ఈ పాఠశాలల్లో సుమారు వంద మందికి పైగా వివిధ ఆటల్లో సుశిక్షితుల్ని చేశాను. టెన్నీస్ వాలీబాల్‌లో జాతీయస్థాయి విజేతనా శిష్యురాలు కావడం గర్వంగా ఉంది. భవిష్యత్తులో ఎందరినో ఇలా మార్చేందుకు నాకు ఈ స్ఫూర్తి చాలు.


అల్లీపూర్‌లో బంజారా టైగర్ చిత్రీకరణ


చమ్మక్ చంద్ర సినిమా సందడి(పాతచిత్రాలు)

అల్లీపూర్‌లో చిత్రీకరణ అందాలు

దొంతి, కొంతాన్‌పల్లిలో సినీ సందడి

న్యూస్‌టుడే, శివ్వంపేట

మండలంలోని పలు గ్రామాలు సినిమా చిత్రీకరణకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. మండలంలోని దొంతి, కొంతాన్‌పల్లి, అల్లీపూర్, పిల్లుట్ల తదితర గ్రామాల్లో పలు సినిమాలు, ప్రైవేటు ఆల్బమ్‌లు గతంలో చిత్రీకరించారు. ఈ గ్రామాల్లో పలు ప్రాంతాలు ఆకర్షణీయంగా ఉండటంతో ఈ పరిస్థితి నెలకొంది.

తాటిచెట్లతో ప్రత్యేకత..

మండలంలోని అల్లీపూర్ గ్రామంలో వ్యవసాయ పొలాల్లో 'బంజారా టైగర్' సినిమా చిత్రీకరణతో సందడి నెలకొంది. గ్రామ శివారులో వేలాదిగా ఉన్న తాటిచెట్ల మధ్యన, నర్సాపూర్-వెల్దుర్తి రహదారిలో పలుచోట్ల పల్లె వాతావరణ సన్నివేశాలను చిత్రీకరించారు. గ్రామానికి చెందిన సహ దర్శకులు రాంబాబు ఆధ్వర్యంలో హిందీ సినిమా హీరో సలీం, ఈటీవీ జబర్దస్త్ కార్యక్రమం బృందం నటులు చమ్మక్ చంద్ర, సుధీర్, బాబుసింగ్ నలుగురు హీరోలుగా నటించారు.

దొంతిలో పలు సినిమాలు..

దొంతి గ్రామంలో పలు సినిమాలు చిత్రీకరించారు. ఇక్కడ దొంతి దొరల ఇళ్లు, గడి, గుడి, కోట, బావులు ఉండటంతో ప్రత్యేక ఆకర్షణగా మారాయి. మాభూమి, బాలగోపాలుడు సినిమాలను ఇక్కడే చిత్రీకరించారు. రసమయి బాలకిషన్ ప్రైవేటు ఆల్బమ్ దొంతి గడిలో తీశారు. గుండ్లపల్లిలో మల్లన్న దేవాలయం వద్ద భారీ మర్రివృక్షం వద్ద చిత్రీకరించారు. దొంతి గ్రామానికి చెందిన దర్శకుడు జానీ ఆధ్వర్యంలో టెలి ఫిలీం వెన్నెల (చిన్న సినిమా)ను తీశారు. చిందు సినిమా చిత్రీకరణ చేపట్టారు.


కొంతాన్‌పల్లిలో 'ఆంధ్రుడు'..

కొంతాన్‌పల్లిలో కొన్ని రోజుల పాటు ఆంధ్రుడు సినిమాను చిత్రీకరించారు. ఇక్కడ ఇళ్లను బిహార్ రాష్ట్రంలోని ఓ గ్రామీణ ప్రాంతంగా రూపొందించి సినిమా చిత్రీకరణ చేపట్టారు.

ఆహ్లాదంగా పిల్లుట్ల చావిడి..

పిల్లుట్ల గ్రామంలో ఉన్న చావిడి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. అప్పట్లో దీన్ని పెంకులతో నిర్మించగా తదనంతరం తిరిగి సిమెంట్‌తో అభివృద్ధి చేశారు. ఈ కచీర్, చెరువు ప్రాంతంలో వనిత సీరియల్‌ను చిత్రీకరణ చేపట్టారు.

పరీక్షల కాలం.. ప్రణాళికే ప్రధానం



న్యూస్‌టుడే, గజ్వేల్ అర్బన్

ప్రతి విద్యార్థి జీవితంలో 'వార్షిక పరీక్ష' అనేది ఓ మైలురాయిలాంటిది. బంగారు జీవితాన్ని అందుకునే విద్యార్థికి ఇదో పెద్ద పరీక్షలాంటిది. ఇప్పటికే ఈ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులంతా నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. చదువుల ఆటలో తుది పరీక్షకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే విలువైన కాలాన్ని వృథా చేయొద్దని నిపుణులు చెబుతున్నారు. ప్రణాళికాయుతమైన సాధనతోనే విజయం వరిస్తుందని సూచిస్తున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు వచ్చే నెల 28 నుంచి ప్రారంభం కానుండగా, పదో తరగతి విద్యార్థులకు మార్చి 15 నుంచి ప్రారంభమవుతున్నాయి. వార్షిక పరీక్షలకు సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో సుమారు 70 వేలకు పైగా మంది విద్యార్థులు హాజరవనున్నారు. ఈ సందర్భంగా చదువుల లోకంలో మునిగిన విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే సూచనలతో 'న్యూస్‌టుడే' కథనం.

చదవండి.. రాయండి

చదివిన అంశాలన్నీ గుర్తున్నట్టే అనిపిస్తుంది. తీరా పరీక్ష సమయంలో గుర్తుకురావడం లేదు. ఇలా మీకెన్నోసార్లు అనుభవం ఎదురయ్యే ఉంటుంది. అందుకే చదివినప్పుడే కష్టమనుకున్నదాని మరలా రాయండి. దానివల్ల ఎక్కడా తప్పు చేయమనే భావన కలుగుతుంది. తప్పు తెలిసి వస్తుంది. అంతేకాకుండా ఒక జవాబు రాసేందుకు ఎంత సమయం కేటాయిస్తున్నామో కూడా తెలుస్తుంది. వీలైనన్ని ఎక్కువ ప్రశ్నపత్రాలు ఇదే తరహాలో సాధన చేయడం మంచిది. మరికొన్ని రోజుల్లో నిర్వహించే ప్రీఫైనల్ పరీక్షలకు తప్పక హాజరవ్వండి.

అతి అనర్థమే..!

పరీక్షలు దగ్గరపడ్డాయి కదా అని కొందరు నిద్రను సైతం పక్కనబెట్టి రేయింబవళ్లు పుస్తకాలతో కుస్తీ పడుతుంటారు. నిద్ర మరీ తక్కువైతే అనారోగ్య సమస్యలు దగ్గరవుతాయని గుర్తించాలి. ఇలాంటి వారికి పరీక్షల ముందరే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం లేకపోలేదు. వ్యాధుల బారిన పడితే విలువైన కాలం వృథా అయ్యే ఆస్కారముంది. అందుకే ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాత్రుళ్లు ఎక్కువ సమయం మేలుకోకూడదు. ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పళ్లరసాలు, పౌష్టికాహారం తీసుకోవాలి. నూనెలాంటి వస్తువులకు దూరంగా ఉండాలి. చలికాలం కనుక మరింత అప్రమత్తంగా ఉండాలి.

అనవసర ఆందోళనలు వద్దు..

కొందరికి పరీక్షలు దగ్గర పడగానే.. నేను సరిగా రాయలేనేమో అన్న ఆందోళన మొదలవుతుంది. ఇలాంటి ఆలోచనలు దరిచేరనీయొద్దు. సాధారణ పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతామో వీటికి కూడా అలాగే సిద్ధమవ్వాలి. ఇప్పటివరకు ఎన్నో పరీక్షలు రాసుంటారు. వార్షిక పరీక్షలు కూడా ఇంతే అనే భావన మీలో కనిపించాలి. ఒత్తిడికి లోనై పుస్తకాలని దూరంగా ఉంచొద్దు. చదువుతున్నామనే విశ్వాసమే మంచిగా రాసేందుకు దోహదపడుతుంది. దీంతోపాటు ధ్యానముద్ర వేస్తుంటే మనస్సు ఉత్తేజితమవుతుంది. ఆందోళన అనిపించినప్పుడు గట్టిగా ఊపిరి పీల్చుకుని వదులుతూ భయాన్ని దూరం చేసుకోవచ్చు.


తరగతి గదిలో పాఠాలు వింటున్న విద్యార్థులు

ముందుగానే విజేతలవండి

- శ్రీనివాసాచారి, మానసికశాస్త్ర ఉపన్యాసకులు, గజ్వేల్



పరీక్షలంటేనే శారీరకంగా, మానసికంగా విద్యార్థులు సిద్ధమవ్వాల్సిన తరుణం. ఇందుకు ముందు రోజులన్నీ ప్రణాళిక ప్రకారం కొనసాగితే కచ్చితంగా విజేతలుగా నిలుస్తారు. అనుభవం ఉన్న సీనియర్లు సహా ఇంటి పెద్దల సహకారంతో ప్రతి పరీక్ష రాసే విద్యార్థి ఈ పంథాను అనుసరించాల్సిందే. ఆత్మవిశ్వాసాన్ని అమితంగా ప్రోది చేసుకోవాల్సిందే. విలువైన సమయాన్ని ఎలా సద్వినియోగపరచుకుంటారనే దాన్ని విద్యార్థులే వారి పరిస్థితులకు అనుగుణంగా అంచనా వేసుకోవాలి. ఇలా కచ్చితమైన ప్రణాళిక ఆచరిస్తే పరీక్షలకు ముందే వారు విజేతలైనట్లే.

బృందంగా అయితే..

ఒంటిరిగా చదివేవారి కన్నా బృందంగా చదవాలనే భావన ఇటీవల క్రమంగా పెరుగుతోంది. ఈ క్రమంలోనే చాలామంది ఇళ్లను వదిలి ప్రత్యేకంగా స్నేహితులతో చదివేందుకు బయటకు వెళ్తున్నారు. ఈ సమయంలో ఆసక్తితో చదివితే ప్రయోజనముంటుంది. సందేహాల నివృత్తి కోసం ఈ తరహా విధానం మంచిదే అయినా ఎక్కువగా మాటల్లో పడి చదువుని నిర్లక్ష్యం చేసే సందర్భాలే ఎక్కువగా ఉంటాయని అధ్యాపకులు చెబుతున్నారు. కబుర్లకు చిన్న అంశం దొరికినా అసలు లక్ష్యం పక్కన పడుతుందని, ఒకరిని చూసి మరొకరు విషయాన్ని పక్కకు పెట్టి వేరే మాటల్లో విహరించే అవకాశం లేకపోలేదంటున్నారు. అందుకే అవసరమైతేనే బృందంగా చదవండి.

చరవాణి.. అవరోధం

ఉజ్వల భవిష్యత్తును ఏర్పరచుకోవాల్సిన పరీక్షలకు ముందునుంచే చరవాణిని దూరంగా ఉంచడం మంచిది. జిల్లాలో ఇంటర్ చదివేవారిలో 70 శాతం మంది వీటిని వినియోగిస్తున్నవారే. ఇక పదో తరగతి పిల్లల్లో ఈ వ్యామోహం కొందరికి ఉంది. కాసేపు చేతిలోకి తీసుకున్నా గంటల తరబడి సమయం వృథానే. ఒక్కోసారి తప్పనిసరై మాట్లాడాల్సిన ఫోన్ల వల్ల విలువైన సమయం వృథా అవుతుందని గుర్తించాలి. అందుకే మన సమీపంలో ఫోను లేకుంటే దాన్ని చూడాలని, మాట్లాడాలన్న భావన ఉండనే ఉండదు. ఈ విషయంలో తల్లిదండ్రులు కాస్త దృష్టి సారిస్తే మంచిది. అంతగా అత్యవసరమయ్యే సమాచారం వస్తే పెద్దలే చూసి పిల్లలకు చెప్పడం ఉత్తమం.

ఇలా చేయొద్దు..!

- ఏ రోజుకారోజు చదవడం వాయిదా వేయొద్దు.
- చదివే సమయంలో ఇతర ఆలోచనలు వద్దు.
- ఒత్తిడికి లోనవ్వొద్దు.
- టీవీ చూడటం వల్ల ఇబ్బందే నని దృష్టిలో పెట్టుకోండి.
- పరీక్షలకు ముందు రోజుల్లో దూర ప్రయాణాలు చేయొద్దు.

'రైతు' ఇంజినీర్

సైకిల్‌దంతెతో కలుపు తొలగింపు



అనుభవం ఉన్న రైతులను మించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు లేరన్నది నానుడి. నిత్యం అనుభవంలోకి వచ్చే విషయాలతో కొత్త కొత్త ప్రయోగాలు చేస్తున్న వారు అక్కడక్కడా కనిపిస్తుంటారు. వర్గల్ మండలం మీనాజిపేట పంచాయతీ పరిధిలోని తున్కిమక్తా గ్రామానికి చెందిన ఎల్కంటి నర్సింలు కూడా అలాంటి వ్యక్తే. పొలంలో కలుపు గడ్డి సమస్యను అధిగమించేందుకు ఓ పరికరాన్ని రూపొందించుకున్నాడు. ఉన్న ఎకరం పొలంలో కూరగాయలు పండిస్తుంటాడితను. అయితే పొలంలో దంతె తోలటానికి ఎద్దులు లేకపోవటం ఇబ్బందిగా మారింది. దాన్ని అధిగమించేందుకు ఆలోచించి ఒక పరికరానికి రూపకల్పన చేశాడు. వెంటనే గజ్వేల్‌లో వ్యవసాయ పరికరాలు తయారు చేసే వారివద్దకు వెళ్లి తన ఆలోచన ప్రకారంగా రూ. 2 వేలు ఖర్చు చేసి సైకిల్ దంతె తయారు చేయించుకున్నాడు. దాని సహాయంతో ఇలా దంతె తిప్పుతూ కలుపు తొలగిస్తున్నాడు. దారిన వెళ్లేవారు దీన్ని ఆసక్తిగా చూస్తూ అతని ప్రయత్నాన్ని అభినందిస్తున్నారు.

- న్యూస్‌టుడే, వర్గల్


కొండపాకలో పునర్నిర్మించిన రుద్రేశ్వరాలయం


చరిత్ర చిహ్నాలు.. సైనికులు కట్టిన ఆలయాలు

న్యూస్‌టుడే, కొండపాక


గతం పునాదులపై పటిష్ఠంగా నిలిచి ఉన్న ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాలు వర్తమానాన్ని ప్రభావితం చేస్తూ భవిష్యత్తు దర్శనం చేస్తుంటాయి. ప్రధానంగా రాతి కట్టడాలతో ఉన్న దేవాలయాలు చారిత్రకతను, నాటి విశిష్టతను తెలిపే వేదికలుగా భాసిల్లుతున్నాయి. ఇలాంటివి కొండపాక మండలంలోనూ ఉన్నాయి. కాకతీయ రాజుల కాలంలో సుమారు 800 ఏళ్ల క్రితం దుద్దెడలో నిర్మించిన స్వయంభుశంభు దేవాలయం, కొండపాకలోని రుద్రేశ్వరాలయం, త్రికూటేశ్వరాలయాలు పలు విశిష్టతలకు, విశేషాలకు నెలవు. ఇక్కడి అద్భుతమైన నిర్మాణాలు, నాటి శిల్పకళా వైభవాన్ని కళ్ల ముందు నిలుపుతున్నాయి.

కాకతీయ ప్రతాపరుద్రుని కాలంలో అతని సామంతరాజైన నాచయరెడ్డి కొలనుపాక కేంద్రంగా దాని చుట్టూరా ఉన్న కొండపాక, దుద్దెడ, రాజగోపాలపేట, పుల్లూరు, ఎల్లారెడ్డిపేట, పాలమాకుల తదితర 70 గ్రామాలకు ఏలికగా ఉన్నట్టు చారిత్రక ఆధారాలున్నాయి. సైనికులే ఇక్కడ సర్వస్వతంత్రులు. వారు కాకతీయ పాలకుల కనుసన్నల్లోనే మెదిలేవారు. అప్పట్లో ఉన్న ప్రశాంత వాతావరణంలో పనులేమీ లేకుండా ఉండటంతో పాలకుల ఆదేశాల మేరకు సైనికులు గ్రామగ్రామాన శివాలయాలు నిర్మించినట్టు శాసనాలు చెబుతున్నాయి. 'వర్తమాన మనెడు వజ్రంపుగోడకు గత చరిత్ర దర్వాలే పునాదిరాళ్లు' అని ప్రముఖ కవి సినారె అన్నట్లు ఈ ఆలయ శిల్ప కళ, నిర్మాణ శైలి నాటి పద్ధతులు, సాంప్రదాయాన్ని, జీవన స్థితిగతులను తెలియజేస్తున్నాయి.

దుద్దెడలో విశేషాలెన్నో..


దుద్దెడలో వెండితొడుగులో స్వయంభుశంభుదేవుడు

దుద్దెడలోని స్వయంభుశంభు దేవాలయం ముఖద్వారం రెండంతస్తుల రాతి దూలాలతో ఆకర్షణీయంగా నిర్మించారు. ఇలాంటి నిర్మాణాలు అరుదు. క్రీస్తుపూర్వం ఒకటో శతాబ్దానికి చెందిన కిలాషాపూర్‌లోని శివాలయంలో, సిద్దిపేటలోని భోగేశ్వరాలయంలో ఇలాంటి రెండంతస్తుల రాతి నిర్మాణాలు కనిపిస్తాయి. అలాగే దుద్దెడ ఆలయంలోని శివలింగం స్వయంభువుగా చెబుతారు. ఇదేక్రమంలో ఆలయంలో పార్వతీదేవి, వీరభద్రుని ఉపాలయాలు ఉన్నాయి. ఆయా విగ్రహమూర్తులన్నీ లింగాకారంలోనే ఉండటం విశేషం. ఒకే శిలపై చెక్కివున్న సప్తమాతృకల పట్టిక ఇక్కడ ఉంది. ఇలాంటి పట్టికనే కొండపాక రుద్రేశ్వరాలయంలోనూ ఉంది. ఆలయానికి ఉత్తరదిశలో జలలింగం ఉంది. ఈ లింగం ప్రాణవట్టం నుంచి బాణాన్ని వేరు చేయవచ్చు. ఈ లింగంలో ఎప్పుడూ నీరు ఊరుతూ ఉంటుందని ప్రతీతి. ఆలయం ఈశాన్యభాగంలో ఉన్న కోనేరు 300 అడుగుల వైశాల్యంతో క్రింది నుంచి పైవరకూ నాలుగు మూలలూ రాతితో నిర్మించారు. కోనేరు అడుగు భాగంలో నాలుగు వైపులా ద్వారాలున్నాయి. నేటికీ చెక్కుచెదరకుండా ఉందీ నిర్మాణం. ఆలయంలో ఉన్న శిలాశాసనం నాటి పరిస్థితుల్ని తెలియజేస్తుంది. లిపి తెలుగు, కన్నడ భాషల సమ్మిళితంగా కనిపిస్తుంది. ఇక్కడ ఏటా జనవరి నెలలో మూడు రోజులపాటు బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు.


దుద్దెడలో రెండంతస్తుల ఆలయ రాతి మండపం


ఆలయం ముందున్న కోనేరు

కొండపాకలో పునర్నిర్మాణం

కొండపాకలోని రుద్రేశ్వరాలయం కాలక్రమంలో శిథిలమైపోతుండగా తొగుట రాంపూర్ మదనానంద సరస్వతి స్వామి సూచన మేరకు గ్రామస్థులే చందాలు వేసుకుని సుమారు రూ. 1.2 కోట్లతో ఆలయాన్ని ఐదేళ్ల క్రితం పునర్నిర్మాణం చేశారు. నాటి శిల్పకళ చెదిరిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పునర్నిర్మాణం జరుపుకున్న నాటినుంచి ఈ ఆలయంలో ప్రతి నెలా మాసశివరాత్రి రోజున సుమారు 16 మంది బ్రాహ్మణ పండితులచే శతరుద్రం జరుపుతుండటం విశేషం.

రాతినేలలో.. రతనాల సాగు

సేంద్రియం, సాంకేతిక పద్ధతులతో యువ రైతు విజయం

న్యూస్‌టుడే, న్యాల్‌కల్


పట్టుదల, ఆసక్తి ఉంటే చాలు.. ఎలాంటి భూమిలోనైనా అద్భుత ఫలితాలు సాధించవచ్చని నిరూపిస్తున్నాడు ఓ యువ రైతు. బీఎస్సీ చదివినా ఉద్యోగం కోసం వెంపర్లాడకుండా నేలతల్లిని నమ్ముకున్నాడు. ఆ నమ్మకమే అతన్ని లాభాల సాగులో నడిపిస్తోంది. సేద్యానికి ఎంతమాత్రం అనుకూలంగా లేని భూమిలో నూతన ఒరవడి, సేంద్రియ పద్ధతులతో అధిక దిగుబడులు సాధిస్తున్నాడు న్యాల్‌కల్ మండలం మామిడ్గి గ్రామానికి చెందిన శరణయ్యస్వామి, అతని మూడేళ్ల సాగు, ఫలితాలపై 'న్యూస్‌టుడే' కథనం..

పెట్టుబడి సాధించలేని స్థితి నుంచి..

పెద్దల నుంచి సంక్రమించిన మూడున్నర ఎకరాల్లో శరణయ్య కుటుంబసభ్యులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. అయితే వారికున్న భూమి ఇసుక, సుద్దమట్టి, రాతినేల కావడంతో ఈ ప్రాంతంలో ఏటా ఒక పంట తీయడమే గగనంగా మారింది. ఒక్కోసారి పెట్టుబడి కూడా తిరిగొచ్చేది కాదు. ఈ క్రమంలో శరణయ్య స్వగ్రామంలో 10వ తరగతి వరకు, జహీరాబాద్‌లో ఇంటర్, డిగ్రీ(బీఎస్సీ) పూర్తి చేశాడు. చదువు పూర్తవగానే ఇష్టమైన వ్యవసాయాన్నే ఉపాధిగా ఎంచుకున్నాడు.

పంట సాగు.. లాభాలు బాగు

రాతి నేలలో ఎలాగైనా మంచి దిగుబడులు సాధించాలనే ఆసక్తితో శరణయ్యస్వామి వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారుల సలహాలు తీసుకొని అనుసరించేవాడు. సేంద్రియం, సాంకేతిక విధానాలతో సాగుచేస్తే మంచి ఫలితాలను పొందవచ్చని గ్రహించి బోరుబావి ద్వారా బిందు సేద్యం పరికరాలు ఏర్పాటు చేశాడు. 1.20 ఎకరాల విస్తీర్ణంలో మల్చింగ్ పద్ధతుల్లో కర్ణాటకలోని గాట్ బోరాళ్ నుంచి యూఎస్-440 రకం టమాట విత్తనాలు తీసుకొచ్చి వేశాడు. వీటితో పాటు మహారాష్ట్రలోని జల్‌గావ్ గ్రామాలకు వెళ్లి టమాట సాగుచేసిన రైతులను కలిసి సాగు విధానాలను తెలుసుకున్నాడు. సేంద్రియ ఎరువులతో పాటు పంట క్రిమికీటకాల బారిన పడకుండా బిందు పరికరాల ద్వారా నేరుగా మందును మొక్కల మొదట్లో పడేలా ఏర్పాటుచేశాడు. సాధారణంగా ఎకరం టమాట సాగులో 20 నుంచి 25 టన్నుల దిగుబడి సాధించవచ్చు. కానీ శరణయ్య తన పొలంలో ఎకరానికి 35 నుంచి 40 టన్నుల మేర పంట పండించారు. దీంతో ఇప్పటికే పెట్టుబడులు పోను రూ. 1.50 లక్షల మేర లాభం వచ్చినట్లు చెప్పాడు.


టమాట సాగు, రైతు శరణయ్యస్వామి



అద్వితీయం అల్లం సాగు..

అధిక దిగుబడులు సాధించాలనే లక్ష్యంతో ఎక్కువగా అంతర పంటలపై దృష్టి సారించాడీయన. రెండెకరాల్లో సాగు చేసిన అల్లం పంటలో అంతర పంటగా వివిధ రకాల కూరగాయలు పండిస్తున్నాడు. సేంద్రియ ఎరువులు, బిందు సేద్యంతో అల్లం సాగు చేయడంతో పంట ఆశాజనకంగా ఉంది. సాధారణంగా ఎకరాకు అల్లం పంట 55 నుంచి 60 క్వింటాలు సాధించవచ్చని, కానీ తన పొలంలో ప్రస్తుతం 90 నుంచి 100 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఆయన ఆనందంగా చెబుతున్నాడు.


అల్లం పంట

- రూ.50 కోట్లు హుస్సేన్‌సాగర్‌లో పోశారు
- కూకట్‌పల్లి నాలా వ్యర్థాలన్నీ తటాకంలోకే

హుస్సేన్‌సాగర్‌లో మురుగు కలవకుండా జలమండలి చేపట్టిన మళ్లింపు పనులు విఫలమయ్యాయి. దాదాపు రూ.50 కోట్లు వెచ్చించి భారీ పైపులైన్ నిర్మించినా దమ్మిడి ప్రయోజనం లేకుండా పోయింది. ప్రస్తుతం కూకట్‌పల్లి నాలా నుంచి వస్తున్న రసాయన వ్యర్థాలన్నీ నేరుగా సాగర్‌లో కలిసి పోతున్నాయి. కమీషన్లు దండుకోవడానికే ఎలాంటి ప్రణాళిక లేకుండా ఈ పనులు చేపట్టారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి...

కూకట్‌పల్లి నాలా ద్వారా సాగర్‌లోకి నేరుగా కలుస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు



మురుగు మళ్లింపు విఫలం

నిధుల వెచ్చింపు సఫలం!

ఈనాడు, హైదరాబాద్

హుస్సేన్‌సాగర్‌లో బంజారా, బల్కాపూర్, పికెట్, కూకట్‌పల్లి నాలాలు కలుస్తున్నాయి. వీటిని మళ్లించడానికి గతంలో రూ.370 కోట్లతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పనులకు హెచ్ఎండీఏ శ్రీకారం చుట్టింది. సాగర్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దడం ఈ పథకం లక్ష్యం. ఇందుకోసం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ(జైకా) రూ.310 కోట్ల రుణం ఇచ్చింది. మరో రూ.60 కోట్లను అప్పట్లో ప్రభుత్వం సమకూర్చింది. ఐఅండ్‌డీ నిర్మాణాలు, భూగర్భ డ్రైనేజీతో మురుగునీరు, రసాయన వ్యర్థాలు సాగర్‌లో చేరకుండా దారి మళ్లించడంతోపాటు సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్మించారు. మరో రూ.47 కోట్లతో నాలుగు నాలాల్లో పూడిక తీత చేపట్టి పూర్తి చేశారు. ఎంత మేరకు పూడిక తొలగించారనేది అంతుచిక్కని ప్రశ్న. తెలంగాణ సిద్ధించాక సీఎం కేసీఆర్ హుస్సేన్‌సాగర్‌ను సందర్శించారు. కూకట్‌పల్లి నాలా నుంచి వ్యర్థాలు నేరుగా సాగర్‌లో కలుస్తుండటాన్ని పరిశీలించిన ఆయన వెంటనే వాటిని మళ్లించాలని అధికారులను ఆదేశించారు. ఆ పనులను జలమండలికి అప్పగించారు. మాజీ ప్రధాని పీవీ ఘాట్‌పై నుంచి లోయర్ ట్యాంక్ బండ్ వరకు దాదాపు 10 కిలోమీటర్ల భారీ పైపును నిర్మించి, తద్వారా కూకట్‌పల్లి నాలా మురుగు మొత్తాన్ని తరలించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. అందుకు అనుగుణంగా రూ.50 కోట్లతో భారీ పైపులైన్ వేశారు. ఈ పనులకు ఏడాది వరకు సమయం పట్టింది. పనులు పూర్తి చేశామని ఘనంగా జలమండలి అధికారులు చెప్పుకొని చేతులు దులుపుకొన్నారు.

మళ్లింపు ఎక్కడ

పనుల్లో ప్రణాళిక లోపించడం వల్ల ఈ ప్రాజెక్టు దారుణంగా విఫలమైంది. అరకొర తప్ప అసలు మిగతా రసాయన, పారిశ్రామిక వ్యర్థాలు ప్లాస్టిక్ అంతా సాగర్‌లోనే కలిసిపోతోంది. ఈ వ్యర్థాల్లో కాడ్మియం, బ్రోమియం, నికెల్, కాపర్ లాంటి ప్రమాదకర రసాయనాలు ఉన్నట్లు పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. ఇవి నేరుగా హుస్సేన్‌సాగర్‌లోకి చేరి పోతున్నాయి. ఫలితంగా నీళ్లు కలుషితమై జీవాలు బతకలేని పరిస్థితి నెలకొంది. దీనివల్ల గతంలో రూ.370 కోట్లు పెట్టి చేసిన ప్రక్షాళన పనులు వృథా ప్రయాసగా మారాయని పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రణాళిక ప్రకారం కూకట్‌పల్లి నాలాలో ప్రకాశ్‌నగర్ దగ్గర ఒక ఇంట్రెప్షన్ అండ్ డైవర్షన్(ఐఅండ్‌డీ) నిర్మాణం చేపట్టాలి. అక్కడ నుంచి ఈ భారీ పైపులైన్‌కు అనుసంధానించాలి. దీనివల్ల నాలాలోని ప్లాస్టిక్ వ్యర్థాలన్నీ ఈ ఐఅండ్‌డీ నిర్మాణం ద్వారా బయటకు వచ్చేస్తాయి. మురుగు నీరు పైపులైన్ ద్వారా లోయర్ ట్యాంక్ బండ్‌లోని నాలాలోకి సులువుగా పంపించ వచ్చునని భావించారు. ఐఅండ్‌డీ నిర్మాణం చేయకుండానే నేరుగా నాలాలోని మ్యాన్‌హోల్‌కు అనుసంధానించారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనమూ ఉండటం లేదు. కూకట్‌పల్లి వ్యర్థాలన్నీ ప్రస్తుతం నేరుగా సాగర్‌లోకి చేరుతున్నాయి. రూ.కోట్లు మంచినీళ్లలా ఖర్చయి పోయాయి. ఎంతో సదుద్దేశంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ఇలా నిరుపయోగంగా మారడం ఆందోళన కలిగిస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని పర్యావరణ నిపుణులు కోరుతున్నారు.

ఫిర్యాదు తీసుకోకపోతే ఫిర్యాదు!

- పర్యవేక్షణకు ఏసీపీ ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగం
- నగర కమిషనరేట్‌లో అందుబాటులోకి సేవలు

ఈనాడు, హైదరాబాద్



మీరు నగర కమిషనరేట్ పరిధిలోని ఏదైనా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే చేదు అనుభవం ఎదురైందా? ఫిర్యాదు తీసుకునేందుకు అక్కడి సిబ్బంది నిరాకరించారా? ఎఫ్ఐఆర్ నమోదుకు రోజుల తరబడి తిరగాల్సి వచ్చిందా? ఇకపై మీరు ఆ ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ఠాణాలో సరైన స్పందన లేకపోతే విషయాన్ని మీరు నేరుగా పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఇందుకోసం హైదరాబాద్ కమిషనరేట్‌లో ప్రత్యేక విభాగం ఒకటి అందుబాటులోకి వచ్చింది. ఠాణాల్లో ఫిర్యాదులు తీసుకోకపోతే ఈ విభాగాన్ని సంప్రదించొచ్చు. ఆ విభాగంలోని అధికారి స్పందించి కేసు నమోదు చేసేలా సంబంధిత ఠాణా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తారు. ఇది కాగ్నిజబుల్ అఫెన్స్(గుర్తించదగిన నేరాలు)కే వర్తిస్తుంది. ఠాణాలకు వెళితే ఫిర్యాదులు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో కమిషనర్ వి.వి.శ్రీనివాసరావు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకోసం నాంపల్లిలోని సీసీఎస్ ఆవరణలో కేంద్ర పర్యవేక్షణ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని పర్యవేక్షించే బాధ్యతను ఏసీపీ వై.శ్రీనివాస్ కుమార్‌కు అప్పగించారు.

- బాధితుడు తొలుత ఠాణాకు వెళ్లి ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే పర్యవేక్షణ విభాగాన్ని సంప్రదించొచ్చు. ఠాణాకు కాకుండా నేరుగా ప్రత్యేక విభాగానికి వెళితే పరిగణనలోకి తీసుకోరు.
- తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదును ఈ విభాగం సిబ్బంది ప్రాథమికంగా పరిశీలిస్తారు. అది గుర్తించదగిన నేరంగా తేలితే వెంటనే సంబంధిత ఠాణాలో ఎఫ్ఐఆర్ నమోదు చేయిస్తారు.
- అలా తాము జోక్యం చేసుకున్నాకే ఎఫ్ఐఆర్ నమోదయ్యే కేసులపై పర్యవేక్షణ విభాగం ప్రత్యేక దృష్టి సారిస్తుంది. ఆయా కేసుల దర్యాప్తులనూ పర్యవేక్షిస్తుంది. బాధితులు ఫిర్యాదు చేశారనే కోపంతో ఠాణాలో కేసు దర్యాప్తును దారి తప్పనీయకుండా చర్యలు తీసుకుంటుంది.
- ఒకవేళ ఎఫ్ఐఆర్ నమోదు చేశాక కేసు దర్యాప్తులో తీవ్ర జాప్యం జరిగినా పర్యవేక్షణ విభాగం దృష్టికి తీసుకెళ్లొచ్చు.
- ఎఫ్ఐఆర్‌ల జారీ విషయంలో తప్ప ఇతర వ్యవహారాల్లో కేంద్ర పర్యవేక్షణ విభాగం జోక్యం చేసుకోదు.

విభాగానికి ఫిర్యాదులు ఇలా...

- **పని వేళలు:** ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటలు(అన్ని పని దినాల్లో)
- **ఫోన్ నంబర్లు:** 94901 57512, 040-23260720, 27852041
- **మెయిల్ ఐడీ:** cmcdd@hyd.tspolice.gov.in

దొరికింది కొంత..

దొరకనిది ఎంత.?



- పోలీస్ నిఘాకు చిక్కుతున్న ముఠాలు కొన్నే.. • వెలుగులోకి రాని చీకటి కార్యకలాపాలెన్నో.. • ఎఫ్ఆర్ఆర్ఓ వైఫల్యంతో ఆఫ్రికన్ల దందా

ఈనాడు, హైదరాబాద్

విశ్వనగరంగా ఎదిగేందుకు తహతహలాడుతున్న భాగ్యనగరంలో మాదకద్రవ్యాల దందా చాప కింద నీరులా విస్తరిస్తోంది. విదేశాల నుంచి గుట్టుగా దిగుమతి అవుతున్న నిషేధిత డ్రగ్స్ ఇక్కడి యువత రక్తంలోకి మత్తుగా ప్రవహిస్తోంది. రెండు ముఠాలను పట్టుకోవడం ద్వారానే సుమారు 350 గ్రాముల మాదకద్రవ్యాలు చిక్కడాన్ని బట్టి ఈ విషయం స్పష్టమవుతోంది. కొత్త సంవత్సరం వేడుకల నేపథ్యంలో పోలీసులు నిఘా విస్తృతం చేయడంతో ఈ ముఠాల బండారం బహిర్గతమైంది. గతంలోనూ నగరంలో మాదకద్రవ్యాలు దొరికిన ఘటనలున్నాయి. దొరికింది కొంతేనని.. దొరకనిది చాలా ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉన్నత చదువులు, వ్యాపారం పేరుతో భాగ్యనగరానికి వచ్చి అక్రమంగా మకాం వేస్తున్న కొందరు ఆఫ్రికన్లు ఇదే దందాలో తలపండిపోతున్నారు.

స్థానిక మాండలికాలతో సంభాషణ

నగరంలో సాగుతున్న మాదకద్రవ్యాల సరఫరా వెనక కీలకంగా వ్యవహరించేది కొంతమంది ఆఫ్రికన్లే. కెల్విన్ తరహాలో కొన్ని ఆరితేరిన ముఠాలు మినహాయించి మిగిలినవన్నీ దాదాపు వారి కనుసన్నల్లోనే నడుస్తాయి. సాధారణంగా భారత్‌లో గంజాయి తరహా మాదకద్రవ్యాలు మాత్రమే పండించే అవకాశముంది. అందుకే ఇక్కడికి గంజాయిని ప్రస్తుతం విశాఖ, ఒడిశా ఏజెన్సీల నుంచి దిగుమతి చేస్తూ విక్రయిస్తున్నారు. ఇదంతా ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థుల కోసమే ఎక్కువగా సరఫరా అవుతోంది. వారి వద్ద పెద్దగా డబ్బులుండవు కాబట్టి కేవలం రూ.150కి ఒక పాకెట్ చొప్పున విక్రయిస్తూ ముఠాలు సొమ్ము చేసుకుంటున్నాయి. కొకైన్, హెరాయిన్, ఎండీఎంఏ, అల్ప్రాజోలం, ఎంపిటమైన్ లాంటి ఖరీదైన మాదకద్రవ్యాలను విదేశాల నుంచే దిగుమతి చేస్తున్నారు. వీటిని ఇక్కడికి తీసుకురావడంలో నైజీరియా, కెన్యా, సౌత్ సూడాన్ తదితర ఆఫ్రికా దేశాల పౌరులే కీలకంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా నైజీరియన్లే ఎక్కువగా ఈ అక్రమ దందాలకు పాల్పడుతున్నారు. మాదకద్రవ్యాలు విరివిగా దొరికే దక్షిణ అమెరికా దేశాల నుంచి వీటిని కొరియర్ సర్వీసుల ద్వారా ఇక్కడికి దిగుమతి చేస్తున్నారు. వారి అవసరాలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా డ్రగ్స్ దందాకు సంబంధించి నెట్‌వర్క్‌ను సృష్టించినట్లు పోలీసుల దర్యాప్తు వెల్లడిస్తోంది. తాము జరిపే సంభాషణలను పోలీసులు గుర్తించకుండా ఉండేందుకు వీరు సరికొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. సాధారణంగా పాత నేరస్థుల చరవాణుల సంభాషణలపై దర్యాప్తు సంస్థలు నిఘా ఉంచుతాయి కాబట్టి వ్యూహాలు పన్నుతున్నారు. ఆంగ్లంలో సంభాషణలు జరిపితే పోలీసులు పసిగడతారనే ఉద్దేశంతో ఆఫ్రికన్ భాషలోని మాండలికాలను వినియోగిస్తున్నారు.

సంప్రదింపులకు పబ్బులే అడ్డాలు

కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాలను కొనుగోలు చేయటం సంపన్న వర్గాల కుటుంబాల యువతకే సాధ్యం. వీరితో సంప్రదింపులు జరిపేందుకు పబ్బులే అడ్డాలుగా మారుతున్నాయి. ఆ వర్గాల యువకులు వారాంతాల్లో పబ్బులకు వస్తారు కాబట్టి అక్కడే వారికి గాలమేస్తున్నారు. నైజీరియన్లు తరచూ అక్కడికి వెళ్తూ పాత వినియోగదారుల మధ్యవర్తిత్వంతో కొత్త వారికి మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నారు. ఈ తరహా మాదకద్రవ్యాలు ఒక్కో గ్రాముకు రూ.3000 నుంచి రూ.20వేల వరకు ధర పలికే అవకాశముండటంతో వీటిని సంపన్న తరగతి వినియోగదారులకే సరఫరా చేస్తున్నారు. ఇందుకోసం పక్కాగా నెట్‌వర్క్ ఏర్పాటు చేసుకుంటున్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.

చీకట్లోనే కార్యకలాపాలు

కొత్త సంవత్సరం వేడుకల సమయంలోనో, మరో ఇతర ప్రత్యేక సందర్భంలోనో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అప్పుడు మాత్రమే ఆఫ్రికన్ ముఠాల భాగోతం బహిర్గతమవుతోంది. ఇటీవల కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పోలీసులు రెండు నైజీరియన్ల ముఠాలను పట్టుకోవడంతో 350 గ్రాముల మాదకద్రవ్యాలు లభ్యమయ్యాయి. ఈ దందా నిత్యం చాప కింద విస్తరిస్తోందని పోలీసులే అంగీకరిస్తున్నారు. సాధారణంగా నైజీరియన్లు, సూడాన్లు, కాంగోలు వ్యాపారం, ఉన్నత చదువులు, పర్యాటకం పేరుతో ఇక్కడికి వస్తున్నారు. ఆ సమయంలో తీసుకుంటున్న వీసా గడువు ముగిసినా తిరిగి వెళ్లడం లేదు. ఇక్కడే అక్రమంగా తిష్ఠ వేస్తూ ఈ దందా సాగిస్తున్నారు. వీసా గడువు ముగిసిన వెంటనే వారిని గుర్తించి పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించాల్సిన విదేశీయుల ప్రాంతీయ నమోదు కేంద్రం(ఎఫ్ఆర్ఆర్‌వో) అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. విదేశీయులు ఇక్కడికి వచ్చినప్పుడు ఎన్ని రోజులుంటారు..? ఎక్కడ ఉంటారు..? తదితర వివరాలను తప్పనిసరిగా ఈ కేంద్రంలో నమోదు చేస్తారు. ఆ గడువు ముగిసిన వెంటనే వారి గురించి స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే పట్టుకొని తిరిగి వెనక్కి పంపడం(డిపోర్టేషన్) సులభమవుతుంది. కానీ అది జరగడం లేదు. మరోవైపు విదేశీయుల్ని ఏదైనా కేసులో పట్టుకుంటే డిపోర్టేషన్ కేంద్రంలోనే బందీలుగా ఉంచాల్సి ఉంటుంది. ఆ కేంద్రం ఇక్కడ లేకపోవడం వీరిని పట్టుకోవడంలో పోలీసుల నిరుత్సాహానికి కారణమవుతోంది. ఈ తరహా ప్రతిబంధకాలను అధిగమించగలిగితే డ్రగ్స్ దందాపై ఉక్కుపాదం మోపేందుకు ఆస్కారముంటుంది. ఆ నియంత్రణ లేకపోవడంతో నైజీరియన్ల చీకటి కార్యకలాపాలు చీకట్లోనే యథేచ్ఛగా జరిగిపోతున్నాయి.

● ఉస్మానియా అనుబంధ కళాశాలలో బీకాం చివరి ఏడాది చదువుతున్నాను. మొదటి, రెండో ఏడాదిలకు సంబంధించి కొన్ని సబ్జెక్టులు ఉత్తీర్ణత కాలేదు. వాటికి సంబంధించిన సప్లిమెంటరీ పరీక్షలను గతయేడాది అక్టోబర్‌లో రాశాను. వీటి ఫలితాలు నిబంధనల ప్రకారం 45రోజుల్లో రావాల్సిఉంది. ఇప్పటివరకు వెల్లడికాలేదు. ఎప్పుడు వస్తాయో స్పష్టత లేదు.

-టి.రేఖ, బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థిని

● ఎంఫిల్, పీహెచ్‌డీల్లో ప్రవేశాల కోసం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆగస్టులో పరీక్ష నిర్వహించింది. అనివార్య కారణాలతో దీనిని వాయిదా వేసి మళ్లీ డిసెంబర్ వరకు నిర్వహించలేదు. సకాలంలో ఈ పరీక్ష జరిగి ఉంటే సీటు వస్తుందో లేదో డిసెంబర్‌లోనే నాకు తెలిసిపోయేది. జాప్యం కారణంగా లాసెట్‌లో మంచి ర్యాంకు వచ్చినా చేరకుండా ఉండిపోయాను.

- శ్రీనివాస్, విద్యానగర్

● జేఎన్ఏఎఫ్ఏయూలో ఫొటోగ్రఫీ, యానిమేషన్, అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్‌కు సంబంధించి సెమిస్టర్ పరీక్షల ఫలితాలు సకాలంలో రాలేదు. అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న కళాశాలల నుంచి ఫలితాలు రాకపోవడంతో ఈ జాప్యం జరిగిందని వర్సిటీలోని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

- కొందరు విద్యార్థుల ఆందోళన

పరీక్షలు పెట్టరు.. ఫలితాలు ఇవ్వరు!

● గాడితప్పుతున్న ప్రణాళిక

● నిబంధనలు సకాలంలో అమలుకాని వైనం

● విశ్వవిద్యాలయాల తీరుతో ఆవేదన

ఈనాడు, హైదరాబాద్



పరీక్షలను సకాలంలో నిర్వహించడంలో, ఫలితాలను వెల్లడించడంలో ఉస్మానియా, జేఎన్‌టీయూ, జేఎన్ఏఎఫ్ఏయూ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాలు తరచూ విఫలమవుతున్నాయి. సప్లిమెంటరీ పరీక్షల విషయంలోనూ ఇదే తీరు. దీంతో విద్యార్థులు విద్యా సంవత్సరాన్ని కోల్పోవాల్సి వస్తోంది. కొందరైతే ఇతర కోర్సులు చేసే అవకాశాలను వదులుకుంటున్నారు. సెమిస్టర్ విధానం అమలులోకి రావడంతో ఒక పరీక్ష ఆలస్యమైతే ఆ ప్రభావం తరువాత ప్రారంభం కావాల్సిన తరగతులపై పడుతోంది. వార్షిక పరీక్షలు పూర్తయిన 45రోజుల్లో ఫలితాలు ఇవ్వాలన్న నిబంధన ఉంది. దీనిని నెల రోజులకు కుదించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

యూజీసీ నిబంధనలు ఉన్నా..

పరీక్షల నిర్వహణకు సంబంధించి యూజీసీ కచ్చితమైన నిబంధనలను రూపొందించింది. వీటిని పలు విశ్వవిద్యాలయాలు పెద్దగా పట్టించుకోవట్లేదు. 2016లో జరగాల్సిన కొన్ని కోర్సులకు సంబంధించి పరీక్షలు 2017లో జరిగాయి. 2016లో ఇవ్వాల్సిన ఫలితాలు 2017లో విడుదలయ్యాయి. అదే ఇంటర్, పదో తరగతి పరీక్షల విషయంలో కచ్చితమైన ప్రణాళికలు అమలవుతుంటాయి. వీటికి అనుగుణంగా తర్వాతి కోర్సులకు ప్రవేశాలు ఉంటున్నాయి. యూజీ, పీజీ కోర్సులకు వచ్చేసరికి పరిస్థితి గాడి తప్పుతోంది. దీంతో విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోవల్సివస్తోందని విద్యారంగ నిపుణులు వివరిస్తున్నారు.

కొలువులు, ఉద్యోగోన్నతిలోనూ నష్టం..

విశ్వవిద్యాలయాల్లో డిగ్రీ, పీజీలు చేసి ఆ ధ్రువపత్రాలతో కొలువుల్లో విద్యార్థులు చేరుతుంటారు. ఇదే రీతిలో ఆయా కోర్సులు పూర్తిచేసిన ఉద్యోగులు సంబంధిత విద్యార్హత పత్రాలతో ఉద్యోగోన్నతులు పొందుతుంటారు. మొత్తం ప్రక్రియ జాప్యం వల్ల వీరు నష్టపోవాల్సి వస్తోంది. ఇంజినీరింగ్, డిగ్రీ కోర్సులు చివరి ఏడాది చదువుతుండగానే కంపెనీలు నిర్వహిస్తున్న ప్రాంగణ ఎంపికల్లో విద్యార్థులు కొలువులు దక్కించుకుంటున్నారు. ఏటా వీరిసంఖ్య వేలల్లో ఉంటోంది. చివరి ఏడాది పరీక్షలు సకాలంలో జరిగి ఫలితాలు వచ్చేస్తే వారు వెంటనే కొలువుల్లో చేరిపోయే అవకాశం ఉంటుంది. కానీ ఆ పరిస్థితి ఉండడంలేదు.

ఇదీ పరిస్థితి

ఆయా విశ్వవిద్యాలయాల్లోని పరీక్షల విభాగంలో ఉద్యోగుల కొరత ఉంది. ఉస్మానియాలో ఈ విభాగంలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బంది ఇటీవల సమ్మె చేయడంతో ఫలితాల వెల్లడిలో ఆలస్యం జరుగుతోంది. జేఎన్‌టీయూహెచ్‌లో పరీక్షల పత్రాలు దిద్దేందుకు సకాలంలో ఆయా కళాశాలల నుంచి నిపుణులు రావట్లేదని సమాచారం. అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న కళాశాలలు విద్యార్థులకు సంబంధించి ప్రాక్టికల్స్ మార్కులను వర్సిటీలకు పంపించడంలో ఆలస్యం చేస్తున్నాయి. ఈ మార్కులు వస్తేనే తుది ఫలితాలను విడుదల చేసేందుకు అవకాశం ఉంటుంది. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు వర్సిటీలు చేసుకున్నా ఏవో చిన్నచిన్న కారణాలతో కొందరు విద్యార్థులు వాయిదాలు కోరడం వల్ల ప్రణాళిక గాడి తప్పుతోందని ఓయూ పరీక్షల విభాగంలోని ఓ అధికారి వివరించారు.

ఉన్నా లేనట్లే!



● న్యాయ వివాదాల్లో హెచ్ఎండీఏ భూమి

● అప్పటి అధికారుల నిర్లక్ష్యం.. నేడు శాపం

● విస్తుపోయే అంశాలు వెలుగు చూసిన వైనం

ఈనాడు, హైదరాబాద్

కళ్ల ముందే రూ.వేల కోట్ల విలువైన భూనిధి కనిపిస్తున్నా.. అధిక శాతం భూముల్లో అధికారికంగా జెండా పాతలేని పరిస్థితి హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ)ది. 4,374 ఎకరాల్లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 3,179 ఎకరాలు న్యాయ వివాదాల్లో చిక్కుకున్నాయి. తాజాగా అధికారులు తేల్చిన లెక్క ఇది.

● హెచ్ఎండీఏకు రూ.వేల కోట్ల విలువైన ల్యాండ్ ఉండేది.. హైదరాబాద్, పాత రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో 8260.36 ఎకరాలను ప్రభుత్వం హెచ్ఎండీఏకు కేటాయించింది. ఇదంతా ఒకప్పుడు.. ఇప్పటి పరిస్థితి చూస్తే ఆందోళన తలెత్తడం ఖాయం. అప్పటి అధికారులు పెద్దగా పట్టించుకోలేదు.. గాలికొదిలేశారు. అడుగు ప్రభుత్వ భూమి కనిపిస్తే కబ్జాకోరులు రెచ్చిపోతారు.. ఇక పర్యవేక్షణ లేకపోతే ఊరుకుంటారా చెప్పండి.. ఇక్కడా అదే జరిగింది. ఎక్కడికక్కడ కబ్జాలు చేసేశారు.. రాత్రికి రాత్రే నకిలీ పత్రాలు సృష్టించి మావేనంటూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. కేటాయింపులు, విక్రయాలు పోనూ ఎంత భూమి మిగిలింది.. కబ్జాకు గురైనదెంత.. ఏయే న్యాయస్థానాల్లో కేసులు నడుస్తున్నాయనే పక్కా సమాచారం లేదంటే వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

● ఎప్పుడో అప్రమత్తం కావాల్సిన అధికారులు ఎట్టకేలకు మేల్కొన్నారు... క్షేత్రస్థాయిలో పర్యటించి హెచ్ఎండీఏ భూములకు సంబంధించిన లెక్కల్ని పక్కాగా తేల్చారు. అప్పుడు తెలిసింది.. అసలు విషయం. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్‌లో 8,260.36 ఎకరాల్లో ఇతర సంస్థలకు కేటాయించిన, విక్రయించిన 3,886.36 ఎకరాలను గుర్తించారు. మిగిలినది 4,374.19 ఎకరాలన్న మాట. ఇందులో ఒక్క పాత రంగారెడ్డి జిల్లాలోనే 3,899.11 ఎకరాలు ఉండటం గమనార్హం.

● కనీసం 4,374.19 ఎకరాలైనా మిగిలాయి కదా అంటూ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.. వాటి పరిస్థితేంటంటూ ఆరా తీస్తే కళ్లు బైర్లు కమ్మే వాస్తవాలు వెలుగు చూశాయి. ఆ 4,374.19 ఎకరాల్లో 3,179 ఎకరాలు న్యాయ వివాదాల్లోనే చిక్కుకున్నాయి.. అధికారికంగా జెండా పాతలేని పరిస్థితి. సుప్రీంకోర్టులో(ఎస్ఎల్‌పీ) 445 ఎకరాలకు సంబంధించి కేసులు నడుస్తున్నాయి. ఇక హైకోర్టులోనేమో 2,305 ఎకరాలు.. కింది కోర్టులోనేమో 429 ఎకరాలు వివాదంలో ఉన్నట్లుగా గుర్తించారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఉన్నవి 571.17 ఎకరాలుగా తేల్చారు. ఈ జాబితాలో తాజాగా సుప్రీంకోర్టులో కోకాపేట్ కేసు గెలవడంతో 623 ఎకరాలు కలిశాయి. సాంకేతికంగా మొత్తం 1,194.17 ఎకరాలు అన్న మాట. అయితే.. కోకాపేట్‌లో వేలం ద్వారా విక్రయించినది. ఇతర సంస్థలకు కేటాయించిన భూమి సుమారుగా 300 ఎకరాల వరకు ఉంది అవి పోనూ మిగిలినదే హెచ్ఎండీఏది.

● గతంతో పోలిస్తే హెచ్ఎండీఏ అధికారుల్లో మార్పు వచ్చింది.. ఒక్క గజమూ కబ్జాదారుల పరం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నారు. కోర్టు కేసులపై కమిషనర్ చిరంజీవులు ప్రత్యేక చొరవ తీసుకొని.. స్వయంగా పర్యవేక్షిస్తున్నారు..స్టాండింగ్ కౌన్సిల్, స్పెషల్ స్టాండింగ్ కౌన్సిల్‌ను బలోపేతం చేశారు. ఫలితమే రూ.16 వేల కోట్ల విలువైన 623 ఎకరాల కోకాపేట్ భూములు కేసులో హెచ్ఎండీఏకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఒకప్పటిలా కేసు ఓడిపోతే.. అక్కడితోనే వదిలేయడం లేదు.. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లేందుకూ వెనుకడుగేయడం లేదు. అధికారులు మారుతుండటంతో కోర్టు కేసులకు సంబంధించి సమాచారం అందుబాటులో ఉండటం లేదు. ఈ నేపథ్యంలోనే ఒకే క్లిక్‌తో 1,470 భూ వివాదాలకు సంబంధించిన వివరాలను తెలుసుకునేలా 'లీగల్ మానిటరీ సిస్టం అప్లికేషన్'కు అధికారులు శ్రీకారం చుట్టారు.

న్యాయ వివాదాలు ఇలా..

కోర్టు	కేసులు	ఎకరాల్లో భూములు
సుప్రీంకోర్టు	15	445.17
హైకోర్టు	140	2,305.35
దిగువ కోర్టులు	95	429

మళ్లీ అవస్థలు తప్పవా!



● 1,000 కి.మీ. మేర రోడ్ల తవ్వకాలకు రంగం సిద్ధం

● జీహెచ్ఎంసీని అనుమతి కోరిన సంస్థలు

ఈనాడు, హైదరాబాద్

అసలే నగరంలోని అనేక రహదారులు గుంతలతో ప్రయాణికులకు ఇక్కట్లు తెచ్చిపెడుతుంటాయి. వీటికి తవ్వకాలు తోడైతే ఆ కష్టాలు రెట్టింపయినట్లే. వివిధ పనుల నిమిత్తం ప్రస్తుతం రెండు వేలకు పైగా ప్రాంతాల్లో 1,000 కి.మీ. మేర రోడ్ల తవ్వకాలకు రంగం సిద్ధమవుతోంది. రెండు ప్రైవేటు సంస్థలు, ఓ ప్రభుత్వ సంస్థ జీహెచ్ఎంసీని ఇప్పటికే అనుమతి కోరాయి. దీనిపై సర్కారుకు జీహెచ్ఎంసీ లేఖ రాసింది. త్వరలోనే అనుమతి వచ్చే అవకాశం కనిపిస్తోంది. హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ(జీహెచ్ఎంసీ) పరిధిలో ఏ కాలమైనా సరే రోడ్లను తవ్వే పనులు ఆగట్లేదు. ఏటా ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. గత వర్షాకాలం ముందు తాగునీటి పైపులైన్లు, భూగర్భ విద్యుత్తు పైపులైన్లు, సేఫ్‌సిటీ ప్రాజెక్టు కింద రోడ్ల వెంట లక్ష సీసీ కెమెరాల ఏర్పాటుకు దాదాపు రెండు వేల కిలోమీటర్ల మేర తవ్వకాలు జరిగాయి. మల్కాజిగిరి, శ్రీనగర్‌కాలనీ, తదితర ప్రాంతాల్లో ప్రజలు అవస్థలు చవిచూశారు. దాంతో రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ వర్షాకాలం వరకు రోడ్ల తవ్వకాలను నిలిపేయాలని ఆయా సంస్థలకు సూచించారు. అలా రెండు నెలలపాటు జలమండలి శివారులో తవ్వకాలను నిలిపేసింది. సీసీకెమెరాల ఏర్పాటుకు చేపట్టిన తవ్వకాలు సైతం కొంత కాలం ఆగాయి. అయినప్పటికీ పరిస్థితి మెరుగుపడలేదు. దాంతో పురపాలకశాఖ రోడ్లను తవ్వడంపై నిషేధం విధించింది. జలమండలి, విద్యుత్తుశాఖ, బీఎస్ఎన్ఎల్ తదితర శాఖలకు అందులో మినహాయింపు ఉంది.

కీలకమార్గంలో జలమండలి..

బంజారాహిల్స్‌లోని బసవతారకం ఆసుపత్రి నుంచి ప్రశాసన్‌నగర్ వరకు 3.6కి.మీల పైపులైను వేసేందుకు జలమండలి బల్దియాకు లేఖ రాసింది. త్వరలోనే అనుమతి జారీ కానుందని సమాచారం. బసవతారకం ఆసుపత్రి వద్ద ఉన్న రిజర్వాయర్ నుంచి కిందిస్థాయిలో ఉన్న కాలనీలకు విద్యుత్తుతో అవసరం లేకుండా తాగునీరు సరఫరా చేయడం ఈ పైపులైను లక్ష్యమని అధికారులు తెలిపారు. దీని వల్ల జలమండలిపై ఆర్థికభారం తగ్గనుందన్నారు. ఇప్పటికే పైపులైను ఉన్నప్పటికీ కొత్త మార్గానికి అనుమతి ఇస్తున్నామన్నారు. తవ్వకాలు ప్రధాన మార్గంలో జరగనున్నందున ప్రయాణికులకు రెండు నెలలపాటు అవస్థలు తప్పేటట్టు లేవు.

తవ్వకాలు ఇలా...

- జలమండలి పనులు.. 3.6 కి.మీ.
- రిలయన్స్ జియో.. 947 కి.మీ. (2 వేల ప్రాంతాల్లో)
- ఎల్‌అండ్‌టీ పనులు.. 50 కి.మీ.

జిల్లా(ఉమ్మడి)	కేటాయింపులు	వినియోగంలో	వినియోగంలో లేనివి
రంగారెడ్డి	7,452.30	3,553.19	3,899.11
హైదరాబాద్	249.22	211.24	37.38
మెదక్	558.24	121.14	437.10
మొత్తం	8,260.36	3,886.17	4,374.19

సీసీ కెమెరాల ఏర్పాటుకు..

సేఫ్‌సిటీ ప్రాజెక్టులో పోలీసుశాఖ నగరవ్యాప్తంగా లక్ష సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పనుల్లో రిలయన్స్ జియో, ఎల్‌అండ్‌టీ పనిచేస్తున్నాయి. గతయేడాది వర్షాకాలానికి ముందు వెయ్యి కిలోమీటర్లకు పైగా తవ్వకాలు జరిగాయి. మిగిలిన పనులు పూర్తిచేసేందుకు ఈ సంస్థలు జీహెచ్ఎంసీని అనుమతి కోరాయి. పోలీసు అధికారులు సైతం తవ్వకాలకు అనుమతి ఇవ్వాలని ఇంజినీరింగ్ విభాగాన్ని కోరారు. ప్రస్తుతం రోడ్ల తవ్వకాలకు నిషేధం ఉన్నందున సర్కారు నిర్ణయం మేరకు అనుమతిపై స్పందిస్తామని జీహెచ్ఎంసీ తెలిపింది.

ఓయూ డిగ్రీ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, న్యూస్‌టుడే: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల సప్లిమెంటరీ ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. గత సంవత్సరం సెప్టెంబర్‌లో ఈ పరీక్షలను నిర్వహించారు. పూర్తి ఫలితాల కోసం ఓయూవెబ్‌సైట్‌ను సందర్శించాలని అధికారులు ఒక ప్రకటనలో సూచించారు.

17 నుంచి ఎంబీఏ పరీక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్షల తేదీలను మంగళవారం ప్రకటించారు. ఎంబీఏ (సీబీసీఎస్) కోర్సు మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు, ఎంబీఏ (సాయంత్రం కోర్సు) మొదటి, మూడో, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

BANK EXAMS
GENERAL AWARENESS

★ Bank of Maduhra Limited merged with .... A: 2
1) HDFC bank 2) ICICI
3) Andhra Bank 4) Bank of Baroda 5) Axis Bank

★ Which bank merged with Oriental Bank of Commerce in 2004? A: 3
1) Bank of Calcutta 2) Bank of Rajasthan
3) Global Trust Bank Limited 4) Bank of Upper Shimla
5) Bank of Maharashtra

ప్రతిభ

Present CEO of NCDEX is ...?



Writer:
Veeraswamy. A
Subject Expert

1. PCA framework initiated by RBI to monitor certain performance indicators of the banks. In this context, PCA stands for ....
1) Prompt Corrective Action
2) Punitive Corrective Action
3) Punish Corrective Action
4) Punctual Corrective Action
5) Preference Coercive Action

2. Prompt Corrective Action is triggered by RBI when banks breach certain regulatory requirements like CRAR , ROA and NPA. In this context, CRAR, ROA and NPA stand for ....
1) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
2) Capital to Risk (Weighted) Assets Ratio, Rotation On Assets and Non-Performing Assets
3) Capital to Risk (Weighted) Assets Ratio, Return On Assets and Notable-Performing Assets
4) Capital to Random (Weighted) Assets Ratio, Return On Assets and Non-Performing Assets
5) Capital to Risk (Weighted) Assets Ratio, Ruin Of Assets and Non-Performing Assets

3. On 20th December 2017, RBI puts Bank of India under Prompt Corrective Action. Who is the present MD & CEO of Bank of India?
1) Rajanish Kumar
2) Usha Ananthasubramanian
3) Aditya Puri 4) M.K.Sharma
5) Dinabandhu Mohapatra

4. The Non-Executive Chairman of Bank of India is ....
1) Ravi Venkatesan 2) Ashwani Kumar
3) T.C. Venkat Subramanian
4) T C A Ranganathan 5) G. Padmanabhan

5. Which among the following bank so far not cover under Prompt Corrective Action by 20th December 2017?
1) IDBI 2) UCO bank
3) State Bank of India 4) Dena Bank
5) Central Bank of India

6. On 22 December 2017, Loksabha was informed by Shiv Pratap Shukla that 'the amount lost on account of frauds during 2016-17 was Rs 16,789 crore' in banks and select financial institutions. In this context, who is Shiv Pratap Shukla?
1) Chairman , SEBI
2) Chairman,Economic Advisory Council to the Prime Minister
3) Finance Secretary
4) Deputy Governor, RBI
5) Union Minister of State for Finance

7. By the end of September 2017, as government informed Loksabha, the Gross Non-performing Assets (NPAs) of banks crossed ....
1) Rs 6.50 lakh crore 2) Rs 8.50 lakh crore
3) Rs 9.50 lakh crore 4) Rs 5.50 lakh crore
5) Rs 10.50 lakh crore

8. HDFC Bank's Artificial Intelligence (AI)-based chatbot is ....
1) Inka 2) Laxmi100 3) Eva
4) Trail 5) GoogBot

9. Shashi Arora stepped down as the CEO and Managing Director of .... after controversy over Aadhaar e-KYC
1) India Post Payment Bank
2) Vodafone M-Pesa 3) FINO PayTech
4) Airtel Payments Bank
5) Paytm Payment Bank

10. CCEA (Cabinet Committee on Economic Affairs) SCBTS scheme of Rs.1300 crore for Capacity Building in ....
1) Leather Sector
2) Information Technology
3) Textile Sector 4) Jute Industry
5) Coal Sector

11. Cabinet Committee of Economic Affairs (CCEA) headed by ....
1) Finance Minister 2) Governor, RBI
3) Prime minister of India
4) Minister of State for Finance
5) Minister of Corporate Affairs

12. SEBI raised the investment limit for FPIs in central government securities. The term FPI stands for ....
1) First Portfolio Investors
2) Front Portfolio Investors
3) Foreign Position Investors
4) Foreign Portfolio Investors
5) Folio Portfolio Investors

13. World Bank committed $125 million loan to India for the STRIVE scheme. STRIVE stands for ....
1) Skills Suggestion for Industrial Value Enhancement
2) Skills Strengthening for Industrial Vote Enhancement
3) Skills Strengthening for Industrial Value Enhancement
4) Skills Strengthening for Initiation Value Enhancement
5) Skills Store for Industrial Value Enhancement

14. Which Bank announced signing MOU with Sahaj e-Village for extending its banking service in remote areas through Business Correspondent Agent (BC) model?
1) Karnataka Bank
2) Kotak Mahindra Bank
3) AU Small Finance Bank
4) Bank of Baroda
5) Equitas Small Finance Bank

15. RBI imposed a penalty of Rs 5 crore on .... for non-compliance with its directions on 'Cheque Purchase or Discounting, Bill Discounting, and KYC' norms on 12th December 2017?
1) SBI 2) Union Bank of India
3) Syndicate Bank 4) Bank of India
5) Kotak Mahindra Bank

16. HDFC Realty and HDFC Developers acquired by .... for Rs.357 crore
1) UBER 2) Paytm 3) Quikr
4) OLA 5) Amazon

17. Finance Minister on 7 December 2017 said that FDRI Bill protects the rights of depositors of the banks. In this context, FRDI Bill stands for ....
1) Financial Resolution and Deposit Insurance Bill
2) Financial Revolution and Deposit Insurance Bill
3) Financial Resolution and Deposit Investigation Bill
4) Fund Resolution and Deposit Insurance Bill
5) Financial Reduction and Deposit Insurance Bill

18. Bhavantar Bhugtan Yojana (Price deficit financing scheme) launched by which state?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Bihar 4) Arunachal Pradesh 5) Goa

19. In Bhavantar Bhugtan Yojana, Madhya Pradesh government would pay the farmers the difference between modal rate (the average prices in major mandis) and the MSP for the kharif crops if the latter prices could not be fetched by them. In this context, MSP stands for ....
1) Minimum Slow Price
2) Model Support Price
3) Minimum Standard Price
4) Minimum Support Price
5) Maximum Support Price

20. National Investment and Infrastructure Fund (NIIF) inks pact worth .... with Abu Dhabi Investment Authority
1) $2 billion 2) $1.5 billion 3) $3 billion
4) $1 billion 5) $1 million

21. NIIF is a fund created by the Government of India for enhancing infrastructure financing in the country. Present CEO of NIIF is.......?
1) Rajiv Dhar 2) Srinivas Jain
3) Subramanayam Amara 4) Sujoy Bose
5) Saurabh Jain

22. USA central bank raised the bench mark interest rate to 1.25 % - 1.5 % recently. Present chair person of the US Federal Reserve is.......
1) Janet Yellen 2) Jim-Yong-Kim
3) Christine Lagarde 4) Suma Chakrabarti
5) Werner Hoyer

23. The deadline for linking Aadhaar with financial investments/ instruments extended till ....
1) March 1, 2018 2) January 31, 2018
3) December 31, 2018 4) April 30, 2018
5) March 31, 2018

24. Which among the following became the first-ever broking arm of a bank to take membership of a commodity exchange by registering itself with NCDEX on 4 December 2017?
1) HDFC Securities
2) Kotak Mahindra Securities
3) Axis Securities 4) ICICI Securities
5) SBI Securities

25. National Commodity & Derivatives Exchange Limited (NCDEX) is an online multi commodity exchange. It was incorporated in ....
1) 2000 2) 1999 3) 2010 4) 2003 5) 2012

26. Where is the headquarters of NCDEX?
1) Delhi 2) Pune 3) Mumbai
4) Kolkata 5) Hyderabad

27. Present CEO of NCDEX is ....
1) Samir Shah 2) Sujay Bose
3) T.S.Vijayan 4) Santosh Kumar Gangwar
5) Arun Jaitley

28. Punch line of NCDEX is ....
1) Pragati Ka Solid Exchange
2) Experience The New
3) The edge is Efficiency
4) Stock of the Nation
5) Reap The Opportunity

29. Government of India engaged which bank to enable online payments at 470 mandis integrated with national portal of electronic National Agriculture Market (e-NAM)?
1) HDFC bank 2) ICICI bank
3) United bank of India 4) Yes bank
5) Bank of Baroda

30. World Bank and .... releases the Financial Sector Assessment (FSA) and Financial System Stability Assessment (FSSA) respectively.
1) AIIB 2) ADB 3) IMF
4) NDB 5) US Federal Bank

31. Union Government on 30 October 2017 set up Alternative Mechanism panel, to consider and oversee mergers among the country's 21 state-run banks. The panel headed by ....
1) Arun Jaitley 2) Urjith Patel
3) P. Radhakrishnan 4) Shiv Pratap Shukla
5) Rajiv Shukla

32. Which committee in 1991 recommended that the actual numbers of public sector banks need to be reduced?
1) Y.V.Reddy 2) Raja Challiah
3) M. Narasimham 4) Bimal Jalan
5) Manmohan Singh

33. In 2014, which committee suggested that government either merge or privatize state-owned banks?
1) Chidambaram 2) Rangarajan
3) Usha Thorat 4) P.J.Nayak
5) Syamala Gopinath

34. Which Bank merged with Kotak Mahindra Bank in 2014?
1) ICICI Bank 2) Axis Bank
3) ING Vysya 4) Indus Ind Bank
5) Karnataka Bank Limited

35. In 2010, which Associate of SBI merged with SBI?
1) State Bank of Hyderabad
2) State Bank of Mysore
3) State Bank of Patiala
4) State Bank of Indore
5) State Bank of Bikaner and Jaipur

36. State Bank of Saurashtra merged with which Bank in 2008?
1) Bank of Baroda 2) Bank of Saurashtra
3) ICICI Bank 4) SBI
5) Union Bank of India

37. RBI has discretionary powers to approve the voluntary amalgamation of two banking companies under the provisions of .... of the Banking Regulation Act, 1949.
1) Section 32A 2) Section 14A
3) Section 44A 4) Section 34A
5) Section 4A

Answers

1-1	11-3	21-4	31-1
2-1	12-4	22-1	32-3
3-5	13-3	23-5	33-4
4-5	14-3	24-3	34-3
5-3	15-3	25-4	35-4
6-5	16-3	26-3	36-4
7-2	17-1	27-1	37-3
8-3	18-2	28-1	
9-4	19-4	29-2	
10-3	20-4	30-3	

టీఆర్‌టీ-2017

ENGLISH METHODOLOGY

Teaching is a continuous process. In the process of teaching and learning careful selection of a method or approach is significant. A good teacher always in search of a good method or approach for his/her successful teaching. In fact the selection of a right method or approach paves the way for efficient learning.

ప్రతిభ

Oral fluency is the hall mark of...?

METHODS OF TEACHING ENGLISH APPROACHES, METHODS AND TECHNIQUES

'A language teaching method is a single set of procedures which teachers are to follow in the class room. Methods are usually based on a set of beliefs about the nature of language and learning.'

- DAVID NUNAN (2003)

There are variety of terms which are sometimes used interchangeably in the same sense. Method, approach and technique are the terms that have created a lot of confusion in the minds of teachers of language. It is worthwhile to define these terms before the discussion of different methods, approaches and techniques can be taken up.



Writer:
Sk. Rahamatulla
Subject Expert

DIRECT METHOD

'A language could best be taught By using it actively in the class room' -Franke

METHOD

1. An overall procedure for an orderly presentation of language material.
2. Concerned with 'How to teach'?
3. Involves selection, grading, presentation and repetition of instructional material.

Eg: GT Method, Direct Method, Bilingual Method.

APPROACH

1. Refers to the nature of language.
2. It is axiomatic
3. Needs no support to justify its effectiveness.
4. States a point of view or philosophy or an assumption.

Eg: Structural Approach, Communicative Approach

TECHNIQUE

1. Refers to a class room device, a trick or strategy to achieve the objective of teaching.
2. It is implementational.

Eg: Using flash cards, Using substitution tables, Language games etc

METHODS OF TEACHING ENGLISH

GT- METHOD

★ This method was mainly advocated by the German scholars Johann Seidenstucker, Karl Plotz, HS OllenDorf and Johann Meidienger

★ Grammar is believed to be the starting point of instruction

Characteristic features:

★ Also known as Classical method/ Prussian method (USA).

★ Foreign phraseology can be learnt through translation.

★ Word-for word translation is the focus.

★ Vocabulary is taught through bilingual list.

★ Grammar is taught deductively (Rules first-Examples next).

★ Structures of English are learnt by comparing and contrasting with that of mother tongue.

★ Priority is given to accuracy and completeness of sentences.

Advantages:

★ Establishes a bond between foreign phraseology (new ideas) and mother tongue (old ideas). Proceeds from known to unknown.

★ Not required by the teacher to use sophisticated or extensive A.V.Aids.

★ Rapid expansion of vocabulary is possible.

Limitations:

✪ Literal translation (word for word translation) ruins the sense and sometimes becomes ridiculous.

✪ Natural order of language learning (LSRW) is not followed. The teacher takes up reading first followed by writing.

✪ No scope for the students to learn English quickly, the mother tongue influence becomes the hurdle.

✪ Oral practice is neglected.

Characteristic features:

★ Establishes a direct bond between word, idea and experience.

★ Translation in every form is banished from the class room.

★ Attaing oral fluency (speech training) is the prime focus.

★ Vocabulary is taught by means of objects/ natural context.

★ Grammar is taught inductively (Examples first Rules-next)

★ Unit of teaching is a sentence.

★ Extensive use of AV aids.

Advantages:

★ Makes the pupils think in English.

★ Cramming of words is discouraged (memorisation).

★ An English atmosphere is created in the class room.

Limitations:

✪ Concentrates on oral aspect of language learning and ignores reading and writing.

✪ Laborious method as it needs lot of preparation by the teacher.

✪ Complete banishment of use of M.T is not possible.

✪ According to Thomson & Wyatt we cannot for bid the child to think in his mother tongue.

✪ Expensive method as it needs lot of AV Aids.

Bilingual method

★ Invented by Professor C.J. Dodson of Wales University.

★ Mother tongue is used to activate the target language by the teacher.

★ A mid way approach between GT- Method and Direct Method.

Characteristic Features:

★ Mother tongue equivalents of English words are told to the class.

★ Rules of grammar are not taught separately.

★ Word for word translation is not done by the teacher. When the meaning of a word is difficult to explain it is translated into mother tongue.

★ The use of mother tongue is made only at the initial stages. This practice is dropped as soon as students develop sufficient vocabulary of foreign language.

★ Sentence is the unit of teaching.

Advantages:

★ Less expensive than direct method.

★ Not necessary to use costly aids.

★ Easy for the language teacher to deal with a heterogeneous class.

Limitations:

✪ Careless handling of this method would end up as GT method.

✪ May be suitable for adult learners.

✪ Students are likely to develop an undesirable habit of language mix ups that may last long.

Dr. West's New Method

'Learning to read a language is by far The shortest road to speak and write it.'

- Dr.West

★ This method is also known as Reading method or Text Book method.

★ Dr. M.P.West, the former Director of Education and Principal of Training College in Bengal in Pre Independent India was the propounder of this method.

★ Dr.West says 'the bilingual child does not so much need to speak his second language (English) but rather to read it.'

Characteristic features:

★ A revolt against Direct method.

★ As there are more chances of hearing in correct English for the Indian students, this method therefore envisages emphasis on 'Reading skills'.

★ It gives due importance to Text Books and Readers.

★ Permits the use of mother tongue wherever necessary.

★ Dr.West laid emphasis on silent Reading.

Advantages:

★ Reading helps to make the writing easy.

★ It helps to increase the vocabulary of the students.

★ This method is economical in terms of time and money.

Limitations:

✪ Dr.West's notion that ability to read should be developed before developing the ability to speak does not seem sound because reading has some inner speech in it.

✪ Emphasis on reading rather than speech is against the Psychological principle that we always learn a new language by first speaking it.

TOTAL PHYSICAL RESPONSE

★ Total Physical Response is established by James Asher, an experimental Psychologist.

★ Listening comprehension plays a vital role in language learning.

Characteristic features:

★ Learners learn by doing things.

★ Imperative drills (command) make the learners to acquire the language.

★ This method believes in the fact that children develop Listening competence before they gain speech and expression.

★ This method believes in the Psychological principle advocated by Jean Piaget who holds that child acquires language through motor movement.

★ Grammar is taught inductively.

Advantages:

★ Practice in the target language makes young children speak. Adhering to instructions (following commands) paves the way to acquire the target language.

★ Learning is made permanent as it is experienced.

★ It is more enjoyable and less stressful.

Limitations:

✪ The whole of language cannot be taught through commands.

✪ It is difficult to teach Reading and writing skills through TPR.

MODEL QUESTIONS

1. Oral fluency is the hall mark of ....
1) GT method 2) Direct method
3) Bilingual method 4) Dr.West's method

2. 'Imperative drills in the class room'- is the chief tenet of ....
1) Direct method 2) Reading method
3) Prussian method 4) TPR

3. The learners cannot be confident in speech in the target language when the teacher seeks to adopt ....
1) GT method 2) Direct method
3) TPR 4) Bilingual method

4. To make students speak and write fluently and accurately in the target language is the basic idea of ....
1) Bilingual method 2) Direct method
3) GT method 4) Reading method

5. A reaction to GT method is ....
1) TPR 2) Bilingual method
3) Prussian method 4) Direct method

6. 'Learning to read a language is by far the shortest road to speak and write' applies to ....
1) Dr.West's New method 2) TPR
3) Direct method 4) GT method

7. The restricted use of M.T by the teacher is the principle of ....
1) GT method 2) Prussian method
3) Bilingual method 4) Reading method

8. Use of bilingual lists to teach vocabulary prevails in ....
1) Reform method
2) Prussian method
3) Text Book Method
4) Total Physical method

Answers

1-2 2-4 3-1 4-2 5-4 6-1 7-3 8-2



అనగనగా ఓ ఊరుంది... అక్కడంతా బోలెడు వజ్రాలు.... ఎన్నంటే టన్నులకు టన్నులు... ఏ గోడ చూసినా వజ్రాలే... ఏ గుంజ చూసినా అవే... అయితే వాటిని ఎవ్వరూ తియ్యరు... అస్సలు పట్టించుకోరు... ఎందుకో? ఏంటో?

తళుకుల్ బెళుకుల్... ఊరంతా వజ్రాల్!

ఎక్కడైనా వజ్రాలు దొరుకుతాయంటే అంతా వెళ్లి గబగబా ఏరేసుకుందాం అనుకుంటాం. అయితే ఓ చిన్న టౌనుంది. ఎక్కడంటే జర్మనీలో. చూస్తే మామూలు టౌనుల్లానే ఉంటుంది ఇదీనూ. ఇక్కడ బోలెడన్ని వజ్రాలుంటాయి. ఎన్నంటే ఏకంగా 72,000 టన్నుల వరకూనట. అయినా చిత్రంగా వాటిని ఎవ్వరూ పట్టించుకోరు.

■ ఈ ఊరి పేరు నోర్డ్‌లింగన్. వజ్రాల్ని పొదుముకున్న టౌననీ దీన్ని పిలుస్తారు. ఇక్కడుండే గోడలు, దుమ్ము... ఇలా అన్ని చోట్లా వజ్రాలు నిక్షిప్తమై ఉంటాయి. కావాలని ఎవరూ వీటినిలా నిక్షిప్తం చెయ్యలేదు.

■ తొమ్మిదో శతాబ్దానికి ముందు నుంచే ఇక్కడ నివాసాలు ఉన్నాయి. అయితే అందుకు పూర్వం ఇక్కడ ఒక అగ్నిపర్వత బిలం ఉండేది. 15 మిలియన్ సంవత్సరాల క్రితం ఇక్కడో గ్రహ శకలం వచ్చి భూమిని బోలెడు ఒత్తిడితో ఢీకొంది.

■ దీంతో అక్కడ రసాయన సమ్మేళనాలు జరిగి చాలానే ఖనిజాలు పుట్టాయి. వీటిల్లో వజ్రాలూ ఉన్నాయి. అయితే అవి మైక్రోస్కోప్‌లో పెట్టి చూస్తే గాని కనిపించనంత బుల్లి బుల్లి రేణువుల్లా ఉంటాయి. ఇక్కడి దుమ్ముల్లో కలిసిపోయి ఉంటాయి.

■ కనీసం కంటికి కనిపిస్తే వాటిని మనం ఆభరణాల్లోనో, మరో విధంగానో వాడుకుంటాం. కానీ రేణువుల్లా కంటికి కనిపించకుండా ఉండే వాటిని ఏం చేసుకుంటాం. అందుకే వాటికి మార్కెట్ విలువా అంతంత మాత్రమే.

■ అందుకే వీటిని ఇక్కడ ఎవ్వరూ పట్టించుకోరన్నమాట. అయితే రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జర్మనీలో భీకర వాతావరణం ఉండేది. ఎప్పుడూ యుద్ధాలు జరుగుతుండేవి. ఈ ఊరిని రక్షించుకునేందుకు ఇక్కడి వారు ఆ పక్క పక్కన దొరికే ఇసుక, మట్టిని ఉపయోగించి గోడలు కట్టుకున్నారు. దానితోనే ఇక్కడ కొన్ని ఇళ్లు కూడా కట్టుకున్నారు.

■ సూర్యరశ్మి ఎప్పుడైనా ఏటవాలుగా ఆ గోడలపై పడితే వజ్రాలు ధగధగమని మెరుస్తూ మనకు కనిపిస్తాయి తప్ప ఒట్టిగా అయితే అవి కనే కనిపించవు.

■ ఇక్కడి అగ్ని పర్వత బిలం దాదాపుగా 25 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉండేదట. దీంతో ఆ చోటంతా ఇలా చిన్న రేణువుల్లాంటి వజ్రాలు నిక్షిప్తమయ్యాయట.

■ ఈ వివరాలన్నీ తెలిపేలా ఇక్కడ ఒక మ్యూజియం కూడా ఉంది. పేరు రైస్ క్రేటర్ మ్యూజియం. ఆ అగ్ని పర్వతం పేరు మీదే దీనికీ పేరు పెట్టారు.

■ దీంతో ఈ చిత్రమైన ఊరుని, మ్యూజియంని చూడటానికి ఇక్కడికి ఏటా బోలెడు మంది పర్యాటకులు వస్తుంటారు. తమాషాగా ఉన్న ఈ వివరాలన్నీ వినడానికైతే భలేగా ఉన్నాయి కదూ!



■ వజ్రాలు చిన్న చిన్న రాళ్లలా కాకుండా ఇలా రేణువుల్లా ఎందుకు మారిపోయాయబ్బా? అని ఎవ్వరికైనా సందేహం కలుగుతుంది కదూ! అంతకు ముందు ఇక్కడ గ్రహశకలం పడటం వల్ల పుట్టిన ఒత్తిడికే ఇవిలా రేణువుల్లా మారిపోయాయని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి.

హాయ్! బుజ్జీ!!

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Bomb - బామ్

Climb - క్లైమ్

ఆణిముత్యం

శక్తి అనేది డబ్బులో లేదు, మంచితనం, పవిత్రతల్లో ఉంటుంది

- స్వామి వివేకానంద

కథ: చిటపట చినుకులు!

పిల్లగాలి తెమ్మెరొకటి రాలడానికి సిద్ధంగా ఉన్న వాన చినుకుతో కబుర్లకు దిగింది. మబ్బులోని ఆ చినుకు దిగాలుగా ఉంది. కారణమడిగిన గాలితో 'ఎక్కడ రాలతానో, నా బతుకేంకానుందో' అంది దిగులుగా. 'చక్కగా మట్టిలోనో, చెరువులోనో పడతావంతేగా' అంది గాలి.

'అంటే పురుగులు, క్రిములు ఉండే మట్టిలోకో, నాచు నిండిన చెరువులోకో పడి పతనం కావాలా నేను?' అంది చినుకు ఏడుపు ముఖంతో.

'పోనీ ఏ వేడి పదార్థంపైనో పడి ఆవిరవుదువుగానీలే' అంది గాలి ఓదార్పుగా. 'అంటే పుట్టి క్షణం గడవకముందే బతుకు కడతేరిపోతుందా?' అంది చినుకు గాభరాగా.



'ఏమో! ముత్యపు చిప్పలో పడే అదృష్టం పొందుతావేమో దిగులెందుకు' అంది గాలి.

'అంటే నింగిలో స్వేచ్ఛగా విహరించిన నన్ను చిప్పలోను, తర్వాత నగలో పొదిగి బంధీగా పడి ఉండమనా?' అంది చినుకు ఉక్రోషంగా. దాని దిగులును పోగొట్టే ఆఖరి ప్రయత్నంగా గాలి 'పోనీ తళతళమంటూ స్వచ్ఛంగా తామరాకు మీద నిల్చుందువులే' అంది.

'ఛీ.. నిలిచి ఉన్న ఆకునైనా తాకలేని బతుకూ ఓ బతుకేనా?' అంది చినుకు చీదరింపుగా.

సంతోషమే లేని ఆ చినుకు ధోరణికి గాలి నిట్టూర్చింది. పక్కకు చూసింది. ఎంతో కుతూహలంతో నేలను తాకాలని తహతహలాడుతోంది ఓ చినుకు. దాని ముఖమంతా ఉత్సాహం పరుచుకుని ఉంది. ఆశ్చర్యంతో దాన్ని పలకరించింది గాలి.

'నీకు మట్టిలో కలిసిపోతానని భయం లేదా?' అడిగింది.

'ఎందుకూ! అప్పుడు నేను మట్టిలో ఖనిజ లవణాల్ని కరిగించుకుంటాను. చెట్లు నన్ను పీల్చుకోగానే వాటిని అందించగలను. ఎంత మంచి అవకాశం' అంది చినుకు కులాసాగా.

'మరి ఏ వేడి వస్తువుపైనో పడి వెంటనే ఆవిరైపోతే' అంది గాలి.

'మరీ మంచిది. మళ్లీ నింగిలోకి ప్రయాణం. మబ్బు తునకలో భాగంగా స్వేచ్ఛా విహారం' అంది చినుకు తేలిగ్గా.

'ముత్యపు చిప్పలో పడి ముత్యమైపోతావేమో, నింగికెగిరే అవకాశం లేకుండా' అంది గాలి జాలిగా.

'ఆహా! ఎంత భాగ్యం. అప్పుడే కదా. జన్మకు సార్థకత. శాశ్వతత్వం' అంది చినుకు మురిసిపోతూ.

'తామరాకుపై నిలుస్తావనిపిస్తోంది నాకు' అంది గాలి చివరిగా.


'ఎంత చల్లని మాట చెప్పావ్. స్వచ్ఛతను కోల్పోని సంతోషపు బతుకు అప్పుడు' అంది చినుకు చలాకీగా.

ఆ ఆలోచనా ధోరణికి ముగ్ధురాలైంది గాలి. 'ఒకే మబ్బులో పుట్టిన రెండు చినుకులకీ ఎంత తేడా ఉంది? ఆనందమో, విచారమో... మన బతుకు తీరు తేల్చేది మన ఆలోచన విధానమే కదా' అనుకుంది గాలి.

- గుడిపూడి రాధికారాణి


నీడేది?

మొదటి బొమ్మ నీడను పట్టుకోండి



సబ్జెక్ట్ ల్యాబ్ - గణితం

బొమ్మలు, అంకెలు, గుర్తుల్ని బట్టి లెక్క చేయగలరా?



జవాబులు: **స్కూల్ సవాల్:** 1. జాన్ లోగీ బెయిర్డ్ 2. సహారా ఎడారి 3. మైకేల్ ఫారడే **నీడేది:** 2 **సబ్జెక్ట్ ల్యాబ్- గణితం:** 22 (నీలం గ్లాసు-8, పసుపు గ్లాసు-20, ఎర్ర గ్లాసు-10)

కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?

స్కూల్ సవాల్

1. కలర్‌టీవీని కనిపెట్టిందెవరు?
2. ప్రపంచంలో అతి పెద్ద ఎడారి?
3. డైనమోని కనిపెట్టిందెవరు?



- **డీఎస్ రాజేష్,** పదో తరగతి, ఎస్‌కేఆర్ఇఎమ్ స్కూల్, గోరంట్ల, అనంతపురం జిల్లా

'ప్రధాని వెంటే దేశ ప్రజలు'

సిద్దిపేట అర్బన్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళుతున్నారని భాజపా జాతీయ కార్యదర్శి కైలాస్ విజయ్ వర్గీయ అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో మంగళవారం పార్టీ బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సాహసోపేత నిర్ణయాలతో మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారన్నారు. జీఎస్టీ, పెద్దనోట్ల రద్దు ప్రజలకు ఎంతగానో మేలు చేశాయని పేర్కొన్నారు. ఉగ్రవాదులను మట్టుబెట్టడంలోనూ తమ ప్రభుత్వం ముందుందన్నారు. తలాక్ చట్టంతో సుమారు 8 కోట్ల ముస్లిం మహిళలకు మేలు చేకూరుతుందన్నారు. తెలంగాణలో మౌలిక వసతుల కల్పనకు పెద్దఎత్తున నిధులు కేటాయించి విడుదల చేస్తున్నారన్నారు. పేదల కోసం రేషన్, రాష్ట్రంలో గొర్రెల యూనిట్ల పంపిణీ, రహదారుల నిర్మాణానికి నిధులు వెచ్చించారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణలోనూ పార్టీ మరింత పుంజుకుని అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, మాజీ ఎంపీ జంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నరోత్తంరెడ్డి, సీనియర్ నాయకులు రామచందర్‌రావు, రాజయ్య, విద్యాసాగర్, జనార్దన్, మోహన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్, లింగారెడ్డి, యాదగిరి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న భాజపా జాతీయ కార్యదర్శి కైలాస్ విజయ్

సమన్వయంతో పని చేద్దాం

సిద్దిపేట టౌన్: సిద్దిపేట, జనగామ జిల్లాల మహిళా, శిశు సంక్షేమ రీజనల్ ఆర్గనైజర్ బూర విజయను జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం, బాలల సంరక్షణ అధికారి భాస్కర్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమన్వయంతో పని చేసి ఉత్తమంగా నిలవాలని కోరారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి సమష్టిగా కృషి చేయాలన్నారు. అధికారులు జహీర్, ఇంద్రారెడ్డి, నిర్మల, సరిత, నాగయ్య తదితరులు ఉన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఏ నక్షత్రంవారు ఏయే వ్యాపారాలు చేస్తే లాభదాయకం...?, మానసిక ప్రశాంతతకు వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆదిత్య 369 (బాలకృష్ణ, మోహిని).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': మసాలా వంటలు 'చింతకాయ చికెన్', 'గ్రీన్ మసాలా ఫిష్', కారం కారంగా "పొటాటో ఎగ్‌ఆమ్లెట్', చెఫ్స్ స్పెషల్ 'ఆవకాయ మటన్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మహాతల్లి రిపీట్
01:15 ఫ్రూట్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
10:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు
10:15 పిట్టగోడ
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్2 (ఉ. 6:00, రా. 11:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా. 6:00, రా. 10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 6:30, రా. 10:00)
- ★ అమృతం: సూపర్ ఎగ్స్ (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (ఉ. 9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (మ. 2:00, రా. 7:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (ఉ. 10:00)
- ★ సుఖజీవనం (మ. 2:30, రా. 9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (ఉ. 10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (మ. 3:00, రా. 9:00)
- ★ డా. ఈటీవి: మధుమేహం (ఉ. 11:00)
- ★ డా. ఈటీవి: ENT (ఉ. 11:15)
- ★ డా. ఈటీవి: క్యాన్సర్ కేర్ (మ. 3:30, రా. 7:30)
- ★ డా. ఈటీవి: దంత సంరక్షణ (మ. 3:45, రా. 7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: గృహప్రవేశం (మోహన్‌బాబు, జయసుధ) 10-00: మార్నింగ్ షో: విచిత్ర వివాహం (గుమ్మడి, భానుమతి)

మధ్యాహ్నం: 1-00: మాట్నీ: రాజేంద్రుడు–గజేంద్రుడు (రాజేంద్రప్రసాద్, సౌందర్య)

సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: మొగుడుగారు (వినోద్‌కుమార్, రోజా)

రాత్రి: 7-00: ఫస్ట్ షో: అదృష్టవంతులు (ఏఎన్నార్, జయలలిత) 10-00: సెకండ్ షో: మంచుపల్లకీ (చిరంజీవి, సుహాసిని).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్ప్రౌట్స్ చపాతీ ఛాట్ & గోధుమగడ్డి పుట్టగొడుగుల ఉప్మా, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - రాగి అండ్ ఓట్స్ ఇడ్లీ, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - అల్లం స్మూతీ, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - ఉసిరి కొబ్బరికాయ అన్నం & గుమ్మడికాయ దప్పలం, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మసాలా ఎనగ్గై, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - టూటీ ఫ్రూటీ కేక్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - వెజిటబుల్ జ్యూస్ పిప్పి తో రోటి, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - వేరుశెనగ బఠానీల ఛాట్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - కొలంబి పాపిటో టెట్రాలో & శాలి బోటి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) పచ్చి కందుల చికెన్ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - చాకో చిప్ కుకీస్ & పొటాటో స్ట్రిప్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "ఛోటా షెఫ్" - మసాలా బఠానీ, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - స్ట్రాబెర్రీ జెల్లీ & స్పైసీ మింట్ యోగర్ట్, మ.3.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, గొల్లపూడి, విజయవాడ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం 03-30 తీర్థయాత్ర: శ్రీ అయ్యప్పస్వామి ఆలయం, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 వాణిజ్య కార్యక్రమం, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీసంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 03-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 శ్రీకృష్ణ ఆలయదర్శిని, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం (ప్రణయకాల ఉత్సవం - తిరుమల), 05-00 లైవ్ ప్రణయకాల ఉత్సవం - తిరుమల, 06-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల, 06-30 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - ప్రసన్న సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీలలితాసహస్రం, 06-30 హనుమాన్‌చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీకనకధారాస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 09-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీకనకధారాస్తోత్రం, 5-30 హనుమాన్‌చాలీసా, 6-00 శ్రీలలితాసహస్రం, 7-00 భక్తివిశేషాలు, 7-30 అమృతకలశం, 8-00 అయ్యప్ప పడిపూజ, 08-30 శ్రీమద్భగవద్గీత, 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

జీ తెలుగు — ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: సైనికుడు, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ రీరన్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 రారండోయ్ వేడుకచేద్దాం (రిపీట్).

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: అతడు, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 దసర వచ్చిందయ్య (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 టెలీషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: పెళ్లిచేసుకుందాం, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆర్య, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జైజై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక- డబుల్ డోస్, 10-30 సినిమా: నేనున్నాను.

HBO — ఉదయం: 06-00 మ్యూనిక్, 08-47 ది ఎకౌంటెంట్, 11-00 ట్రాన్స్‌ఫార్మర్స్: డార్క్ ఆఫ్ ది మూన్, **మధ్యాహ్నం:** 01-47 టవర్ ఆఫ్ డెత్, 03-25 బీతోవెన్, **సాయంత్రం:** 05-01 ఐరన్ మ్యాన్, **రాత్రి:** 07-12 ది టుక్సెడో.

సమస్యాత్మక భూముల్లో వరి సాగు

రబీ సీజన్‌లో బావులు, బోర్ల కింద సాగుచేసే వరిపైరు చౌడు ఉన్న భూముల్లో సరిగా నిలదొక్కుకోలేక ఎర్రబడి ఎదుగుదల లోపిస్తుంది. ఇలాంటి భూముల్లో వరి నాటుకు ముందు సరైన మెలకువలు పాటిస్తే సమస్యను అధిగమించి మంచి దిగుబడులు పొందవచ్చని కేవీకే శాస్త్రవేత్త టి.యాదగిరిరెడ్డి సూచించారు.



మెలకువలు: ఈ భూముల్లో నీరు ఇంకే స్వభావం తక్కువ కాబట్టి పొలం చుట్టూ మురుగునీరు వెళ్లడానికి కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. మట్టిపరీక్ష చేయించి అవసరం మేరకు జిప్సం వాడాలి. సున్నం పాలు ఎక్కువగా ఉంటే గంధకం వేసుకోవాలి. పచ్చిరొట్ట పైర్లు వేసి పూత సమయంలో నేలలో కలియదున్నాలి. రబీలో అవకాశం లేని చోట కంపోస్టు ఎరువులు వేసుకోవాలి. లేదా పశువుల ఎరువు ఉంటే ఎక్కువగా వేసుకోవచ్చు. భూమిని ఎక్కువగా దమ్ము చేయకూడదు. ఎక్కువ సార్లు దమ్ముచేస్తే పొలం బుడుగెత్తి మొక్కలు సరిగా నిలదొక్కుకోలేవు. ముదురు నారు నాటుకోవాలి. దగ్గర దగ్గరగా నాటుకోవాలి. కుదురుకు కనీసం 4 మొక్కలు నాటుకోవాలి. మొక్క తొలిదశలో, పొట్ట దశలో లవణాల వల్ల వరి మొక్కలకు హాని కలుగుతుంది కాబట్టి నీరు ఎక్కువగా పెట్టాలి. అప్పుడప్పుడు పాత నీరు తీసేస్తూ కొత్త నీరు పెట్టాలి. చెరకు కర్మాగారాల నుంచి వ్యర్థ పదార్థాలను తెచ్చి జిప్సమ్‌కు బదులుగా వాడుకోవచ్చు. ఎకరాకు 1 టన్ను ప్రెస్‌మడ్‌ను వేసుకోవచ్చు. ఈ భూమిలో జింక్ లోపం బాగా కన్పిస్తుంది. కాబట్టి ఎకరానికి 20 నుంచి 40 కిలోల జింకు సల్ఫేట్ వేసుకోవాలి. పైపాటుగా పైరుపై జింక్‌లోపం గమనిస్తే లీటరు నీటికి 2 గ్రాముల జింక్‌సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకుని జింక్ లోపాన్ని నివారించుకోవచ్చు. భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువులు వాడాలి. భాస్వరం, సూపర్‌ఫాస్ఫేట్ రూపంలో వేయాలి. ఇందులో కాల్షియం, గంధకం ఉండి చౌడు విరగడానికి ఉపయోగపడుతుంది. పాలచౌడు నేలలైతే మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయకూడదు. రైతులు సమస్యాత్మక భూముల్లో సాగు చేసేటపుడు వరి రకాలను ఎంచుకోవడంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

వ్యాధి సోకిన జీవాలకు చికిత్స

జీవాలకు వ్యాధి సోకినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేకపోతే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందని సంగారెడ్డి జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ రామారావు రాథోడ్ తెలిపారు.

★ సన్న జీవాలకు వ్యాధిని తట్టుకునే శక్తి తక్కువ. అందుకే వ్యాధి సోకినట్లు అనుమానం వచ్చిన వెంటనే చికిత్స ప్రారంభించటం మంచిది. ఎంత త్వరగా చికిత్స ప్రారంభిస్తే అంత త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.

★ వ్యాధి సోకిన జీవాలను మంద నుండి వేరుచేసి ప్రత్యేకంగా చికిత్స చేయాలి. మందతో పంపించటం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. వ్యాధి ముదిరితే చికిత్స కష్టంగా మారుతుంది.

★ వ్యాధి సోకినప్పుడు యాంటిబయాటిక్ ఇంజక్షన్లు వైద్యుల సలహా ప్రకారం వాడాలి.

★ జ్వరం తగ్గటానికి పారాసిటమాల్ ఇంజక్షన్లు, నొప్పులు, వాపులు తగ్గటానికి తగిన మందులు వాడాలి.



★ నీరసం, ఆకలిలేమి తగ్గటానికి, మేత మేయటానికి బీ-కాంప్లెక్స్, లివర్‌కు సంబంధించిన ఇంజక్షన్లు వాడితే ప్రయోజనం ఉంటుంది.

★ డీహైడ్రేషన్ తగ్గటానికి డెక్ట్రోజ్ సెలైన్ రక్తనాళాల్లోకి ఎక్కించాలి.

★ నోటిపుండ్లను 1 శాతం పొటాషియం పర్మాంగనేటు ద్రావణంతో శుభ్రంచేసి, జింక్ ఆక్సైడ్ ఆయింట్‌మెంట్ పూయాలి. ముఖంపైన, కాళ్లపైన పుండ్లకు ఈగ, దోమలు వాలకుండా వేపనూనె వంటివి వాడాలి.

★ జీవాలు వ్యాధులకు గురయినప్పుడు మేత మేయక నీరసంతో చనిపోతుంటాయి. ఈ జీవాల సంరక్షణపై ప్రత్యేకదృష్టి సారించకపోతే ఇబ్బందులు తలెత్తుతాయి. రాగి, జొన్న జావ లేదా అరటిపళ్లు తినిపించాలి. అందులో చిటికెడుఉప్పు, కొద్దిగా బెల్లంకలిపి ఇవ్వాలి. నమిలేందుకు వేపాకు లేత కొమ్మలు అందుబాటులో ఉంచాలి. విరేచనాలతో బాధపడుతూ, మరీ నీరసంగా ఉన్న జీవాలకు కొబ్బరి నీళ్లు తాగించాలి.

★ యాంటిబయాటిక్ మందుల్ని విచక్షణారహితంగా వాడకూడదు. యాంటిబయాటిక్ మందులను వాడటం ప్రారంభిస్తే 3-5 రోజుల పాటు వరుసగా వాడాలి. అలాకాకుండా మధ్యలో వేరే యాంటిబయాటిక్ వాడకూడదు.

★ పొటాషియం పర్మాంగనేటు ద్రావణాన్ని చిక్కగా తయారుచేసి వాడితేనే ప్రయోజనం ఉంటుందన్నది అపోహ మాత్రమే. ఎక్కువ మోతాదులో వాడితే దుష్ఫలితాలు ఉంటాయి.

– న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

శాలసిద్ధిలో వెనుకంజ

వివరాల నమోదులో తీవ్ర జాప్యం ● సత్వరం ఇవ్వకపోతే అభివృద్ధి నిధులు హుళక్కే



హవేలి ఘనపూర్‌లో ఉన్నత పాఠశాల

న్యూస్‌టుడే, మెదక్ కలెక్టరేట్

పాఠశాలల సమగ్ర సమాచారాన్ని అంతర్జాలంలో నమోదు చేసేందుకు చేపట్టిన శాలసిద్ధి కార్యక్రమంలో జిల్లా వెనుకబడింది. వివరాలను నమోదు చేయడంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జాప్యం చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. గత ఏడాది నవంబర్‌లో ప్రారంభమైన ఈ కార్యక్రమం డిసెంబర్ 31తేదీలోగా పూర్తిచేయాల్సి ఉంది. గడువు ముగిసినా ఇంకా పాఠశాలల సమాచారాన్ని నమోదు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు. కనీసం జనవరి 30వ తేదీలోగా పాఠశాలల వివరాలను కేంద్రానికి పంపితేనే వాటి అభివృద్ధికి నిధులు మంజూరయ్యే అవకాశం ఉంది. లేదంటే కేంద్రం నుంచి నిధులు రావడం కష్టమే. ఈ అంశంపై 'న్యూస్‌టుడే' కథనం.

పాఠశాలలకు అందిస్తున్న నిధులు ఏమేరకు సద్వినియోగం చేసుకుంటున్నారు. భవిష్యత్తులో ఎన్ని నిధులు కేటాయించాలనే విషయమై నిర్ణయం తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 'శాల సిద్ధి' అనే కొత్త విధానాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ఇందుకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల సమగ్ర సమాచారాన్ని అంతర్జాలంలో నమోదు చేయాల్సి ఉంటుంది. అందుకు గత నవంబర్‌లో ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. పాఠశాల స్థితిగతులను భౌతికంగా పరిశీలించి, భవనం పరిస్థితి ఎలా ఉంది?..మొత్తం ఎన్ని గదులు ఉన్నాయి.? అందులో ఎన్ని బాగున్నాయి? శిథిలావస్థలో ఉన్నవెన్ని? వంటగది పరిస్థితి. క్రీడా మైదానం ఎలా ఉంది? విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారు? విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫర్నిచర్ సరిపడా ఉందా అనే సమాచారంతో పాటు ప్రధానోపాధ్యాయుల తరగతి గది పర్యవేక్షణ ఎలా ఉంది. ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళికా రూపొందించారా? దాని ప్రకారం విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారా, సిలబస్ సకాలంలో పూర్తవుతోందా అనే అంశాలను పరిశీలించి అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇందుకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సైట్‌ను కేటాయించారు. నిర్దేశిత అంశాలకు సంబంధించిన సమాచారంతో పాటు పాఠశాలలో తరగతి గదులు శిథిలావస్థలో ఉంటే, వంటగది సదుపాయం లేకుండా ఆరుబయట వంటచేస్తుంటే, ఫర్నిచర్ కొరత ఉంటే సంబంధిత చిత్రాలను తీసి సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

జిల్లాలోని పాఠశాలలు:	1,100
వివరాలు అందజేసినవి:	538
నమోదు చేస్తున్నవి:	214
ఇప్పటివరకు ఇవ్వనివి:	348

నమోదులో అంతులేని జాప్యం..

శాలసిద్ధిలో వివరాలు నమోదు చేయడంలో ప్రధానోపాధ్యాయులు అంతులేని జాప్యం చేస్తున్నారు. జిల్లాలోని ఇరవై మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలు కలిపి 1,100 ఉన్నాయి. ఇందులో ఇప్పటి వరకు 538 పాఠశాలలు మాత్రమే తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఇంకా 348 పాఠశాలలు ఈ ప్రక్రియను ప్రారంభించక పోవడం గమనార్హం. మెదక్ మండలంలో 85 పాఠశాలలకు 39 వివరాలు సమర్పించగా, మరో 39 పాఠశాలలు ఈ ప్రకియను ప్రారంభించలేదు. ఏడు పాఠశాలలు వివరాలు నమోదు చేసే పనిలో ఉన్నాయి. చిలప్‌చెడ్ మండలంలో 34 పాఠశాలలకు కేవలం ఆరింటి వివరాలు మాత్రమే అందజేశారు. కౌడిపల్లి మండలంలో 68 పాఠశాలలకు ఇంకా 43 పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాలసిద్ధిలో నమోదు చేయాల్సి ఉంది. ఐదు రోజుల క్రితం వరకు వివరాలు నమోదు చేయడంలో రాష్ట్రంలో మెదక్ జిల్లా 24వ స్థానంలో ఉన్నట్లు సమాచారం.


వివరాలిస్తేనే నిధులు..

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కొరవడ్డాయనే అంశాన్ని దృష్టిలో పెట్టుకున్న కేంద్రం వాటిని బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే ఆయా పాఠశాలలకు సంబంధించి సమస్త సమాచారాన్ని సేకరించాలని భావిస్తోంది. ఆయా వివరాలు ఇస్తే ఏఏ పాఠశాలల్లో ఎలాంటి వనరులు ఉన్నాయి.. విద్యార్థులకు అవసరమైనవి ఉన్నాయా... లేదా .. ఉంటే ప్రస్తుతం వాటి పరిస్థితి ఏమిటి, ఉపాధ్యాయుల బోధన తీరు ఎలా ఉంది.. విద్యార్థుల చదువు పరిస్థితి ఏమిటీ అనే విషయాలను ఆరా తీస్తోంది. డిసెంబర్‌లోనే ఈప్రక్రియ పూర్తిచేయాల్సి ఉండగా, నమోదులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అంతర్జాలం సమస్యల కారణంగా జాప్యం జరుగుతోందని ప్రధానోపాధ్యాయులు వాపోతున్నారు.

జనవరి 10 వరకు గడువు పెంపు

– నాగేశ్వర్‌నాయక్, ఆర్వీఎం సెక్టోరియల్ అధికారి

శాలసిద్ధిలో పాఠశాలల వివరాలు నమోదు చేసేందుకు గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించారు. ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల వివరాల నమోదు నవంబర్ నుంచి ఉండగా, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలకు డిసెంబర్ 22 నుంచి వివరాలు నమోదు చేసేందుకు అవకాశం కల్పించాం. అయినా వివరాల నమోదులో జాప్యం నెలకొంది. గడువులోపు అన్ని పాఠశాలల వివరాలు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటాం.



శాలసిద్ధిలో జిల్లాలోని పాఠశాల నమోదు వివరాలు

ఈనాడు-ఈటీవీ తెలంగాణ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలో జనవరి 1 విజేతలు

1. జి.సరిత, మందమర్రి; 2. కె.స్వరూప, సెంటెనెరీ కాలనీ, పెద్దపల్లి; 3. కె.లావణ్య, నిజామాబాద్; 4. ఎస్.ఆకాంక్ష, నారాయణఖేడ్; 5. కె.కరుణ, హైదరాబాద్; 6. ఎం.నిరోష, మందమర్రి; 7. కె.వరలక్ష్మి, హైదరాబాద్, 8. ఎస్.సరస్వతి, గోపాల్‌పూర్; 9. ఎస్.స్రవంతి, భూపాలపల్లి; 10. స్వప్న, హన్మకొండ. విజేతల వివరాలను ఈనాడు డాట్ నెట్‌లో చూడవచ్చు.

జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి



పాలనాధికారికి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా అధికారులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని పాలనాధికారి భారతి హోళికెరి అధికారులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్‌లో ఆమె కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త పాలనాధికారి నగేశ్, డీఆర్వో రాములు, జిల్లా అధికారులు కోటాజీ, సుధాకర్, జ్యోతి పద్మ, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి,

లక్ష్మినారాయణ, జయరాజ్ పాలనాధికారికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాలనాధికారి మాట్లాడుతూ గత సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించడంలో జిల్లాలోని అధికారులు, ఉద్యోగులు కృషిచేశారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగులు భూ దస్త్రాల ప్రక్షాళనను విజయవంతంగా పూర్తిచేశారని అభినందించారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్యాంరావు, కార్యదర్శి నరేందర్, బాధ్యులు జెల్ల సుధాకర్, నాగరాజు గౌడ్, భట్టి రమేశ్, ప్రభాకర్ తదితరులు పాలనాధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

దైనందిని ఆవిష్కరణ

రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం రూపొందించిన దైనందినిని పాలనాధికారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మనోహన్ చక్రవర్తి, కార్యదర్శి మహేందర్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు మహేందర్, కోశాధికారి చరణ్‌సింగ్, తహసీల్దార్ యాదగిరి పాలనాధికారి, జేసీ, డీఆర్వోలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షులు కిషన్, కార్యదర్శి మహబూబ్, అసోసియేట్ అధ్యక్షులు తాజోద్దీన్, కోశాధికారి శ్రీహరి పాలనాధికారి భారతి హోళికెరి, జేసీ, డీఆర్వోలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కేంద్రం నిర్ణయంపై వైద్యుల ఆందోళన



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న వైద్యులు

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారతీయ వైద్యమండలి (ఎంసీఐ) స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్ కమిషన్ బిల్లును వ్యతిరేకిస్తూ మెదక్‌లో వైద్యులు ఆందోళన బాట పట్టారు. అత్యవసర సేవలు మినహా... ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉదయం ఆరుగంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు వైద్యసేవలను నిలిపివేశారు. ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట వైద్యులు నిరసన తెలిపారు. అనంతరం పాలనాధికారి భారతి హోళికెరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ మెదక్ శాఖ ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, కోశాధికారి నవీన్‌కుమార్ మాట్లాడుతూ ప్రతిపాదిత బిల్లులో వైద్యుల పాత్రను పరిమితం చేయడంపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర దేశాల్లో చదివి ఇక్కడకు వచ్చిన వారికి స్క్రీనింగ్ టెస్టు ఎత్తివేసి, ఇక్కడ కష్టపడి ఎంబీబీఎస్ చదివిన వారికి స్క్రీనింగ్ టెస్టు నిర్వహిస్తామనడాన్ని వారు ఖండించారు. ఆయుర్వేదం, యునాని, హోమియో వైద్యులు ఏడాది బ్రిడ్జి కోర్సు చేస్తే ఎంబీబీఎస్ వైద్యులతో సమానంగా పరిగణించాలన్న కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు రమణాచారి, మహేశ్ పాల్గొన్నారు.

వనదుర్గా మాతకు వేడుకగా పల్లకీ సేవ



పల్లకీ సేవలో వనదుర్గ

పాపన్నపేట, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు చేపట్టిన అనంతరం సాయంత్రం వేళ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు చేపట్టి ప్రతి పౌర్ణమి రోజు నిర్వహించే అమ్మవారి పల్లకీ సేవా కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగిన కార్యక్రమంలో భక్తులు, ఆలయ పాలకమండలి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలమానిని ఆవిష్కరణ

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: టీఎస్‌యూటీఎఫ్ 2018 కాలమానిని పాలనాధికారి భారతి హోళికెరి సంఘం నాయకులతో కలిసి మంగళవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీ నగేష్ సంఘం నాయకులు పద్మారావు, పోచయ్య, శీతల్‌సింగ్, భూషణం, రవీందర్‌రెడ్డి, వెంకటేష్, ఏశయ్య, తదితరులు ఉన్నారు.



ఆవిష్కరిస్తున్న పాలనాధికారి, తదితరులు

కౌడిపల్లి: జిల్లాలో ప్రముఖ ఆలయంగా వెలుగొందుతున్న కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులో వెలిసిన నల్లపోచమ్మ ఆలయానికి సంబంధించిన 2018 కాలమానిని మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కమిటీ ఛైర్మన్ చల్లా మల్లేశం, ధర్మకర్తలు నారాయణరెడ్డి, రమేశ్‌గుప్త, లింగంగౌడ్, కృష్ణగౌడ్, సంజీవ్, ఉమారాణి, వైస్ ఎంపీపీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నల్లపోచమ్మ ఆలయ కాలమానిని ఆవిష్కరిస్తూ..

నర్సాపూర్

గ్యాస్ సమాచారం

శివ్వంపేట, న్యూస్‌టుడే: స్థానిక వెంకటరమణ భారత్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని విని యోగదారులకు గ్యాస్ నమోదు చేసుకున్న 48 గంటల్లో సిలిండర్లు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. పంపిణీలో సమస్యలుంటే 08458-258777, 9908083334 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. సిలిండర్లు లీకైతే వెంటనే తీసుకొచ్చి మార్చుకోవాలన్నారు.

ఆడలేక..చతికిలపడుతూ..

న్యూస్‌టుడే, చిలప్‌చెడ్



ఆట స్థలం లేని చందూర్ ఉన్నత పాఠశాల



రత్నాపూర్ ఉన్నత పాఠశాలలో ఇలా ఆటలాడిల్సిందే..

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. అలాంటిది రేపటి పౌరులైన విద్యార్థులు ఆటలు ఆడలేక చతికిలపడిపోతున్నారు. ప్రభుత్వాలు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో కొన్ని బడుల్లో వ్యాయామోపాధ్యాయులు ఉన్నా సరైన వసతులు లేక ఆటలకు దూరం కావాల్సిన దుస్థితి. మరికొన్ని చోట్ల ఆడించే వారే లేకపోవడం గమనార్హం. ఎక్కడో ఓ చోట ఉపాధ్యాయులు శ్రమించి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నా ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం లభించక వారి శ్రమ వృథా అవుతోంది.

▲ ఖాళీగా వ్యాయామోపాధ్యాయ స్థానాలు

▲ కుంటుపడుతున్న క్రీడా భవిష్యత్తు

▲ ఆట స్థలాలు లేని వైనం

నియోజకవర్గంలో మొత్తం 60 వరకు పాఠశాలలు ఉండగా వాటిల్లో 33 పాఠశాలల్లో వ్యాయామోపాధ్యాయులు ఉన్నారు. చాలా చోట్ల సరైన మైదానాలు లేవు. ఉన్న చోట ప్రహరీలు లేక జీవాలు లోపలికి వచ్చేసి అపరిశుభ్రం చేస్తున్నాయి.

చిలప్‌చెడ్: మండలంలో కస్తూర్బాతో పాటు , ఆరు సర్కారు బడులు ఉన్నాయి. వాటిల్లో కేవలం కస్తూర్బా, చిట్కుల్ ఉన్నత పాఠశాలల్లో మాత్రమే వ్యాయామోపాధ్యాయులు ఉన్నారు. మిగతా వాటిల్లో ఆయా స్థానాలు ఖాళీగానే ఉన్నాయి. చందూర్, ఫైజాబాద్, సోమక్కపేట పాఠశాలల్లో ఆట స్థలాలు కరవయ్యాయి. దీంతో విద్యార్థుల్లో ఆటల్లో రాణించే నైపుణ్యం, పట్టుదల ఉన్నా వారిని వెన్నుతట్టి ప్రోత్సహించే వారు లేకుండా పోయారు.



చిట్కుల్‌లో ఆటలాడుతున్న విద్యార్థులు

కొల్చారం: మండలంలో 9 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. కొల్చారం, రంగంపేట పాఠశాలల్లో పీడీలు ఉన్నారు. ఎనగండ్ల, చిన్నఘనాపూర్, వరిగుంతం, పోతాన్‌శెట్టిపల్లి, అంసాన్‌పల్లి పాఠశాలల్లో ఆర్వీఎం తరఫున నియమించిన తాత్కాలిక ఉపాధ్యాయులే ఆటలు ఆడిస్తున్నారు. కొంగోడ్ ఉన్నత, కస్తూర్బా పాఠశాలల్లో మైదానాలు లేవు. గతేడాది రంగంపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారు.

కౌడిపల్లి: మండలవ్యాప్తంగా మొత్తం పది ఉన్నత పాఠశాలున్నాయి. మండల కేంద్రం కౌడిపల్లిలో పీడీ, వెల్మకన్నె, భుజిరంపేటలలో పీఈటీలు ఉన్నారు. రాయిలాపూర్, సలాబత్‌పూర్ పాఠశాలల్లో ఆర్వీఎం తరఫున తాత్కాలిక వ్యాయామోపాధ్యాయులు ఉన్నారు. మిగతా ఐదు చోట్ల స్థానాలు ఖాళీగానే ఉన్నాయి. ఉన్న పాఠశాలల్లో ఎక్కడా సరైన ఆటస్థలాలు అందుబాటులో లేకపోవడం గమనార్హం. దీంతో విద్యార్థులు క్రీడల్లో వెనుకబడుతున్నారు. పలు పాఠశాలల్లోని విద్యార్థులు కష్టపడి ముందుకు సాగుతున్నా సరైన సహకారం లేక విజయాలను సాధించలేకపోతున్నారు.

శివ్వంపేట: మండలంలో మొత్తం తొమ్మిది ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. శివ్వంపేట, గోమారం పాఠశాలల్లో పీడీలు, పిల్లుట్ల, రత్నాపూర్, దొంతి, కొంతాన్‌పల్లి గ్రామాల్లో పీఈటీలు ఉన్నారు. చండి, పాంబండ, చిన్నగొట్టిముక్ల, కస్తూర్బా, పెద్దగొట్టిముక్ల బడుల్లో ఆడించే వారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దాదాపు సగానికి పైగా పాఠశాలల్లో ఆట స్థలాలు లేవు.

వెల్దుర్తి: మండల పరిధిలో మొత్తం ఉన్నత పాఠశాలలు ఏడు వరకు ఉన్నాయి. వెల్దుర్తిలో పీడీ, మంగళ్‌పల్లి, కుకునూర్, బండపోసాన్‌పల్లి, మాసాయిపేట పాఠశాలల్లో పీఈటీలు ఉన్నారు. మానేపల్లి, కొత్లాపూర్ పాఠశాలల్లో స్థానాలు ఖాళీగా ఉన్నాయి. కొత్లాపూర్ పాఠశాలకు మైదానం కరవైంది. బండపోసాన్‌పల్లి, వెల్దుర్తి పాఠశాలల్లో ఆట స్థలాలు లేక విద్యార్థులు ఆటలకే కాదు.. కనీసం పరుగెత్తడానికి కూడా ఆయాసపడిపోతున్నారు. కయ్యలుపడి ప్రమాకరంగా, ఆటలు ఆడలేని స్థితిలో మైదానాలు ఉన్నాయి.

నర్సాపూర్: నర్సాపూర్ మండలంలో మొత్తం 12 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. నర్సాపూర్ కళాశాల మైదానం తప్ప మండలంలో ఏ ఒక్క చోట కూడా ఆట స్థలం సరిగ్గా లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఆటల్లో రాణించలేకపోతున్నారు. అన్ని పాఠశాలలో వ్యాయామోపాధ్యాయులు ఉన్నా ప్రతిభను వెలికి తీయలేకపోతున్నారు. గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు కష్టపడి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లినప్పటికీ తగిన సాధన లేక వెనుకబడిపోతున్నారు.

హత్నూర: మండల పరిధిలో మొత్తం 16 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. సికింద్లాపూర్, పన్యాల, వడ్డేపల్లి, నాగారం పాఠశాలలకు పీఈటీ స్థానాలు మంజూరు కాకపోవడం గమనార్హం. సిరిపుర ఉన్నత పాఠశాలలో ఖాళీగానే ఉంది. దీంతో విద్యార్థులు స్వయంగా ఆడుకుంటున్నారు. మిగతా పాఠశాలల్లో పరిస్థితి దయనీయంగా ఉంది.

జలహనుమాన్ ఆలయంలో పూజలు



మల్లికార్జునస్వామి ఆలయంలో పడిపూజ

నర్సాపూర్ రూరల్: మండలంలోని జలహనుమాన్ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం నుంచి కార్యక్రమాలు కొనసాగాయి. పూజారులు రాధాకృష్ణశర్మ. లక్ష్మీనర్సింహారాజు ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. సమీప ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా తరలివచ్చి దైవదర్శనం చేసుకోవడంతో పాటు మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. గుండె యాదయ్య, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ

కుకునూర్ (వెల్దుర్తి): మండలంలోని బస్వాపూర్ వద్ద ఉన్న భ్రమరాంభ సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం అయ్యప్ప మహాపడి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వెల్దుర్తి గ్రామానికి చెందిన కొమరిశెట్టి శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజలో దీక్షాధారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వాములు మెట్ల పూజ, విశేష పూజలు చేపట్టారు. భక్తి పాటలు ఆలపించడంతో పాటు భజనలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది.

గ్రామ పరిశుభ్రతకు కృషిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కరుణశీల

కంచన్‌పల్లి (కౌడిపల్లి, న్యూస్‌టుడే): గ్రామ పరిశుభ్రతకు మహిళలు కృషి చేయాలని ఎంపీడీవో కరుణశీల సూచించారు. మండల పరిధిలోని కంచన్‌పల్లి గ్రామంలో మంగళవారం ఆమె గ్రామజ్యోతి కమిటీల శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..భూగర్భ జలాలను పెంచడానికి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలన్నారు. గ్రామ జ్యోతి కమిటీల పనితీరుపై టీవోటీలు నవనీత, పి.నవనీతలు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్‌పాల్, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు భాగ్య, మహిళలు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా సౌకర్యాలు

దామరంచ (వెల్దుర్తి): ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తయారుచేస్తున్నామని, దాతల సహకారం ఉంటే మరింతగా అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ సునీతారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మి, ఎంపీడీవో కృష్ణన్‌లు పేర్కొన్నారు. మండలంలోని దామరంచలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు రోటరీ క్లబ్ ఆఫ్ మేడ్చల్ బాధ్యులు మల్లారెడ్డి, ఎంపీపీ సునీతారెడ్డిలు కలిసి బెంచీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. సర్కారు బడుల బలోపేతానికి దాతలు ముందుకురావాలని కోరారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. సర్పంచి దుర్గారెడ్డి, ఎంఈవో యాదరిగి, సర్పంచిల ఫోరం మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సిద్ధిరాములుగౌడ్‌లు మాట్లాడారు. క్లబ్ బాధ్యులు మల్లారెడ్డి, ఎంపీపీలకు కృతజ్ఞతలు తెలిపారు.



మండలంలోని గంగాయిపల్లి గ్రామంలో ఫాజిల్‌నగర్ దర్గాలో వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆశ్రమ నిర్వాహకులు నసిరోద్దీన్ నర్సింలు చిష్తి ఆధ్వర్యంలో గంధారాధన, గంధం ఊరేగింపు, దర్గాలో పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గురువులు, భక్తులు హాజరయ్యారు.– న్యూస్‌టుడే, శివ్వంపేట

సీఎం పటానికి క్షీరాభిషేకం



దామరంచలో సీఎం పటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

వెల్దుర్తి: వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా దేశంలో ఎక్కడా లేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి ఫలితంగా తెలంగాణలో అమలు చేయడం గర్వించదగ్గదని ఎంపీపీ సునీతారెడ్డి, జడ్పీటీసీ లక్ష్మిలు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దామరంచలో సాగుకు 24 గంటల విద్యుత్తు సరఫరా అమలును పురస్కరించుకొని సీఎం కేసీఆర్ పటానికి రైతులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడారు. బంగారు తెలంగాణకు సీఎం కృషి చేస్తున్నారని చెప్పారు. విద్యుత్తును, సాగునీటిని దుబారా చేయకుండా రైతులు వెంటనే మోటార్ల వద్ద ఉన్న ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని కోరారు. దామరంచ సర్పంచి దుర్గారెడ్డి, ఎంపీడీవో కృష్ణన్, తెరాస నాయకులు మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, ముల్క శ్రీనివాస్ కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రీ గార్డులు అందజేతకు హామీ

హత్నూర: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హత్నూర సర్పంచి జయశ్రీ మంగళవారం సంగారెడ్డిలో పలువురు ఉన్నతాధికారులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో హరితహారంలో భాగంగా నాటుతున్న మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు అందించాలని విన్నవించగా వారు సానుకూలంగా స్పందించినట్లు ఆమె 'న్యూస్‌టుడే'కు చెప్పారు. పాలనాధికారి మాణిక్యరాజ్‌-వెయ్యి, ఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా సంయుక్త పాలనాధికారి వెంకటేశ్వర్లు 500 చొప్పున ట్రీ గార్డులు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు వివరించారు.



కలెక్టర్ మాణిక్కరాజ్‌కు మొక్క అందజేస్తున్న జయశ్రీ

సేవలతోనే గుర్తింపు

హత్నూర: వృత్తి పరంగా చేసిన సేవలతోనే జీవితానికి గుర్తింపు లభిస్తోందని సంగారెడ్డి జిల్లా తపాలా శాఖ అధికారులు ఆజామ్‌బాబా, వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. తపాలా శాఖలో పంపిణీ దారుడిగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన హత్నూర గ్రామానికి చెందిన ఎండీ నజీర్‌కు మంగళవారం మండలం పరిధిలోని దౌల్తాబాద్‌లో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల బాధ్యులు వంజరి ఆంజనేయులు, అరిగె లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన సభలో వారు పాల్గొని ప్రసంగించారు. నజీర్ మండలంలో చాలా ఏళ్లుగా పని చేశారని పేర్కొంటూ ఆయన సేవల్ని కొనియాడారు. రాజేంద్రకుమార్, చందర్‌రావు, కుశలయ్య, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

చండూర్, చిలప్‌చెడ్: మండల పరిధిలోని చండూర్ గ్రామంలో మంగళవారం పశువైద్యులు 547 పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశువులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. వాతావరణ లోపం కారణంగా రకరకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయని తెలిపారు. గాలికుంటు వ్యాధుల ప్రభావం ఒకేసారి చూపవని వాటిని గుర్తించేలోపే పశువులు మృత్యువాత పడతాయని అన్నారు. ముందస్తుగా టీకాలు వేయించడంతో పశువులను రోగాల నుంచి కాపాడుకోవచ్చునని వారు సూచించారు. వైద్యులు వీరారెడ్డి, దశరథ, శంకర్, అరవిందాచారి, మండల తెరాస అధ్యక్షుడు నరెందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్

వ్యక్తి అదృశ్యంపై కేసు

శివ్వంపేట, వెల్దుర్తి: శివ్వంపేట మండలంలోని మఖ్దూంపూర్ గ్రామానికి చెందిన కొత్త నాగయ్య(50) మంగళవారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. సాయంత్రం వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అన్ని చోట్ల వెతికారు. అయినా ఆచూకీ లభించకపోవడంతో శివ్వంపేట ఠాణాలో ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లక్ష్మీకాంతరెడ్డి తెలిపారు.

పిల్లల ఉద్యానం చుట్టూ సీసీ దారి

నర్సాపూర్: పట్టణంలోని పిల్లల ఉద్యానం చుట్టూ సీసీ దారి నిర్మాణానికి రూ.30 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిషత్తు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీసీ నిర్మాణం వల్ల పట్టణ ప్రజలు ఉదయపు నడక సాగించవచ్చన్నారు. ఉద్యానం అభివృద్ధికి రూ.20 లక్షలతో ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. స్థానికులైన సయ్యద్‌ఖదీర్, మౌలానాఅలీలకు రూ.60వేలు చొప్పున, రుస్తుంపేటకు చెందిన కీర్తనకు రూ.8 వేలు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికసాయం చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చంద్రాగౌడ్, తెరాస మండల, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, భిక్షపతి, మల్లేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

పనుల పరిశీలన..

కౌడిపల్లి: కౌడిపల్లి గ్రామ శివారులోని పెద్దచెరువు మినీ ట్యాంకుబండ్ పనులను మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పరిశీలించారు. కట్టపైకి వెళ్లి సిమెంట్ రేలింగ్ పనులను తనిఖీ చేశారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని నీటిపారుదలశాఖ ఏఈ నాగరాజును ఈ సందర్భంగా ఆదేశించారు. వైస్ ఎంపీపీ సతీష్, తెరాస మండల అధ్యక్షుడు శివాంజనేయులు, రాజు, రాములు తదితరులు ఉన్నారు. అలాగే మండల పరిధిలోని రాజిపేట గ్రామ సర్పంచి మహమూద్‌పాషా తండ్రి ఖాజామియా మృతి చెందగా ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కృష్ణ అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబసభ్యులను ఓదార్చారు.



కౌడిపల్లిలోని ట్యాంకుబండు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న వీఆర్వోలు

పక్కాగా వివరాలు నమోదు చేయాలి

చిలప్‌చెడ్: అంగన్‌వాడీ కేంద్రాల్లోని రికార్డులన్నీ సక్రమంగా ఉండేలా చూడాలని మండల ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు జ్యోతి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో అంగన్‌వాడీల మండల సెక్టార్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. కేంద్రాల వారిగా పిల్లల, తల్లుల వివరాలను సవ్యంగా నమోదు చేయాలన్నారు. రోజు వారిగా చిన్న పిల్లల్లో పౌష్టికత్వాన్ని గుర్తిస్తూ ఎప్పటికప్పుడు వివరాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గర్భిణులకు అందాల్సిన పాలు, గుడ్లు సమయానికి అందజేయాలని సూచించారు. ఎవరైనా అంగన్‌వాడీలు విధులను సక్రమంగా నిర్వహించలేదన్న విషయం దృష్టికి వస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు షహనాజ్‌బేగం, దుర్గా, ప్రవీణ, లక్ష్మీరాజ్యం, జనాబాయి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడీలు

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

కొల్చారం, న్యూస్‌టుడే: మండలంలోని అన్నిగ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి సంబంధించి గురువారం సామాజిక తనిఖీ నిర్వహించామని ఎంపీడీవో వామన్ రావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2016 సెప్టెంబర్ 1 నుంచి 2017 సెప్టెంబర్ 30 వరకు పథక పనులపై గ్రామ పంచాయతీల్లో తనిఖీ చేశామన్నారు. దీనిపై ఈ నెల 4న గురువారం మండల స్థాయిలో నివేదిక సమర్పించడానికి మండల పరిషత్తు కార్యాలయంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించనున్నామని వివరించారు.

ప్రణాళికలు రూపొందించాలి

కౌడిపల్లి: గ్రామసభలను నిర్వహించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని స్థానిక ఎంపీడీవో కరుణశీల సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. ఈ నెల 3 నుంచి గ్రామసభలు చేపట్టాలన్నారు. శతశాతం శౌచాలయాలు పూర్తికావడంతో బహిరంగ మలమూత్ర విసర్జనకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా వెళ్తే రూ.500 వరకు జరిమానా విధించాలని ఆదేశించారు. గ్రామజ్యోతి కమిటీల సహకారంతో గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలు తయారుచేయాలన్నారు. శతశాతం ఇంకుడు గుంతల నిర్మాణానికి కృషిచేయాలని చెప్పారు. పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల పంచాయతీ విస్తరణ అధికారి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేరాల నివారణపై అవగాహన సదస్సు

కొల్చారం, న్యూస్‌టుడే: రాత్రివేళల్లో చోరీలు, బాల్యవివాహాలు, సైబర్ నేరాల వంటి వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలను పోలీసులు అవగాహన సదస్సులో వివరించారు. మంగళవారం మండల పరిధిలోని వరిగుంతంలో నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. రాత్రిల్లో జరుగుతున్న చోరీలను నివారించేందుకు యువకులతో గ్రామ గస్తీదళం ఏర్పాటు చేసుకుని రక్షణ కల్పించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ పెంటయ్య, సిబ్బంది మహేందర్, అశ్వాక్, లక్ష్మాగౌడ్, నర్సింలు గౌడ్, సర్పంచి లక్ష్మయ్య, యువకులు పాల్గొన్నారు.



స్థానికులతో మాట్లాడుతున్న పోలీసులు

ప్రజలకు అందుబాటులో ఉండాలి



సన్మానిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



కౌడిపల్లిలో కేకు కట్ చేస్తున్న ఇన్‌ఛార్జి తహసీల్దారు



కొల్చారం తహసీల్దారుకు శుభాకాంక్షలు చెబుతూ..



రామంతాపూర్ తండా పాఠశాలలో..

కొల్చారం: ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండాలని తహసీల్దారు రమేష్ వీఆర్వోలకు సూచించారు. మంగళవారం స్థానిక తహసీల్ కార్యాలయంలో వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రమం తప్పకుండా కార్యాలయానికి రావాలని, అత్యవసర పనులుంటే తనకు సమాచారం ఇవ్వాలని స్పష్టంచేశారు. నాయబ్ తహసీల్దారు రవికుమార్ మాట్లాడుతూ.. మూడు నెలలుగా ప్రజలకు అందుబాటులో లేకుండా భూ దస్త్రాల ప్రక్షాళనలో తీరిక లేకుండా ఉన్నామన్నారు. కొత్త సంవత్సరంలో నూతన ఉత్సాహంతో పని చేయాలని తెలిపారు. కులం, ఆదాయ, జనన, మరణ ధ్రువపత్రాలు, పౌతి, మ్యూటేషన్ వంటివి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. అంతకు ముందు తహసీల్దారు, నాయబ్ తహసీల్దారులకు వీఆర్వోలు బాలయ్య, గోపాల్, భిక్షపతి, మాణయ్య, నర్సింగరావు, చంద్రయ్య, సాయిబాబా పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్ కార్యాలయంలో వేడుకలు

కౌడిపల్లి: స్థానిక తహసీల్ కార్యాలయంలో మంగళవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జి తహసీల్దార్ శ్రీశైలం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. గిర్దావర్ మదన్‌మోహన్, సీనియర్ సహాయకులు మహాదేవ్, గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడు సోమరాజు, కార్యదర్శి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బీవీఆర్ఐటీలో..

నర్సాపూర్: నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఆడిటోరియంలో అధ్యాపకులు, సిబ్బందితో కలిసి ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణారెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ఈ ఏడాది అందరూ కలిసి సత్ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఆయా విభాగాల అధిపతులు డాక్టర్ మురళీకృష్ణ, లక్ష్మీనర్సయ్య, దశరథరామయ్య తదితరులు పాల్గొన్నారు.

హత్నూర, న్యూస్‌టుడే: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం హత్నూర ఎస్ఐ రాజేష్‌నాయక్‌ను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలను అరికట్టాలని అధికారికి సూచించారు. కార్యక్రమంలో హరిఆబాబు, వరిగుంతం కృష్ణ, సందీప్ తదితరులు ఉన్నారు.

హత్నూర: నూతన సంవత్సరంలో అందరూ ఉత్సాహంగా పని చేయాలని ఎంపీడీవో ప్రమీలానాయక్ అధికారులకు సూచించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం ఎంపీపీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి పథకం సిబ్బంది సమక్షంలో కేక్ కోసి వేడుకలు జరుపుకొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టే పలు సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలుకు విశేషంగా కృషి చేస్తూ ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు. నిర్దేశించిన లక్ష్యసాధన కోసం సమష్టిగా కృషి చేయాలన్నారు. ఏపీవో వీరప్ప, పంచాయతీ కార్యదర్శులు భిక్షపతి, హైమద్ హుస్సేన్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్ (వెల్దుర్తి): మండలంలోని రామంతాపూర్ తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నవీన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పాటలు పాడి, ఆటలు ఆడి సంబురాలు చేసుకున్నారు.



బీవీఆర్ఐటీలో కేకు కోస్తున్న ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి



హత్నూరలో.. ఎంపీడీవో ప్రమీలానాయక్

నర్సాపూర్ ఆర్డీవో వెంకటేశ్వర్లు జిల్లా పాలనాధికారి భారతిహోళికెరిని మెదక్‌లో మంగళవారం కలిశారు. పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

